PRGI No. APTEL/26/A0119,
జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

కృష్ణ | గురువారం 8 జనవరి 2026 | సంపుటి : 01 | సంచిక : 08 | పేజీలు : 12 | వెల : 4/- | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం – పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ – 1946, ఆషాఢము 17 పుర్నిమంతా – 2081, ఆషాఢము 16 అమాంత – 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## మిరప రైతులకు
# భరోసా

- ఇ-క్రాప్ వంద శాతం అమలుకు చర్యలు
- మిర్చి సీజన్‌పై ముందస్తు సమీక్ష సమావేశంలో మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



**అమరావతి**

మిర్చి ధరల విషయంలో గతేడాది రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న నేపథ్యంలో, ఈసారి అలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవడానికి సమీక్ష సమావేశం నిర్వహించామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. గుంటూరులోని వ్యవసాయ మార్కెటింగ్ కార్యాలయంలో మిర్చి ధరలపై నిర్వహించిన సమావేశంలో మంత్రి మాట్లాడారు. ఈ ఏడాది మిర్చి ధరలు ఆశాజనకంగా ఉన్నాయని చెప్పారు. గతేడాది ధరలు అధికంగా ఉండటంతో రైతులు - మిగతా3లో



## రష్యా నుంచి భారత్‌కు.. రూ.15 లక్షల కోట్ల చమురు దిగుమతి

- దిగుమతి చేసుకున్న మొత్తం శిలాజ ఇంధనాల విలువ 162.5 బిలియన్ యూరోలుగా ఉంది
- ఈ మేరకు ఐరోపా సంస్థ సెంటర్ ఫర్ రీసెర్చ్ ఆన్ ఎనర్జీ అండ్ క్లీన్‌ఎయిర్ వెల్లడి
- యుద్ధం మొదలైన ఏడాది నుంచి ప్రపంచ దేశాలకు చమురు అమ్మడం ద్వారా రష్యా ఒక ట్రిలియన్ యూరోల ఆదాయాన్ని పొందిందని అంచనా

## నీళ్లపై రాజకీయాలు
# చేయొద్దు



- గోదావరి నదిలో పుష్కలంగా నీళ్లు ఉన్నాయి.. పోలవరానికి అభ్యంతరం చెప్పడం సరికాదు
- "సముద్రంలో కలిసే నీళ్లు ఎవరైనా వాడుకోవచ్చు
- రాజకీయ నేతలు పోటీపడి మాట్లాడటం సరికాదు
- అక్కడి ప్రజలు కూడా ఆలోచించాలి

**పోలవరం**

గోదావరి నదిలో పుష్కలంగా నీళ్లు ఉన్నాయి.. పోలవరానికి అభ్యంతరం చెప్పడం సరికాదని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. పోలవరం నిర్మాణ పనులను పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.. "సముద్రంలో కలిసే నీళ్లు ఎవరైనా వాడుకోవచ్చు. నీటి విషయంలో రాజకీయాలు చేయవద్దని తెలంగాణను కోరుతున్నా. రాజకీయ నేతలు పోటీపడి మాట్లాడటం సరికాదు. అక్కడి ప్రజలు కూడా ఆలోచించాలి. తెలుగు జాతి ఒక్కటే.. ఇచ్చిపుచ్చుకునే ధోరణి ఉండాలి. ఇద్దరి మధ్య విరోధాలు పెరిగి ఆనందించే పరిస్థితి రాకూడదు. భావోద్వేగాలతో - మిగతా3లో

## నాడు ఇందిరమ్మ ధైర్యం నేడు మోదీ భయం



- 'తేడా గమనించండి సార్' అంటూ రాహుల్ ఫైర్!
- ట్రంప్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఆగ్రహం
- 'సార్, ప్లీజ్ మిమ్మల్ని కలవొచ్చా' అని మోదీ అడిగారట
- పాత వీడియోతో ప్రధానిపై రాహుల్ విమర్శలు
- పన్నుల మోత, అపాచీ లేట్
- ట్రంప్ కేవలం మాటలతోనే కాదు, చేతల్లోనూ భారత్‌పై కఠినంగా ఉన్నారు



## కుక్కలు కరిచే మూడ్‌లో ఉన్నాయని ముందే ఎవరూ ఊహించలేరు

- వీధి కుక్కల వివాదంపై సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు
- అటు విద్యాసంస్థలు, ఆస్పత్రులు, రైల్వేస్టేషన్లలో కుక్కకాటు కేసులు పెరుగుతున్న నేపథ్యంలో గతేడాది నవంబర్ 7న కీలక ఆదేశాలు జారీ
- ఏ కారణం చేతనైనా మళ్లీ వాటిని పట్టుకున్న ప్రదేశంలోనే వదిలేయొద్దు

## సాగులో వైవిధ్యం..
# భూమికి రక్షణ కవచం

- రైతుల ఆదాయం పెంచాలి
- అటవీ, ఉద్యాన శాఖ సమీక్షలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్
- 50 శాతం గ్రీన్ కవర్ ప్రణాళికల అమలులో ఉద్యాన శాఖ పాత్ర కీలకం
- భూ మాతను రక్షించుకుంటూ, రైతుల ఆదాయం పెంచే విధంగా ప్రణాళికలకు రూపకల్పన చేయాలి
- పండ్ల తోటల్లో విభిన్న జాతుల మొక్కలు సాగు చేయడం ద్వారా భూసారాన్ని పెంచడంతోపాటు వాతావరణాన్ని రక్షించుకోవచ్చు




**అమరావతి**

విభిన్న రకాల పంటల సాగుకు రైతులను ప్రోత్సహించి వారికి ఆదాయం పెంచాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సూచించారు. బుధవారం ఆయన అటవీ, ఉద్యాన శాఖ ఉన్నతాధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉద్యాన సాగులో వైవిధ్యంఢ భూమికి రక్షణ కవచం లాంటిది. 50 శాతం గ్రీన్ కవర్ ప్రణాళికల అమలులో ఉద్యాన శాఖ పాత్ర కీలకం. భూ మాతను రక్షించుకుంటూ, రైతుల ఆదాయం పెంచే విధంగా ప్రణాళికలకు రూపకల్పన చేయాలి. పండ్ల తోటల్లో విభిన్న జాతుల మొక్కలు సాగు చేయడం ద్వారా భూసారాన్ని పెంచడంతోపాటు వాతావరణా న్ని రక్షించుకోవచ్చని తెలిపారు. 50 శాతం గ్రీన్ కవర్ ప్రణాళికలపై అటవీ, ఉద్యాన శాఖల ఉన్నతాధికారులతో చర్చించారు. గ్రేట్ గ్రీన్ వాల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, 50 శాతం గ్రీన్ కవర్ అంశాలపై టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చర్యల్లో భాగంగా - మిగతా3లో



### పెద్ద పెద్ద కంపెనీలకు తక్కువ ధరకు
## భూములు ఇస్తే తప్పేంటి?

- "అమరావతికి మంచి విమానాశ్రయం కావాలి.. అందుకే భూసేకరణ చేస్తున్నాం.
- ఇచ్ఛాపురం నుంచి కుప్పం వరకూ పెట్టుబడులు వస్తున్నాయి
- పెట్టుబడుల విషయంలో దేశంలోనే టాప్‌లో ఉన్నాం
- మంత్రి నారా లోకేశ్



## నెతన్యాహుకు ప్రధాని మోదీ ఫోన్

- ఉగ్రవాదంపై పోరు, ప్రాంతీయ పరిస్థితులపై చర్చలు
- ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుకు మోదీ ఫోన్ కాల్
- భారత్, ఇజ్రాయెల్ సంబంధాల గురించి చర్చలు
- నెతన్యాహు, ఇజ్రాయెల్ వాసులకు న్యూ ఇయర్ విషెస్ చెప్పిన భారత ప్రధాని

## ఎక్కడో కూర్చొని... ఉచిత సలహాలు ఇస్తుంటారు

- విదేశాంగ మంత్రి జై శంకర్ ఘాటు వ్యాఖ్యలు
- తమకు వేల మైళ్ల దూరంలో ఉన్న ఆ దేశాలు ఉద్రిక్తతల సమయంలో ఆందోళన చెందినట్లు చెప్పాయి
- కానీ అవేవీ తమ సొంత ప్రాంతంలో జరుగుతున్న వాటిని పట్టించుకోవడం లేదు



# వైసీపీలో అమలాపురం ఫైట్



**కాకినాడ :** సాధారణంగా ఎన్నికలు దగ్గరపడుతుండడంతో సీట్లు దక్కించుకునేందుకు నేతలు పోటీ పడుతుంటారు.. దానికోసం ప్రచార అస్త్రాలతోపాటు ప్రజలతో మమేకమవ్వడం, పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనడం.. అధినేతలను, ముఖ్యనేతలను కలుసుకుని తన గుర్తింపును పదిలపరచుకోవడం వంటివి చూస్తుంటాం.. కానీ అంబేడ్కర్ కోనసీమ జిల్లా కేంద్రమైన అమలాపురంలో ప్రతిపక్షపార్టీ వైఎస్సార్ సీపీలో పరిస్థితి దీనికి భిన్నంగా మారింది.. సాధారణ ఎన్నికలకు ఇంకా మూడేళ్ల కాలం ఉన్నా వైసీపీ నాయకులు వైసీపీ అసెంబ్లీ సీటు కోసం నానా హైరానా పడుతున్నారు.. బరిలో మేమున్నామంటే మేమున్నామంటూ నియోజకవర్గ సమన్వయ కర్తతో సంబంధం లేకుండా ఎవరికివారు తమ ఉనికిని చాటుకునేందుకు కాపాడుకునేందుకు వీర ప్రయత్నాలు చేస్తున్నారు.. 2012 సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ఘోర పరాజయం తరువాత చాలా నియోజకవర్గాల్లో వైసీపీ నేతలు సైలెంట్ మోడ్‌లోకి వెళ్లిపోయారు.. ఇదే తీరు అంబేడ్కర్ కోనసీమ జిల్లా కేంద్రమైన అమలాపురం నియోజకవర్గంలోకూడా కనిపించింది.. అయితే వైసీపీ నియోజకవర్గ ఇంచార్జ్ మార్పు తరువాత అనూహ్యమైన మార్పు కనిపిస్తోంది.. అమలాపురం నియోజకవర్గంలో తిరుగులేని పాత్ర పోషించిన మాజీ మంత్రి విశ్వరూప్ నియోజకవర్గానికి దూరమవ్వడం.. ఆయన కుమారుడు శ్రీకాంత్ నాయకత్వాన్ని అంగీకరించని కొందరు పార్టీ నేతలు పక్కచూపులు చూడడం.. మొత్తం మీద నియోజకవర్గంలో వైసీపీ ఐక్యతా రాగం బీటలువారి రిజర్వుడు కేటగిరిలో ఉన్న కొందరు నాయకులు తమ ఉనికిని చాటుకునేందుకు చేస్తున్న ప్రయత్నాలు ప్రస్ఫుటంగా కనిపిస్తున్నాయి.. ఇటీవల ఉప్పలగుప్తంలో జరిగిన జగన్ జన్మదిన వేడుకలో ప్రోటోకాల్ పాటించలేదంటూ ఎమ్మెల్సీ ఇజ్రాయేల్ అసహనం వ్యక్తం చేస్తూ ఎన్నికలకు ఇంకా మూడేళ్ల సమయముందని, అధిష్టానం ఎవరికి సీటు ఇచ్చినా వారి గెలుపుకోసం పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.. అంటే అమలాపురం వైసీపీలో సీటు కోసం హీటు పెరిగిందా అన్న సెటైర్లు వినిపిస్తున్నాయి.. అమలాపురం పార్లమెంటు స్థానం నుంచి తొలిసారిగా ఎంపీగా పోటీచేసి విజయం సాధించిన మాజీ ఎంపీ చింతా అనురాధ ఇటీవల కాలంలో తన స్పీడు పెంచారు.. మొన్నటి ఎన్నికల్లో సీటు దక్కకపోవడంతో నియోజకవర్గానికి చాలా కాలం దూరమయ్యారు.. అయితే ఎన్నికల సమయంలో మాత్రం అడపా దడపా ప్రచారంలో పాల్గొన్న అనురాధ మొత్తం మీద సీఈసీ సభ్యురాలిగా పదవిని తెచ్చుకోగలిగారు. దీంతో అప్పటి నుంచి స్పీడు పెంచిన అనురాధ నియోజకవర్గంలో సుడిగాలి పర్యటనలు చేస్తున్నారు.. ఓ పక్క పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటూనే ప్రత్యేకంగా తన వర్గంతో పరామర్శల నుంచి పలుకరింపుల వరకు ఒక్క రోజులో అనేక చోట్ల చుట్టేస్తున్నారు.. అంతటితో ఆగక సోషల్ మీడియా వేదికగా ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. ఎంపీ అనురాధ వెంట నడుస్తున్నవారిలో ఎక్కవ మంది గతంలో మాజీ మంత్రి విశ్వరూప్ అనుచర వర్గమే ఉండడం కనిపిస్తోంది.. ఉప్పలగుప్తంలో జరిగిన జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలో మాజీ మంత్రి విశ్వరూప్, నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీకాంత్, ఎమ్మెల్సీలు ఫోటోలు లేకుండానే ఫ్లెక్సీ ఏర్పాటు చేయడం అక్కడి వారు చింతా అనురాధా నాయకత్వాన్ని బలపరుస్తున్నట్టు చెప్పకనే చెప్పినట్లయ్యింది.. గుడ్ సీడ్ ఫౌండేషన్ ద్వారా విస్తృతంగా సేవాకార్యక్రమాలు నిర్వహించే వైసీపీ సీనియర్ నాయకుడు కుంచే రమణారావు ఇటీవల కాలంలో పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డిని తరచూ కలవడం, ఇటీవల జరిగిన జగన్ జన్మదిన వేడుక సందర్భంగా భారీ స్థాయిలో హోర్డింగ్‌లు ఏర్పాటు చేయడం ఎప్పటిలానే కనిపించినా ఈ ఏడాది అయితే మరింత జోరు పెంచినట్లు కనిపిస్తోంది.. అయితే గత కొన్ని నెలలుగా ఒకప్పుడు మాజీ మంత్రి విశ్వరూప్ అత్యంత సన్నిహితులుగా మెలిగిన వారిలో కొంత మంది రమణారావు వెంట కనిపిస్తున్నారు.. జగన్ అజెండాతో కొంత మంది పార్టీ యువత చేస్తున్న కార్యక్రమాలను ప్రోత్సహించడం, నియోజకవర్గంలో సుడిగాలి పర్యటనలు చేయడంతోపాటు ఆ వీడియోలు సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ తన ఉనికిని చాటుకునేందుకు మరింత స్పీడు పెంచినట్లు కనిపిస్తోంది.. ఇదిలా ఉంటే మాజీ ఎంపీ అనురాధ, రమణారావు పలు కార్యక్రమాలకు కలిసి పాల్గొనడం ఆ కార్యక్రమాల్లో నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీకాంత్ కానీ, ఇతర ముఖ్యనేతలు కనిపించకపోవడంపై చర్చ సాగుతోంది..నియోజకవర్గంలో మాజీ మంత్రి విశ్వరూప్ అనుచర వర్గంలో చాలా మంది పక్కచూపులు చూడడం ఇంతకాలం అసంతృప్తితోనే ఆయన వెంట నడిచారా అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.. ఓటమి తరువాత అందులోనూ నియోజకవర్గ కోఆర్డినేటర్ బాధ్యతల మార్పు తరువాత వర్గీయులకు వంక దొరికిందా అన్న చర్చ జరుగుతోంది.. ఇటీవల ప్రకటించిన పార్టీ పదవుల్లో ఆశపడి భంగపడ్డ వారు, అధికారంలో ఉన్నప్పుడు తమకేమీ ఉపయోగపడలేదన్న అసంతృప్తితోనే దూరమవుతున్నట్లు కొందరు చెబుతున్నట్లు తెలుస్తోంది.. అయితే ముఖ్య అనుచరగణంలో కొందరు మాత్రం విశ్వరూప్ వెంటే ఉండగా విశ్వరూప్ స్థానికంగా పెద్దగా ఉండకపోవడంతో వారు ఇటీవలకాలంలో సైలెంట్ అవుతున్నారు.. ఇక తప్పక నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీకాంత్ పిలుస్తున్నప్పుడు వెళ్లి హాజరవుతున్నట్లు తెలుస్తోంది.. రాబోయే ఎన్నికల పండుగ కోసం ఎదురు చూస్తున్న కొందరు వైసీపీ నాయకులు ముందే కూసిన కోయిల చందంగా ప్రచారార్భాటాలతో దూసుకుపోతుండగా మీరు కోనసీమకు మళ్లీ రావాలంటూ ఎమ్మెల్సీ పండుల రవీంద్రబాబుకు కొందరు వైసీపీ నాయకులు స్వాగతం పలుకుతున్నారని తెలుస్తోంది.. సోషల్ మీడియా వేదికగా కూటమి నేతలపై విరుచుకుపడుతున్న బొజ్జా ఐశ్వర్యకు వైసీపీ బెర్త్ ఖాయం అంటూ మరికొందరు జోష్యం చెప్పడం నియోజకవర్గంలో కనిపిస్తోంది.. ఎన్నికలకు చాలా సమయం ఉన్నా మొత్తం మీద అమలాపురం వైసీపీలో మాత్రం సీట్ కోసం హీట్ కనిపిస్తోంది..

# శీతాకాల సమావేశాలెప్పుడు?



**విజయవాడ :** చట్టసభల్లో బలమైన వాణిని వినిపించేందుకు ప్రజాప్రతినిధులను ఎన్నుకుంటారు. అంటే శాసనసభ, శాసనమండలి అన్నమాట. అయితే ఏపీలో మాత్రం చట్టసభల్లో సీరియస్ నెస్ లేదు. రకరకాల కారణాలు చెప్పి సభ్యులు సభకు హాజరు కావడం లేదు. తమకు ప్రతిపక్ష హోదా ఇవ్వకపోవడంతో శాసనసభకు రామని జగన్మోహన్ రెడ్డి తేల్చి చెబుతున్నారు. సాధారణంగా ప్రతిపక్షం ఉంటేనే శాసనసభకు ఒక ప్రత్యేకత వస్తుంది. అక్కడ ప్రభుత్వ వైఫల్యాలతో పాటు ప్రజాభిప్రాయం కూడా ప్రతిపక్షం ద్వారా వ్యక్తం అవుతుంది. కానీ దురదృష్టవశాత్తు ఏపీలో ప్రతిపక్షం అంటూ లేకుండా పోయింది. కేవలం 11 అసెంబ్లీ సీట్లు రావడంతో టెక్నికల్ గా ఆ పార్టీకి ప్రతిపక్ష హోదా రాలేదు. రాజకీయ ఉద్దేశ్యంతోనే ప్రతిపక్ష హోదా ఇవ్వలేదని జగన్ మోహన్ రెడ్డి చెబుతున్నారు. అయితే గతంలో ఇదే టెక్నికల్ ఇష్యూపై మాట్లాడారు జగన్మోహన్ రెడ్డి. ఇప్పుడు ఆయనే ప్రతిపక్ష హోదా అడుగుతున్నారు దానిని అధిగమించి.అయితే దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో శీతాకాల అసెంబ్లీ సమావేశాలు పూర్తయ్యాయి. పొరుగున దాయాది రాష్ట్రమైన తెలంగాణలో సైతం అసెంబ్లీ శీతాకాల సమావేశాలు జరుగుతున్నాయి. అయితే ఏపీలో మాత్రం సమావేశాలు జరగలేదు. సాధారణంగా నవంబర్ నుంచి జనవరి వరకు ఈ శీతాకాల అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలి. కానీ ఎందుకో ఏపీలో మాత్రం ఆ పరిస్థితి లేదు. జనవరి రెండో వారంలో సమావేశాలు ఉంటాయని అప్పట్లో వార్తలు వచ్చాయి. స్పీకర్ నుంచి కానీ.. డిప్యూటీ స్పీకర్ నుంచి కానీ ఎటువంటి స్పష్టత లేదు. ఈనెల 18 వరకు ఎలాగూ సంక్రాంతి సెలవులు కొనసాగుతాయి. సమావేశాలు పెట్టడం కుదరదు కూడా. అయితే 25 లోగా సమావేశాలు నిర్వహిస్తారని? ఐదు నుంచి ఆరు రోజులు కొనసాగిస్తారని తెలుస్తోంది.గతంలో శాసనసభ అంటే ఒక గౌరవభావంతో చూసేవారు. ఏడాదికి మూడు నుంచి నాలుగు సార్లు శాసనసభ సమావేశాలు జరిగేవి. వేసవి కాల సమావేశాలు, వర్షాకాల సమావేశాలు, చివరిసారిగా శీతాకాల సమావేశాలు జరిపేవారు. అత్యవసర తీర్మానాల కోసం? అత్యవసర సమావేశాలు కూడా నిర్వహించేవారు. కానీ ఎప్పుడైతే అసెంబ్లీకి ప్రతిపక్షం బహిష్కరిస్తుందో.. ఆ సీరియస్ నెస్ తగ్గుతూ వస్తోంది. ఇప్పుడు కూడా వైసిపి బహిష్కరించడంతో శాసనసభకు పెద్దగా ప్రాధాన్యత లేకుండా పోతోంది. అందుకే సీఎం చంద్రబాబు సొంత పార్టీ ఎమ్మెల్యేలను సైతం ప్రతిపక్ష పాత్ర పోషించాలని సూచించారు. అయితే ప్రతిపక్షం లేనిదే శాసనసభకు అంత హుందాతనం రాదు. బహుశా ఆ కారణంతోనే శాసనసభ సమావేశాల విషయంలో సరైన నిర్ణయాలు రాలేదని తెలుస్తోంది.

# రాజకీయాలకు విష్ణుకుమార్ రాజు గుడ్ బై

**విశాఖపట్టణం :** బిజెపిలోఆయన సీనియర్ మోస్ట్ లీడర్. మొన్నటి ఎన్నికల్లో గెలిచేసరికి మంత్రి పదవి వస్తుందని భావించారు. పాత తరం బిజెపి నాయకుడు కావడంతో ఇట్టే అవకాశం ఇస్తారని అంచనా వేశారు. ఆపై చంద్రబాబుతో ఉన్న సాన్నిహిత్యంతో తనకి పదవి తప్పదని నమ్మకం పెట్టుకున్నారు. అయితే వివిధ సమీకరణలో భాగంగా ఆయనకు మంత్రి పదవి దక్కలేదు. బిజెపిలో సైతం తగినంత ప్రాధాన్యం లేదు. అందుకే వచ్చే ఎన్నికల్లో పోటీ నుంచి తప్పుకోవాలని ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. బిజెపిలో ఇది హాట్ టాపిక్ గా మారింది. ఇంతకీ ఎవరు ఆ నేత? అంటే విష్ణుకుమార్ రాజు. విశాఖ ఉత్తర నియోజకవర్గం బిజెపి ఎమ్మెల్యే2014 ఎన్నికల్లో గెలిచారు విష్ణుకుమార్ రాజు విశాఖ ఉత్తర నియోజకవర్గం నుంచి. అప్పట్లో కూడా టిడిపి అధికారంలోకి వచ్చింది. బిజెపి రాష్ట్ర ప్రభుత్వంలో చేరింది. అప్పుడు కూడా రెండు మంత్రి పదవులు వచ్చాయి. ఒకటి కామినేని శ్రీనివాస్ కు ఇచ్చారు. ఇంకొకటి మాణిక్యాలరావు దక్కించుకున్నారు. విష్ణుకుమార్ రాజు శాసనసభ పక్ష నేతగా ఉండేవారు. అయితే టిడిపి భాగస్వామ్య పక్షంగా బిజెపి వ్యవహరించేది. చంద్రబాబు నాయకత్వాన్ని విష్ణుకుమార్ రాజు సమర్థించేవారు. 2018లో ఎన్డీఏ నుంచి బయటకు వెళ్లిపోయింది తెలుగుదేశం. ఆ సమయంలో కూడా చంద్రబాబు పట్ల గౌరవం గానే ఉండేవారు విష్ణుకుమార్ రాజు. 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత కొంతమంది బీజేపీ నేతలు చంద్రబాబుకు వ్యతిరేకంగా ప్రకటనలు చేసేవారు. ఆ సమయంలో సైతం విష్ణుకుమార్ రాజు చంద్రబాబుకు అనుకూలంగానే ప్రకటనలు చేసేవారు. 2024 ఎన్నికల్లో పొత్తు కుదరడం, టిడిపి కూటమి గెలవడంతో తనకు తప్పకుండా మంత్రి పదవి దక్కుతుందని ఆశలు పెట్టుకున్నారు విష్ణుకుమార్ రాజు. అయితే అటువంటిదేమీ లేకపోవడంతో తీవ్ర ఆవేదనతో ఉన్నారటభారతీయ జనతా పార్టీలో సైతం విష్ణుకుమార్ రాజుకు పెద్దగా ప్రాధాన్యత దక్కడం లేదు. అది ఆయనకు ఇబ్బందికరంగా మారింది. ఒకానొక దశలో బిజెపి రాష్ట్ర అధ్యక్ష పదవికి విష్ణుకుమార్ రాజు పేరు ప్రముఖంగా వినిపించింది. అయితే ఇప్పుడు పార్టీలో సైతం పెద్దగా ప్రాధాన్యత లేకపోవడం.. విశాఖకు వస్తున్న మెరుగైన ప్రాజెక్టులన్నీ ఇతర ప్రాంతాలకు పరిమితం కావడంతో ప్రజల నుంచి ఓ రకమైన అసంతృప్తి స్వరం వినిపిస్తోంది. అనుకున్నది సాధించలేకపోతున్నానన్న ఆవేదన ఆయనలో ఉంది. అందుకే 2029 ఎన్నికల్లో క్రియాశీలక రాజకీయాలకు గుడ్ బై చెప్తానని అనుచరుల వద్ద వ్యాఖ్యానిస్తున్నారు. అయితే తన కుమార్తెను రంగంలోకి దించేందుకు రాజుగారు అలా మాట్లాడుతున్నారని అనుచరులు చెబుతున్నారు. చూడాలి మరి ఏం జరుగుతుందో?

## నీళ్లపై రాజకీయాలు చేయొద్దు

-మొదటిపేజీ తరువాయి

ఆటలు ఆడటం మంచిది కాదు. ప్రజల కోసం రాజకీయాలు చేస్తే మంచిదే. ఆర్టీఎస్‌లో నీళ్లు రాకుంటే జూరాల నుంచి నీళ్లు తెచ్చి మహబూబ్‌నగర్‌కు ఇచ్చాం. దేవాదుల, కల్వకుర్తి నేనే ప్రారంభించా. దేవాదులను మరింత ముందుకు తీసుకెళ్లండి.. ఎవరు వద్దన్నారు? ఈ మధ్య కొందరి మాటలు చూస్తే.. రాజకీయాలు నాకే అర్థం కాలేదు. గోదావరి నదికి ఎగువన దేవాదుల ప్రాజెక్టు ఉంది. దేవాదుల నుంచి నీళ్లు వస్తే పోలవరానికి వస్తాయి. కిందకు వచ్చే నీళ్లకు మీరు అభ్యంతరం చెబితే ఏమైనా అర్థం ఉందా? ఆరోజు మంజీరాకు నీళ్లు తీసుకెళ్లారు.. అప్పుడు స్వాగతించాం. గోదావరి నదిలో పుష్కలంగా నీళ్లు ఉన్నాయి.. పూర్తి చేసుకోండి. దేవాదులకు మేం ఎప్పుడూ అభ్యంతరం చెప్పలేదు. నీళ్లు పొదుపు చేస్తే తెలంగాణకు కూడా లబ్ధి కలుగుతుంది. మిగిలిన నీరు సాగర్, శ్రీశైలంలో నిల్వ చేస్తే తెలంగాణ కూడా వాడుకోవచ్చు. కృష్ణా నదిలో నీళ్లు తక్కువ ఉన్నప్పుడు పైన ప్రాజెక్టులు కడితే నష్టం. కృష్ణా డెల్టాను కాపాడి గోదావరిని అనుసంధానం చేసుకుంటే ఇబ్బంది ఉండదు. రాయలసీమ ఎత్తిపోతలపై చేసిన వ్యాఖ్యల్లో అర్థం లేదు. అబద్ధాన్ని వందసార్లు చెబితే నిజం అవుతుందని భావిస్తున్నారు.సముద్రంలోకి వెళ్లే నీటిని అడ్డుకుంటే లాభాలు ఉంటాయి..నష్టాలు ఉంటాయి.

**వైకాపా వల్లే పోలవరం ఆలస్యం..**

గత వైకాపా ప్రభుత్వం వల్లే ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరం ప్రాజెక్టు పూర్తి కావడానికి ఆరేడు ఏళ్లు ఆలస్యమైంది. ఐఐటీ హైదరాబాద్ నిపుణులు చెప్పాకే డయాఫ్రం వాల్ పాడైందని గత ప్రభుత్వంలోని వారికి తెలిసింది. భవిష్యత్తులో వచ్చే విపత్తులను దృష్టిలో ఉంచుకొని కొత్త డయాఫ్రం వాల్ కడుతున్నాం. ఫిబ్రవరి 15కల్లా డయాఫ్రం వాల్ పూర్తి చేస్తాం. రాయలసీమ ఎత్తిపోతలపై ఇష్టానుసారం మాట్లాడుతున్నారు. అనుమతులు లేని ప్రాజెక్టులు ప్రారంభించి రూ.2వేల కోట్లు ఖర్చు పెట్టారు. ఎన్జీటీకి రూ.100 కోట్ల జరిమానా కట్టారు. ముచ్చుమర్రి ఇప్పటికే ఉంది.. అక్కడి నుంచి నీళ్లు తెచ్చుకోవచ్చు. వైకాపా పాలనలో జరిగిన అక్రమాలపై దర్యాప్తు జరుగుతోంది. కేవలం దర్యాప్తుల పేరుతోనే కాలయాపన చేస్తే చాలా కాలం పడుతుంది. వైకాపా కుప్పకూల్చిన వ్యవస్థలను గాడిలో పెడుతున్నాం” అని సీఎం అన్నారు. సమావేశంలో జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## సాగులో వైవిధ్యం.. భూమికి రక్షణ కవచం

-మొదటిపేజీ తరువాయి

ఈ సమావేశం జరిగింది. గ్రీన్ కవర్ పెంపులో ఉద్యాన శాఖ పాత్ర, పర్యావరణ పరిరక్షణ, జీవవైవిధ్యం తదితర అంశాలపై దిశానిర్దేశం చేశారు. “గ్రేట్ గ్రీన్ వాల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, 2047 నాటికి రాష్ట్రంలో 50 శాతం గ్రీన్ కవర్ సాధన అంశాలను కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. అందుకోసం అన్ని ప్రభుత్వ రంగ శాఖలు అటవీ శాఖతో సమన్వయంతో ముందుకు వెళ్లాలి. గ్రీన్ కవర్ ఏర్పాటులో ఉద్యానవన శాఖ పాత్ర కీలకం. ఉద్యాన పంటల సాగులో వైవిధ్యం తీసుకురావడం ద్వారా అటు రైతుకీ, ఇటు భూమికీ ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవాలి. ఒకే పంటలో వివిధ రకాల జాతుల మొక్కలు అంతర పంటలుగా సాగు చేసే విధంగా రైతులను ప్రోత్సహిం చాలి. సింథటిక్ మందుల వినియోగం తగ్గించేలా అవగాహన కల్పించాలి. తద్వారా భూమికి చేవ పెరుగుతుంది. జీవవైవిధ్యాన్ని రక్షించుకోవచ్చని అన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ, ఉద్యాన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్, రైతు సాధికారిత సంస్థ ఎగ్జికూటివ్ డైరెక్టర్ విజయ్ కుమార్, నాచురల్ ఫార్మింగ్ సొసైటీ డైరెక్టర్ శ్రీనివాసులు, పీసీసీఎఫ్ పి.వి. చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## మిరప రైతులకు భరోసా

-మొదటిపేజీ తరువాయి

విపరీతంగా మిర్చి సాగు చేశారని, దాని ప్రభావంతో మార్కెట్లో సమస్యలు ఏర్పడ్డాయని వివరించారు. ఎంత విస్తీర్ణంలో మిర్చి సాగు చేస్తే ధరలు నిలకడగా ఉంటాయో రైతులకు అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి స్పష్టంగా సూచించారని మంత్రి తెలిపారు. గత ఏడాది క్వింటాల్ కు రూ.11,750 మద్దతు ధర ఉందని చెప్పారు. ఈ ఏడాది 44 శాతం వరకు ఉత్పాదకత తగ్గిందన్నారు. క్రయ విక్రయాలకు అనుకూల వాతావరణం ఏర్పాటుకు సమావేశం నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. గత ఏడాది 1.96 లక్షల ఎకరాలలో పండించడం జరిగిందని, ఈ ఏడాది 1.06 లక్షల ఎకరాలలో పండించడం జరిగిందని వివరించారు. డిసెంబర్ నుండి జూన్ వరకు పంట మార్కెట్ కు వస్తుందని తెలిపారు. 13.88 లక్షల మెట్రిక్ టన్నుల నిలువ సామర్థ్యం ఉందన్నారు. గత ఏడాది 6.62 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పాదకత ఉండగా, ఈ ఏడాది 5.39 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పాదకత ఉందని చెప్పారు. సీజన్ లో 45 వేల నుండి 55 వేల బస్తాలు మొత్తంగా లక్ష బస్తాలు వస్తాయని తెలిపారు. తేజ రకం మినహా మిగిలిన రకాలకు ధరలు ఆశాజనకంగా ఉందన్నారు. మార్కెట్ ఫీజు రూ.85.37 కోట్లు వసూలైందని తెలిపారు. కొంతమంది రైతులు మిర్చి నుంచి మొక్కజొన్న సాగుకు మళ్లారని తెలిపారు. రైతులు పండించే పంటలకు సరైన ధరలు రాక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని సీఎం చంద్రబాబు పరిశీలించి ధరలను బట్టి పంటలను పండించేలా ఒక క్లస్టర్ విధానాన్ని తీసుకొచ్చేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నారని తెలిపారు. వీటిపై రైతులకు పూర్తి అవగాహన కార్యక్రమాలు అదికారులు చేపట్టాలని సూచించారు. మార్కెట్ లో ఉన్న పోటీ ధరలు చెల్లించాలని రవాణా సంఘం ప్రతినిధులు మంత్రిని కోరారు. ఆకస్మిక వర్షాలు కురిస్తే మార్కెట్ యార్డులో ఉన్న బస్తాలు తడిసి పోతున్నాయని ఇందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లను చేయాలని రైతులు మంత్రిని కోరారు. రైతులకు మేలు చేసేందుకు కూటమి ప్రభుత్వం ఎప్పుడు సిద్ధంగా ఉంటుందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ ఎం. విజయ సునీత, శాసన సభ్యులు నసీర్ అహ్మద్, గల్లా మాధవి, డి.సి.సి.బి చైర్మన్ హరిబాబు, ఎగుమతిదారులు, రైతులు, కొనుగోలుదారులు, కమిషన్ ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద పెద్ద కంపెనీలకు తక్కువ ధరకు భూములు ఇస్తే తప్పేంటి?



**విశాఖపట్నం:** అమరావతికి చట్టబద్ధత ఉంది కాబట్టే గత ప్రభుత్వం రాజధానిని తరలించలేకపోయిందని ఏపీ మంత్రి నారా లోకేశ్ అన్నారు. విశాఖపట్నంలో మీడియాతో లోకేశ్ మాట్లాడారు. ఇచ్ఛాపురం నుంచి కుప్పం వరకూ పెట్టుబడులు వస్తున్నాయని తెలిపారు. పెట్టుబడుల విషయంలో దేశంలోనే టాప్‌లో ఉన్నామని గుర్తు చేశారు. “అమరావతికి మంచి విమానాశ్రయం కావాలి.. అందుకే భూసేకరణ చేస్తున్నాం. ప్రాజెక్టుల పూర్తికి సమయం పడుతుంది. శ్రీకాకుళం నుంచి అనకాపల్లి వరకు వేగంగా అభివృద్ధి జరుగుతోంది. ఎకరం 99 పైసలకే ఇస్తున్నారంటూ కొందరు ఆరోపణలు చేస్తున్నారు. పెద్ద పెద్ద కంపెనీలకు తక్కువ ధరకు భూములు ఇస్తే తప్పేంటి. రాష్ట్రంలో పెట్టుబడులు పెరగాలి.. మన యువతకు ఉద్యోగాలు రావాలి. ఆర్థిక రాజధాని విశాఖే. అందుకే ఇక్కడకి పెట్టబడులు వస్తున్నాయి. విశాఖకు ఐటీ, ఫార్మా, డేటా సెంటర్, స్టీల్ సిటీలు వస్తున్నాయి. అన్ని ప్రాంతాలనూ అభివృద్ధి చేయాలనేదే కూటమి ప్రభుత్వ విధానం. సామాజిక మాధ్యమాల్లో వేధింపులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవు. చట్టాన్ని ఉల్లంఘించిన ఎవరినీ వదిలిపెట్టం” అని లోకేశ్ స్పష్టం చేశారు.

**నీటి వివాదంపై..**

“సముద్రంలో కలిసే వేల టీఎంసీలు కాపాడి రాయలసీమకు తీసుకెళ్తే తప్పేంటి? తెలంగాణ ప్రాజెక్టులకు మేం ఎక్కడా చిల్లు పెట్టలేదు. మిగిలిన నీళ్లను తెలంగాణ వాడుకోవచ్చు.. చెన్నైకు ఇవ్వొచ్చు. గతంలో పట్టిసీమ దండగని జగన్ అన్నారు. దాన్నే ఐదేళ్లు వాడుకున్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిన బాధ్యత మాపై ఉంది” అని మంత్రి లోకేశ్ అన్నారు.

## గ్రామ రెవిన్యూ సదస్సులో - రైతుల సమస్యలకు పరిష్కారం

జంగంపల్లిలో రైతులకు రాజముద్రతో పట్టా పాసుపుస్తకం

తహసీల్దార్ శ్రీవాణి



**జనవరి 7 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** వల్లూరు మండల పరిధిలోని జంగంపల్లి గ్రామంలో బుధవారం గ్రామ రెవెన్యూ సదస్సును తహసీల్దార్ శ్రీవాణి నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలను అడిగి తెలుసుకుని, వారి అర్జీలకు తక్షణమే సమాధానాలు ఇస్తూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. రీ-సర్వే మొదటి దశ పూర్తయిన రైతుల నుంచి పాత పట్టాదారు పాస్‌బుక్‌లను సేకరించి, రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాస్‌బుక్‌లను రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ శ్రీవాణి మాట్లాడుతూ...రీ సర్వే మొదటి దశ పూర్తయిన రైతులకు రాజముద్రతో పట్టా పాస్ బుక్ అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా రైతుల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. గ్రామ స్థాయిలోనే రెవెన్యూ సమస్యలు పరిష్కరించాలనే ఉద్దేశంతో గ్రామ రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఆకుల శ్రీనివాసులు, మండల సర్వేర్ సుబ్బన్న, వీఆర్వో సుబ్బరాయుడు రైతులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గండి కొత్తగూడెం తారు రోడ్డు నిర్మాణానికి మోక్షం ఎప్పుడు



**కూనవరం,జనవరి 07 (ప్రజాజ్యోతి):** పోలవరం జిల్లా,కూనవరం మండలం గండి కొత్తగూడెం గ్రామంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో బుధవారం గ్రామ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి గ్రామ పార్టీ అధ్యక్షులు వుయిక కన్నయ్య అధ్యక్షత వహించగా,మండల కార్యదర్శి బాబు బొర్రయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ,గండి కొత్తగూడెం గ్రామానికి తారు రోడ్డు నిర్మాణం కోసం గ్రామ ప్రజలు, స్థానిక ప్రజా ప్రతినిధులు సర్పంచ్,ఎంపీటీసీ లతో కలిసి అనేకసార్లు ఐటీడీఏ, జిల్లా కలెక్టర్‌తో పాటు ఉన్నత అధికారులను కలిసి వినతిపత్రాలు అందజేశారని తెలిపారు.రోడ్డు మంజూరు అయిందని చెప్పడం తప్ప, ఇప్పటివరకు నిధులు కేటాయించకపోవడం దురదృష్టకరమని విమర్శించారు.మారుమూల ప్రాంతాల్లో రవాణా సదుపాయాల అభివృద్ధి చేస్తున్నామని ప్రభుత్వం టీవీలు, పత్రికల ద్వారా ప్రచారం చేస్తున్నప్పటికీ,గండి కొత్తగూడెం గ్రామ రోడ్డు నిర్మాణాన్ని నిర్లక్ష్యం చేయడం ఎందుకని ప్రభుత్వ ఉన్నత అధికారులను సూటిగా ప్రశ్నించారు. తక్షణమే రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని, లేనిపక్షంలో ప్రజా ఉద్యమాల ద్వారా అధికారులను నిలదీస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మేకల నాగేశ్వరరావు ముఖ్య అతిథులుగా పాల్గొనగా, మండల కమిటీ సభ్యులు పోడియం రామారావు,తెల్లం తమ్మయ్య, తొండ లక్ష్మణ్,తెల్లం వెంకయ్య, పోడియం బుచ్చిరాజు తదితరులు పాల్గొన్నారు.

## మిత్రులతో కలిసి...!



**వి.ఆర్.పురం,జనవరి7(ప్రజాజ్యోతి) :** మిత్రులతో కలిసి పాపికొండల విహారయాత్రకు విచ్చేసిన దేందులూరు శాసన సభ్యులు చింతమనేని ప్రభాకర్,వచ్చారని పేరంటాలపల్లిలో శివాయ దర్శన అనంతరం, పోచవరం బోట్ పాయింట్లో!స్థానిక శ్రీరామగిరి దేవస్థానం చైర్మన్ పెందుర్తి సుదర్శన్ రావు,శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.దేందులూరు శాసన సభ్యులు చింతమనేని ప్రభాకర్, చైర్మన్ సుదర్శన్ రావుని,స్థానిక విశేషాలను అడిగి తెలుసుకున్నారు.ఇదే ఏజెన్సీ ప్రాంతంలోశ్రీరామగిరి గ్రామంలో పురాతనమైన దేవాలయం శ్రీరామగిరి కొండపైశ్రీ సీతారాములుకొలువై ఉన్నారని వివరించారు.మిత్రులతో! పాపికొండలవిహార యాత్రకు వచ్చానని తెలిపారని,చైర్మన్ పెందుర్తి సుదర్శన్ రావు,వివరించారు.అనంతరం రేఖపల్లి,మీదుగా వెళ్లారు.రేఖపల్లిలో తెలుగుదేశం పార్టీనేతలు మర్యాద పూర్వకంగా కలిసి కొద్దిసేపు మాట్లాడారు.కలిసిన వారిలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్,మాజీ జడ్పీ.టి.సి,ముత్యాల రామారావు, వడ్డిగూడెం శివాయ దేవస్థానం చైర్మన్ ముత్యాల ఆదినారాయణ, బి.సి సెల్ నాయకులు ముత్యాల సిద్దార్థ(సిద్దు) సీనియర్ నాయకులు సవలం రాజేంద్రప్రసాద్,కారం శిరమరాజు,ఎమ్మార్పీఎస్ నాయకులు బింగి విష్ణు మూర్తి,తదితరులు ఉన్నారు.

# మూడు భాషలలో ఏకపాత్రాభినయంలో దిట్ట

పాలకొల్లు రంగస్థల కళాకారుడు ఇనుముల వెంకటేశ్వరరావు.









**పాలకొల్లు ప్రజా జ్యోతి రిపోర్టర్ కొట్టి రామం జనవరి 7:.** విద్యార్థి దశ నుండి రంగస్థలం పట్ల ఆసక్తి అలవర్చుకున్న పాలకొల్లు రంగస్థల కళాకారుడు ఇనుముల వెంకటేశ్వరరావు వృత్తి రీత్యా బిఎస్ఎన్ఎల్ ఉద్యోగి ఉద్యోగం చేస్తూ రంగస్థల నటునిగా పలు సాంఘిక, చరిత్రాత్మక పౌరాణిక భక్తిరస నాటక, నాటికలలో పలు పాత్రలు పోషించి ప్రశంసలు అందుకున్నారు. తెలుగు ఇంగ్లీష్ హిందీ బాషలలో పలు ఏక పాత్రాభినయ ప్రదర్శనలు చేస్తూ ఏకపాత్రాభినయనం లో దిట్టగా వెంకటేశ్వరరావు మంచి పేరు పొందారు. దుర్యోధన, దృతరాష్ట్ర,విభీషణ, అపోస్తలుడైన పౌలు, ఇస్కరియోతు, యోదా, గబ్బిలం, కావ్య నాయకుడు వంటి ఏకపాత్రలను ఎన్నో ప్రదర్శించి పేరు పొందారు. షేక్స్ పియర్ రచించిన మాక్ బెత్ విషాదాంత నాటకములోని మాక్ బెత్ పాత్రను పలు చోట్ల ఏకపాత్రాభినయంగా ప్రదర్శించారు. 75 సంవత్సరాల వయసులో ఇప్పటికీ అవకాశము దొరికిన చోట రంగస్థలంలపై ఏకపాత్ములు చేస్తున్న ఇనుముల వెంకటేశ్వరరావు రంగస్థలంపై పలు నాటకాలలో పలు పాత్రలలో నటించి ప్రేక్షకులను మెప్పించారు. ఆ, పుటుక్కు జరజరా డుబుక్కు మే నాటికలలోనూ, చిల్లర కొట్టు చిట్టెమ్మ నాటకంలోనూ భక్త పోతన చరిత్ర, బాబా కటాక్షము, శ్రీ శిరిడి సాయి మహత్యం నాటకాలలోనూ నటించి పేరు పొందారు. ఈయన ప్రదర్శించిన జాషువా గబ్బిలం, కావ్య నాయకుడు ఏకపాత్రలు విజయవాడ ఆకాశవాణి రేడియో కేంద్రం నుంచి ప్రచారం అయ్యాయి. 20 ఏళ్ల క్రితం 2005 సంవత్సరంలో దర్శకరత్న దాసరి నారాయణరావు పుట్టినరోజు సందర్భంగా రవీంద్ర భారతి నిర్వహించిన చిల్లర కొట్టు చిట్టెమ్మ సాంఘిక నాటకంలో పాల్గొని శంకరం మాస్టారు పాత్రకు ఉత్తమ బహుమతి పొందారు. తేజ ఆర్ట్స్ వారు విజయవాడలో నిర్వహించిన ప్రదర్శించిన ఏకపాత్రాభి నయంకు ఏకపాత్రాభినయ సామ్రాట్ బిరుదంతో పాటు ఘన సత్కారం అందుకున్నారు. ఇంగ్లీష్ ఏకపాత్ర అభినయనమునకు నర్సాపురం వై యన్ కాలేజీలో సత్కారం అందుకున్నారు పాలకొల్లులో ప్రదర్శించిన ఏకపాత్రలకు పాలకొల్లు నట నటి సంక్షమ సమాఖ్య ఘనంగా సత్కరించింది. పాలకొల్లు రంగస్థలం వృత్తి కళాకారులకు ఆర్థిక చేయూత అందించాలని వారు ప్రదర్శించిన నాటకాలలో ఎటువంటి పారితోషికం లేకుండా ఉచితంగా నటించేవారు. వెంకటేశ్వరరావు ఏకపాత్రలలో నటించడమే కాకుండా పలు ఏక పాత్రలను స్వయంగా రచించారు వాటిలో ప్లాస్టిక్ వాడుక నిషేదం పై పాలిదిన్, ఆహార పదార్థాల వృధాను ఖండించుటకై ఓ అతిదేయి, వాయు జీవులకు వాయువు ప్రసాదిస్తున్న వృక్షలపై వృక్షము ఆత్మహత్య సమస్యలకు పరిష్కారం కాదని చెబుతూ బ్రతుకు ప్రేమికుడు వంటి సాంఘిక ఏకపాత్రలను భరతని శపదము యయాతి మహారాజు అను పౌరాణిక ఏకపాత్రలను షేక్స్ పియర్ రచించిన నాటకంలోని హామ్లెట్ ఓటిల్లు కింగ్ లియర్ ఏకపాత్రలను ఇంగ్లీషులో రచించారు. ఉద్యోగ విరమణ పొందినా, వయసు పైబడినా రంగ స్థలం మీద ఏకపాత్రల ప్రదర్శనలు ఇస్తూ కళా సేవలో పునీతమవుతున్న ఇనుముల వెంకటేశ్వరరావును అభినందిద్దాము.

# మీరక్షణ మాభాద్యత...

రేఖపల్లియువత క్రీడాస్ఫూర్తి అద్భుతం!...

క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో ఉపయోగం...

ఎస్సై సంతోష్ కుమార్...



**వి.ఆర్.పురం,జనవరి7(ప్రజాజ్యోతి) :** రేఖపల్లి యువత క్రీడాస్ఫూర్తి అద్భుతమని,క్రీడలు మానసిక పునరుత్తేజానికి ,ఉల్లాసానికి,ఎంతో ఉపయోగపడతాయని,ఎస్సై సంతోష్ కుమార్, స్పష్టంచేశారు. బుధవారం,స్వర్గీయ సి.పి.ఎం,పార్టీ,మాజీ సర్పంచ్,పూనెంసత్యనారాయణ, జ్ఞాపకార్థం,సంక్రాంతి, వేడుకలు పురస్కరించుకుని,రేఖపల్లి క్రికెట్ ఆటస్థలంలో క్రికెట్ పోటీలు రేఖపల్లి సర్పంచ్ పూనెంసరోజిని,ఎం.పి.పి,కారం లక్ష్మ, సి.పి.ఎం,పార్టీ జిల్లా నాయకులు సున్నం రాజులు, మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్,రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్సై సంతోష్ కుమార్, మొదటగా క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు.పెద్దమట్టపల్లి, టీం,ఉప్పూరు,టీం,ఆడబో తున్నాయి.ఎస్సై సంతోష్ కుమార్,బ్యాటింగ్ చేసి క్రీడాకారులను ఉత్సాహ పరిచారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ!రేఖపల్లి యువత ప్రతీ కార్యక్రమంలో ఆదర్శంగా నిలుస్తుందని చెప్పారు.ఈక్రికెట్ గేమ్స్, (ఆటలు)యువతకు క్రీడా స్ఫూర్తిని ఇస్తుందని సూచించారు. తల్లిదండ్రులు,మీ మీద పెట్టుకు న్న ఆశలను,ఆశయాలను నెరవేర్చేందుకు మీ వంతు సహ కారం అందించాలని సూచించారు.గొడవలు లేకుండా ఆడాలని,మాజీ సర్పంచ్ పూనెం సత్యనారాయణ,స్ఫూర్తితో కప్పు గెలిచి ఆనందాన్ని పంచుకోవాలని, కోరారు.సి.పి.ఎం, పార్టీ తీసుకొనేనిర్ణయాలు ఊరికి, యువతకు, ఉపయో గకరంగా ఉన్నాయన్నారు. చె డు వ్యసనాలకు స్వస్తి చెప్పి, యువత ఆదర్శంవైపు నిలవాలని పిలుపునిచ్చారు. చదువు తోపాటు గేమ్స్ మీకు ఎంతగానో తోడ్పాటునిస్తాయని, క్రీడా కోటాలో ఉద్యోగాలు పొందే అవకాశం ఉందని తెలిపారు. మీస్ఫూర్తి మీ వెనుక ఉన్నవారికి ఆదర్శంగా ఉంటుందని ఎస్సై సంతోష్ కుమార్,చెప్పారు.ఎం.పి.పి,కారం లక్ష్మ,సర్పంచ్ పూనెం సరోజిని, మాట్లాడుతూ,యువత చెడువైపు మళ్ళ కుండా, చదువు,క్రీడలపై దృష్టి పెట్టి మిమ్ములను నమ్ముకున్న మీ కుటుంబానికి,మీ గ్రామానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకు రావాలని సూచించారు.ఏలాంటి ఆవేశాలకు లోనుకా కుండా స్నేహాభావంతో ఉండాలని సూచించారు.సంక్రాంతి పండుగ సంతోషాలు ఇవ్వాలని పేర్కొన్నారు.ఈ క్రికెట్ క్రీడలు ప్రారంభ కార్యక్రమంలో ఎం.పి.టి.సి,పూనెం ప్రదీప్ కుమార్, వై.సి.పి,నాయకులు చిక్కాల బాలకృష్ణ(బాలు) మాజీ మండల కార్యదర్శి జిల్లా నాయకులు సాయం చిన్న బాబు,క్రీడాకారులు, పోలీసుసిబ్బంది,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సహకార సంఘాల ఉద్యోగుల రిలే నిరాహార దీక్షలు



**జనవరి 7 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** తమ న్యాయమైన సమస్యలు పరిష్కారం కోరుతూ సహకార సంఘాల ఉద్యోగులు జనవరి 5 నుండి జనవరి 9 వరకు రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. అందులో భాగంగానే యర్రగుంట్ల కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ వద్ద సహకార సంఘాల సీఈఓ లు మరియు సిబ్బంది నిరాహార దీక్షలో పాల్గన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న తమ సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు. ప్రధానంగా 2019, 2024 సంవత్సరాలకు సంబంధించి పెండింగ్లో ఉన్న వేతనాలు, గ్రాట్యూటీ పెంపు, ఆరోగ్య భీమా మెరుగుదల, పదోన్నతులు, డి ఎల్ ఎస్ ద్వారా ఉద్యోగ భర్తీలు వంటివి సకాలంలో చెయ్యాలని వారు కోరారు. సహకార సంఘాల ఉద్యోగులను రాష్ట్ర ప్రభుత్వం చులకన భావవంతో చూడడం సరికాదని సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ జిల్లా యూనియన్ నాయకులు తెలిపారు.ధర్నాలో భాగంగా తిప్పలూరు పిఏసిఏస్ , సున్నా పురాలపల్లి పిఏసిఏస్ , మరియు గడ్డంవారిపల్లి పిఏసిఏస్, సీఈవో లు మరియు సహకార సంఘము సిబ్బంది పాల్గొనడం జరిగినది. సహకార సంఘం ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర జెఏసి ఇచ్చిన పిలుపు మేరకు స్థానిక_డిసిసి బ్యాంకు ఎర్రగుంట్ల బ్రాంచ్ వద్ద నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలో భాగంగా మూడవ రోజు దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సహకార సంఘం ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. సమస్యలు పరిష్కరించుకునే విధంగా 9వ తేదీ వరకూ శాంతియుతంగా నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జిఒ 36 అమలు చేయాలని, 2019-2024 వేతన సవరణ చేయాలని, 2019 తర్వాత సంఘాల్లో చేరిన వారిని రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టి ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తామని వారు స్పష్టం చేశారు.

# రోడ్లు వేశారు - కాలువలు మరిచిపోయారు





**ప్యాపిలి జనవరి 07 ప్రజాజ్యోతి:** మండలంలోని కలచట్ల గ్రామంలో పారిశుధ్యం పడ కేసింది. ఎక్కడ మురుగు అక్కడే పేరుకుపోయింది. డ్రైనేజీ కాలువలు లేక ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్త చెదారం పేరుకు పోవటంతో మురుగునీరు ముందుకు కదలడం లేదు. మురుగునీరు రోడ్లపై చేరటంతో రాకపోకలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడు తున్నారు. దీనికితోడు రోజుల తంబడి మురుగునీరు నిలిచిపోవటంతో దుర్గంధంతోపాటు దోమలు పెరిగిపోయాయి. దీంతో రాత్రి సమయాల్లో దోమలతో ప్రజలు అల్లాడుతున్నారు. డ్రైనేజీ కాలువలు లేకపోవడంతో దోమలతోపాటు వాతావరణం మార్పుతో సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయి. దీంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారుబిసి కాలనీల్లో సమస్య తీవ్రంగా ఉంది. మురుగు కాలువలు కూడా సక్ర మంగా లేకపోవటంతో ఆయా కాలనీ వాసులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. డ్రైనేజీ కాలువలు కూడా లేక పోవటంతోమురుగు నీరు రోడ్లపై చేరి రోజులతరబడి నిలిచి పోతుంది. దీంతో రాకపోకలు చేయాలన్న కాలనీ వాసులు నానా ఇబ్బందులు పడుతు న్నారు. గ్రామంలోడ్రైనేజీ కాలువలు లేక దీంతో మురుగునీటి ప్రవాహంలేక ఎక్కడ మురుగు అక్కడే నిలిచిపోతుందని కనీసం మురుగునీరు ఉన్న చోట బ్లీచింగ్ ఫౌడర్ దోమల నివారణ మందులను కూడా పిచికారి చేస్తున్న దాఖలాలుకనిపించడంలేదు. అని స్థానికులు వాపోతున్నారు.పారిశుద్ధ్యం అధ్వానంగా ఉండ టంతో సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయి. దీంతో ప్రజలు ఆందోళన చెందుతున్నా మనిసంబంధితఅధికారులువీటిపైచొరవచూపి మురుగునీరులేకుండా డ్రైనేజి కాలువలు ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నామన్నారు.

## మైలవరం లో పేరుకే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం..

# విధుల్లో వైద్యుల నిర్లక్ష్యం..!




**గంటల కొద్ది వెయిట్ చేస్తున్న రోగులు, గర్భిణీ స్త్రీలు..!!**

**రోగులను వెయిట్ చేయమని....తాపీగా సమోసాలు తింటున్న డాక్టర్...!!**

**చిన్నపిల్లలకు టీకా వేసి డాక్టర్ రూమ్ 11 గంటలు అవుతున్న తెరవని వైనం...!!**

**హాస్పటల్ నమ్ముకుని వచ్చే రోగులంటే నిర్లక్ష్యమా...!!!**

**ఆవేదన వ్యక్తం చేస్తున్న పలువురు రోగులు,గర్భిణీ స్త్రీలు...!!!**

**మైలవరం/జి.కొండూరు:(జనవరి 07,ప్రజా జ్యోతి రిపోర్టర్:** పేద,మధ్య తరగతి ప్రజలకు ఏమైనా అనారోగ్య సమస్యలు ఎదురైతే... ముందుగా పరిగెత్తేది దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకే...!!!మైలవరం వున్నా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కు నిత్యం అనేక మంది రోగులు పలు అనారోగ్య సమస్య లతో వస్తూ,వుంటారని చెప్పువచ్చు.అలాంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు అనారోగ్య సమస్యలతో... రోగులు ఆసుపత్రికి వస్తుంటే వచ్చిన రోగులకు ఎటువంటి సమాధానం చెప్పకుండా గంటల కొద్దీ వెయిట్ చేయిస్తూ...కొంత మంది వైద్యులు కాలక్షపం చేస్తున్నారని పలువురు రోగులు,గర్భిణీ స్త్రీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది గర్భిణీ స్త్రీలు,పిల్ల తల్లులు ఓపిక లేకపోయినా.... డాక్టర్ కోసం గంటలకొద్ది వెయిట్ చేస్తూ నడుము నొప్పితో బాధపడుతూ ఉండటం గమనార్హం..! వివరాల్లుకెళ్తే... మైలవరం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కొంతమంది గర్భిణీ స్త్రీలు చెకప్ నిమిత్తం గైనకాలజిస్ట్ డాక్టర్ వద్దకు వెళ్లాల్సి ఉంది. ఇదే తరుణంలో స్కానింగ్ డాక్టర్లు ఒకరు జెరూష అలాగే మరొక డాక్టరు కలిసి రోగులకు వైద్యం అందిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే స్కానింగ్ రూమ్ నందు డాక్టర్ జెరూష అందుబాటులో ఉండగా, మరొక డాక్టర్ తిరువూరు వెళ్లారని పలువురు గర్భిణీ స్త్రీలు తెలిపారు.ఇదే తరహాలో అందుబాటులో ఉన్న స్కానింగ్ డాక్టర్ జెరూష దగ్గరకు గర్భిణీ స్త్రీలు స్కానింగ్ నిమిత్తం... స్కానింగ్ చెకప్ కోసం వెళ్తే డాక్టర్ ఖాళీగా ఉన్న కొంతసేపు వెయిట్ చేయండి అంటూ..... హుటా హుటిన వెళ్లిపోయి వేరే గదిలో డాక్టర్లతో ముచ్చటిస్తూ....తాపీగా సమోసాలు తింటూ , గర్భిణీ స్త్రీలను గంటలకు కొద్దీ వెయిట్ చేయిస్తూ, గర్భిణీ స్త్రీలు పట్ల డాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరించడం పై పలువురు రోగులు,గర్భిణీ స్త్రీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అనారోగ్య సమస్యతో డాక్టర్లు నమ్ముకుని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కు వస్తే డాక్టర్ వైద్యం అందించక, రోగులను వెయిట్ చేపిస్తూ మళ్లీ ప్రాథమిక కేంద్రంకు రావద్దు...!! అన్న విధంగా రోగులు పట్ల డాక్టర్ వ్యవహరించడం పలువురు రోగులు,గర్భిణీ స్త్రీలు విస్మయం చెందుతున్నారు.కొంతమంది గర్భిణీ స్త్రీలు నడుం నొప్పితో బాధపడుతూ కూడా డాక్టర్ రాక కోసం ఎదురుచూస్తూ ఉండడం విశేషం...!!! అలాగే గతంలో కూడా కొంతమంది గర్భిణీ స్త్రీల తల్లిదండ్రులు కొన్ని కారణాల రీత్యా ఓపి చీటీ లేటుగా రాయించుకోవడంతో స్కానింగ్ డాక్టర్ మరొక డాక్టర్ దగ్గరికి వెళ్తే....ఆ డాక్టర్ నిద్రపోవడం జరిగిందని,నిద్ర లేపితే....మీరు "ఏ టైంలో పడితే ఆ టైంలో వస్తే"నేను మీ కోసం పని చేయాలా....అంటూ ఆగ్రహం వ్యక్తం చేసిందని పలువురు గర్భిణీ స్త్రీల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే చిన్నపిల్లలకు టీకా వేసే డాక్టర్ రూమ్ కూడా 11 గంటలు అయిన తీయకపోవడం గమనార్హం... అదేమని అడిగితే మేము ఒంటి గంటకి,రెండు గంటలకి వస్తాము అప్పుడు తీసుకురాండి అంటూ ధీమాగా సమాధానం వ్యక్తం చేస్తున్నారని పలువురు గర్భిణీ స్త్రీల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అలాగే రక్త పరీక్ష నమోదు కేంద్రంలో కూడా డాక్టర్ రోగులు పట్ల బెదిరిస్తూ ధీమాగా సమాధానం చెప్పడం కరక్ట్ కాదని,ప్రజలకు అందుబాటులో ఉండే ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో డాక్టర్లు ఇలా నిర్లక్ష్యం వ్యవహరించడం ఎంతవరకు కరెక్ట్ అంటూ దీనిపై ఉన్న అధికారులు కొంతమంది నిర్లక్ష్యం వ్యవహరిస్తున్న డాక్టర్లపై తగు చర్యలు తీసుకోవాలని పలువురు రోగులు, గర్భిణీ స్త్రీలు,పిల్ల తల్లులు కోరుతున్నారు.

## నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తున్న మురళిరాజు




**కాకినాడ జిల్లా జనవరి 07( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్ ) :** ప్రత్తిపాడు మండలం పెద్దిపాలెం గ్రామపంచాయతీ కిట్టుమూరుపేట గ్రామంలో సంక్రాంతి కానుక పేరుతో 100 మంది గిరిజన మహిళ చీరలు పంపిణీ చేసిన ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు మరియు నరసాపురం పార్లమెంటు పరిశీలకులు ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మేక చంటిబాబు ,పెద్దిపాలెం వైస్ ఎంపీపీ లోండా బాబు ,దేవ లక్ష్మణ్ ,విత్తనాల నాగేశ్వరరావు ,దేవ రామ్ ,ఏనుగు జాను ,కొల్లుబోయిన ఏసుబాబు ,వైస్ సర్పంచ్ చెల్లారావు ,మాజీ ఎంపీటీసీ భూముల నూకాలమ్మ ,మనిటి స్వామి ,కోలా తాతబాబు ,బొల్లు నాగేశ్వరరావు ,జువ్వల దొరబాబు ,పోకనాటి వెంకటేశ్వరరావు ,నానిపల్లి వెంకన్న ,వైస్సార్సీపీ ముఖ్య నాయకులు,తదితరులు పాల్గొన్నారు

## నేడు గన్నవరంలో సీపీఐ శత జయంతి సభను జయప్రదం చేయండి

**కార్యకర్తలకు సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు కందుకూరి స్వర్ణ పిలుపు**

**హాజరుకానున్న జాతీయ,రాష్ట్ర స్థాయి అగ్రనేతలు**




**ఎటపాక,జనవరి 07 (ప్రజాజ్యోతి):** ఎటపాక మండలం గన్నవరం గ్రామంలో నేడు (గురువారం) నిర్వహించనున్న భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) శత జయంతి సభను ప్రతి ఒక్కరూ భాగస్వాములై విజయవంతం చేయాలని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు కందుకూరి స్వర్ణ పిలుపునిచ్చారు.బుధవారం గన్నవరంలో జరిగిన పార్టీ మండల ముఖ్య నాయకుల సమావేశంలో ఆమె మాట్లాడారు.పార్టీ ఆవిర్భవించి వంద ఏళ్లు పూర్తి చేసుకుంటున్న శుభతరుణంలో,పార్టీ ఆశయాలను,సిద్ధాంతాలను ప్రజల్లోకి మరింత బలంగా తీస్కుళ్లాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉంది.ఈ చారిత్రాత్మక సభకు సీపీఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ,తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి మరియు కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు,జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ,జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ తదితర అగ్రనేతలు హాజరుకానున్నారు.రంపచోడవరం,చింతూరు డివిజన్ల పరిధిలోని నాయకులు, కార్యకర్తలు,ప్రజాసంఘాల ప్రతినిధులు భారీ సంఖ్యలో తరలివచ్చి ఈ సభను దిగ్విజయం చేయాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఐ డివిజన్ సహాయ కార్యదర్శి వాసం రాము,మండల కార్యదర్శి నాగరాజు,నాయకులు గడ్డం వెంకటేశ్వర్లు, వెంకటరత్నం, కళావతి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి డస్ట్‌బిన్‌ల పంపిణీ

**చెత్త సేకరణపై గ్రామస్తులకు అవగాహన**




**కూనవరం,జనవరి 07 (ప్రజాజ్యోతి) :** పోలవరం జిల్లా,కూనవరం మండలం పెద్ద ఆర్కూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని ఆర్కూర్ గ్రామంలో శుభ్రతకు పెద్దపీట వేస్తూ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.ఈకార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్, పంచాయతీ సెక్రటరీ విఆర్ఓ రాజారావు ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బంది ఇంటింటికి తిరుగుతూ బుధవారం డస్ట్‌బిన్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులను కలుస్తూ,చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా తప్పనిసరిగా డస్ట్‌బిన్‌లలోనే వేయాలని సూచించారు.గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని వివరించారు. స్వచ్ఛమైన పరిసరాలతోనే ఆరోగ్యకరమైన జీవనం సాధ్యమవుతుందని ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు సభ్యులు,పారిశుధ్య కార్మికులు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## గర్నేటి సుబ్బారావు ఆశయ సాధనకు ప్రతి కార్యకర్త కృషి చేయాలి

**11వ వర్ధంతి సందర్భంగా సీపీఎం నేతలకు నివాళులు**



**కూనవరం,జనవరి 07 (ప్రజాజ్యోతి) :** కూనవరం మండ లంలోని మార్త్రశ్రీరామ్మూర్తి భవనంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో కామ్రేడ్ గర్నేటి సుబ్బారావు 11 వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.ఈ నేపథ్యంలో ఆయన చిత్రపటానికి సీపీఎం జిల్లా నాయకులు మేకల నాగేశ్వరరావు పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం మేకల నాగేశ్వరరావు మాట్లాడుతూ, భద్రాచలం డివిజన్‌లో సీపీఎం పార్టీ నిర్మాణానికి గర్నేటి సుబ్బారావు ఎనలేని సేవలు అందించారని గుర్తు చేశారు.పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసిన నిబద్ధత కలిగిన మార్క్సిస్టు నాయకుడని అన్నారు.గిరిజన గ్రామాలలో విస్తృతంగా పర్యటిస్తూ,గిరిజనుల సమస్యలపై ఉద్యమాలు నిర్వహించి కార్యకర్తలను చైతన్యపరిచారని తెలిపారు.బడుగు,బలహీన వర్గాలు, నిరుపేదల పక్షన నిలబడి వారి సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేశారని అన్నారు. ముఖ్యంగా పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యలపై పోరాటాలకు ముందుండి నాయకత్వం వహించిన ధీర నాయకుడని కొనియాడారు.కూనవరం మండల గ్రామపంచాయతీ సర్పంచిగా ప్రజలకు మచ్చలేని సేవలు అందించిన ప్రజాప్రతినిధిగా ఆయన గుర్తింపు పొందారని చెప్పారు.గర్నేటి సుబ్బారావు మృతి పార్టీకి తీరని లోటని, ప్రతి పార్టీ కార్యకర్త ఆయన అడుగుజాడల్లో నడవాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.రానున్న కాలంలో నిర్వాసితుల సమస్యలతో పాటు ప్రజా సమస్యలపై పోరాటాలను మరింత ఉధృతం చేయాలని సూచించారు.అలా చేసినప్పుడే ఆయనకు నిజమైన నివాళి అర్పించినట్టవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి బాబు బొర్రయ్య,మండల కమిటీ సభ్యులు తాలూరి శ్రీనివాసరావు,తెల్లం తమ్మయ్య, పాయం సత్యనారాయణ,శాఖా కార్యదర్శి కొండ ఈశ్వర్, మహిళా నాయకురాలు నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## గండి కోట ఉత్సవాల కు రండి...కుటుంబాలతో!



**జనవరి 7 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** జనవరి 11,12,13 వ తేదీ లలో ఘనంగా నిర్వహించనున్న గండికోట ఉత్సవాల టీజర్, గోడపత్రికలను ఆవిష్కరించిన జిల్లా ఇన్చార్జి మంత్రి ఎస్.సవిత, జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి. బుధవారం జిల్లా సచివాలయం లోని పిజిఆర్ఎస్ సమావేశపు మందిరం నందు జిల్లా ఇన్చార్జి మంత్రి మరియు రాష్ట్ర బీసీ సంక్షమ శాఖ మంత్రి ఎస్.సవిత,జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి చే గండికోట ఉత్సవాల టీజర్, గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో, మైదుకూరు కమలాపురం,ప్రొద్దుటూరు శాసన సభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ పుత్త కృష్ణ చైతన్య రెడ్డి పుట్టా వరద రాజులు,రెడ్డి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్య సంరక్షణ కూటమి ప్రభుత్వ ధ్యేయం...





**ఎమ్మెల్యే వసంత..!!**

**జి.కొండూరు:(జనవరి 07,ప్రజా జ్యోతి బ్యూరో బి.నాగేశ్వరరావు జి.కొండూరు):** మైలవరం శాసన సభ్యులు వసంత జి.కొండూరు మండలంలోని గంగినేని గ్రామంలో 15వ ఆర్థికసంఘం నిధులు రూ.36 లక్షలతో హెల్త్ సెంటర్ నిర్మాణానికి, రూ.25 లక్షల ఎన్ఆర్ఈజిఎస్ నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్లకు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు గారు మాట్లాడుతూ....పల్లెపండుగ 2.0తో గ్రామీణ ప్రాంతాల్లో రహదారులను అభివృద్ధి చేస్తున్నట్లు ఎమ్మెల్యే వసంత వెల్లడించారు.అలాగే గ్రామాల్లోనే హెల్త్ సెంటర్ల నిర్మాణంతో ప్రజల సమగ్ర ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ప్రజలకు వారి ఇంటి దగ్గర నాణ్యమైన వైద్యసేవలు అందించడమే దీని ప్రధాన లక్ష్యమన్నారు. ప్రధాని మోడీ ఆశీస్సులతో సీఎం చంద్రబాబు , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ , మంత్రి నారా లోకేష్ ల నాయకత్వంలో డబుల్ ఇంజిన్ సర్కారు రాష్ట్ర సమగ్రాభివృద్ధికి, మరోవైపు పేదల సంక్షమానికి కృషి చేస్తోందన్నారు.జి.కొండూరు-గంగినేని వరకు కేజీవై రహదారి ఈ జనవరి నెలాఖరులోగా పూర్తి అవుతుందన్నారు. మైలవరం నియోజకవర్గంలో రూ.30 కోట్లతో ఆర్ అండ్ బి రోడ్ల అభివృద్ధికి శంకుస్థాపన చేశామన్నారు. పంచాయతీ రాజ్ బీటీ రహదారుల అభివృద్ధికి మరో రూ.12.20 కోట్లు మంజూరు అయినట్లు వెల్లడించారు.రైతులకు ఎరువుల కొరత లేకుండా పర్యవేక్షంచామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో ప్రజలకు విశేష సేవలు అందిస్తున్నట్లు వెల్లడించారు. గంగినేని గ్రామంలో అన్ని రోడ్లు సంపూర్ణంగా సిమెంట్ రోడ్లుగా అభివృద్ధి చేసేందుకు నిధులు కేటాయిస్తామని అన్నారు.గంగినేనిలో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు కి ఘనస్వాగతం లభించింది.ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ) , స్థానిక ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై ట్రాక్టర్ - బైక్ ఢీ.. ఒకరి మృతి

**సత్వర చర్యతో ట్రాఫిక్ క్లియర్ – ఎస్ఐ శివ నాగిరెడ్డి**



**జనవరి 7 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** వల్లూరు మండల పరిధిలోని కడప-తాడిపత్రి జాతీయ రహదారిపై గోటూరు గ్రామం నుంచి ఆయిల్ మిల్లుల సమీపంలో బుధవారం సాయంకాల సమయాన జరిగిన రోడ్డు ప్రమాదంలో ద్విచక్ర వాహనదారుడు మృతి.కమలాపురం వైపు నుంచి కడప వైపు వెళ్తున్న ద్విచక్ర వాహనం, కడప వైపు నుంచి కమలాపురం వైపు వెళుతున్న ట్రాక్టర్, ద్విచక్ర వాహనం ఎదురెదురుగా ఢీ కొన్న ఘటనలో ద్విచక్ర వాహనదారుడికి కాలు విరిగి, తలకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందడు. సమాచారం అందుకున్న వెంటనే వల్లూరు ఎస్ఐ శివ నాగిరెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని, పరిస్థితిని సమీక్షంచి జాతీయ రహదారిపై నిలిచిపోయిన వాహనాలను తొలగించి ట్రాఫిక్‌ను సత్వరంగా క్లియర్ చేశారు. ఆయన వేగవంతమైన చర్యలతో పెద్ద ఎత్తున ట్రాఫిక్ జామ్ తప్పినట్లు స్థానికులు తెలిపారు. మృతుడు కడప ఎర్రముక్కాయిపల్లి సంఘాల నాగన్నగా ప్రాథమిక సమాచారం అందిందని పోలీసులు తెలిపారు. కమలాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ దస్తగిరి సంఘటన స్థలాన్ని పరిశీలించారు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కడప రిమ్స్ కి తరలించి, ఘటనపై విచారణ చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు..

## కడప జిల్లాలో భారీగా ఎస్ఐల బదిలీలు!

**జనవరి 7 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** కడప జిల్లాలోపలువురు ఎస్సైలకు స్థాన చలనం. వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్లో రిపోర్ట్ చేసుకోవాలని ఆదేశం. విఆర్ లో ఉన్న శ్రీప్రియ ఆర్కే వ్యాలీ ఎస్సైగా బదిలీ.అక్కడ పనిచేస్తున్న ఎస్ఐ ప్రణయ్ కుమార్ రెడ్డిని రాజుపాలెం ఎస్సైగా బదిలీ. రాజుపాలెం ఎస్సైగా ఉన్న వెంకటరమణ మైదుకూరు అర్బన్ కు బదిలీ. చిన్న చౌక్ ఎస్ఐ రవి కుమార్ విఆర్ కు బదిలీ. పెండ్లిమర్రి అటాచ్ లో ఉన్న ఎస్సై మోహన్ కుమార్ గౌడ్ కడప తాలూకా ఎస్సైగా నియామకం.కడప తాలూకా ఎస్సై తులసి నాగప్రసాద్ పెండ్లిమరి ఎస్సైగా నియామకం.కొండాపురం ఎస్ఐ ప్రతాపరెడ్డి చిన్న చౌక్ ఎస్ఐగా నియామకం. తాలూకా ఎస్సై ఎస్ఐ తాహీర్ హుస్సేన్ బద్వేలు ఎస్సైగా బదిలీ.విఆర్ లో ఉన్న చంద్రమోహన్ కడప రిమ్స్ ఎస్సై గా నియామకం. బద్వేలు ఎస్సై జయ రాములు కొండాపురం ఎస్ఐగా బదిలీ. బద్వేల్ ఎస్సై సత్యనారాయణ కడప డీసీ ఆర్బి ఎస్సై గా బదిలీ. డిసిఆర్బి ఎస్సై కృష్ణయ్య ప్రొద్దుటూరు 3 టౌన్ ఎస్ఐగా బదిలీ. అక్కడ పనిచేస్తున్న ఎస్ఐ హనుమంతు ఎర్రగుంట్లకు బదిలీ. ప్రొద్దుటూరు వన్ టౌన్ ఎస్ఐ సంజీవరెడ్డి బద్వేల్ రూరల్ ఎస్సైగా బదిలీ. బద్వేల్ రూరల్ శ్రీకాంత్ ఎస్సై ప్రొద్దుటూరు 1 టౌన్ ఎస్సైగా నియామకం. ప్రొద్దుటూరు రూరల్ ఎస్సై అరుణ్ రెడ్డి మైదుకూరు ఎస్సైగా బదిలీ. అక్కడ పనిచేస్తున్న ఎస్ఐ చిరంజీవి బద్వేల్ అర్బన్ ఎస్ఐగా నియామకం. సింహాద్రిపురం ఎస్ఐ రవికుమార్ విఆర్ కు బదిలీ.

## జమ్మలబండలో దేవస్థానం స్థలాలను పరిశీలించిన తహసీల్దార్



**గుడిబండ, (ప్రజా జ్యోతి) జనవరి 7:** గుడిబండ మండలంలోని జమ్మలబండ గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్సీ కాలనీకి చెందిన మాల కులస్తుల ఆధ్వర్యంలో ఉన్న శ్రీరామ దేవస్థానం స్థలాలను బుధవారం తహసీల్దార్ పరిశీలించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ, "దేవస్థానం స్థలాన్ని ప్రత్యక్షంగా పరిశీలించాం. సంబంధిత వివరాలను నమోదు చేసి తదుపరి చర్యల కోసం నివేదికను సిద్ధం చేస్తాం" అని తెలిపారు.ఈ పరిశీలన కార్యక్రమంలో రెవిన్యూ శాఖకు చెందిన మల్లికార్జున, గ్రామస్థులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే వసంత...!!!



**జి.కొండూరు:(జనవరి 07,ప్రజా జ్యోతి బ్యూరో బి.నాగేశ్వరరావు జి.కొండూరు):** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత జి.కొండూరులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. కొత్తూరు రోడ్డులో సచివాలయం-2 పక్కన15వ ఆర్థికసంఘం నిధులు రూ.36 లక్షలతో హెల్త్ సెంటర్ నిర్మాణానికి, రూ.20 లక్షల ఎన్ఆర్ఈజిఎస్ నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్లకు భూమిపూజ చేశారు. గోకులం షెడ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ పల్లెపండుగ 2.0 కార్యక్రమం కింద అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు. అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. సిమెంట్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేయడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ) , స్థానిక ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## హెల్త్ సెంటర్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే..!!



**జి.కొండూరు:(జనవరి 07,ప్రజా జ్యోతి బ్యూరో బి.నాగేశ్వరరావు జి.కొండూరు):** మైలవరం శాసన సభ్యులు వసంత బుధవారంజి.కొండూరు మండలం కవులూరు గ్రామంలో రూ.36 లక్షల 15వ ఆర్థిక సంఘం నిధులతో నిర్మించనున్న హెల్త్ సెంటర్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ మైలవరం నియోజకవర్గ వ్యాప్తంగా హెల్త్ సెంటర్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసినట్లు వెల్లడించారు. వైద్య సేవలను ఉచితంగా గ్రామీణ ప్రజలకు అందుబాటులో తెచ్చేందుకు హెల్త్ సెంటర్లు ఉపయోగపడతాయన్నారు. ముందుగానే బీపీ, షుగర్ పరీక్షలు చేసుకోవడంతో వాటి ద్వారా వచ్చే ప్రాణాంతక వ్యాధులను గుర్తించి ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవచ్చున్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం అని, ఆరోగ్యానికి మించిన సంపద లేదని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యం విషయంలో తగు జాగ్రత్తలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), ఎన్డీఏ కూటమి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పోలవరం ప్రాజెక్టు పనులను పరిశీలించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్,
పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు
ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్
ఏపీ స్పోర్ట్స్ అథరిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరీ.
జిల్లా కార్యదర్శి కరాటం సాయి
ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాస్
జిల్లా కార్యదర్శి గడ్డంమడుగు రవికుమార్ .





జిల్లా ఇన్‌చార్జి మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ గూటాల గ్రామంలో ఉన్న ప్రసిద్ధ శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో జరిగిన పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు కూడా పాల్గొని రాష్ట్ర అభివృద్ధి, ప్రజల శ్రేయస్సు, ప్రాంత సంక్షేమం కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు.అనంతరం పోలవరం నియోజకవర్గ అభివృద్ధి అంశాలు, ప్రజల సమస్యలు, ప్రభుత్వ పథకాల అమలు, రాబోయే రోజుల్లో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాల పై మంత్రి గారు పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులతో సుదీర్ఘంగా చర్చించారు. ముఖ్యంగా పోలవరం ప్రాంతంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, రహదారులు, తాగునీరు, ఉపాధి అవకాశాలు, యువతకు ఉద్యోగ అవకాశాలపై మంత్రి ప్రత్యేక దృష్టి సారిస్తామని హామీ ఇచ్చారు అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు బుధవారం పోలవరం ప్రాజెక్ట్ లోని పలు విభాగాలలో పనుల ప్రగతిని పరిశీలించారు. బుధవారం ఉదయం పోలవరం చేరుకున్న ముఖ్యమంత్రి ముందుగా ఏరియల్ వ్యూ ద్వారా ప్రాజెక్ట్ నిమ్మల రామానాయుడు, జల వనరుల శాఖ సలహాదారు ఎం. వెంకటేశ్వరరావు, ప్రాజెక్ట్ సూపె రింటెండెండింగ్ ఇంజనీర్ రెడ్డి రామచంద్ర రావు, తదితరులు ముఖ్యమంత్రికి ప్రాజెక్ట్ పనుల ప్రగతిని ముఖ్యమంత్రి కి వివ రించారు. అనంతరం అప్పర్ కాఫర్ డాం చేరుకొని, అక్కడ పనుల పురోగతిపై అధికారులు ఏర్పాటుచేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను పరిశీలించి, వివరాలను ఇంజనీరింగ్ అధికారులను అడి గి తెలుసుకున్నారు. అనం తరం గ్యాప్ - 1, గ్యాప్ 2, ఈసిఆర్ఎఫ్ డ్యామ్, డయా ఫ్రమ్ వాల్, కుడి ప్రధాన కాలు వ కనెక్టువిటీస్ చేరుకొని అక్కడ పనుల పురోగతిపై అధికారులు ఏర్పాటుచేసిన ఫోటో ఎగ్జిబిషన్లను పరిశీలించి, వివరాలను ఇంజనీరింగ్ అధికారులను అడి గి తెలుసుకున్నారు. అనంత రం వైబ్రో కంప్యాక్షన్ చేరుకొని అక్కడ పనుల పురోగతిపై అధికారులు ఏర్పాటుచేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను పరిశీలించి, వివరాలను ఇంజనీరింగ్ అధికారులను ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్, రాష్ట్ర మంత్రులు డా. నిమ్మల రామానాయుడు, కొలుసు పార్థసారధి, జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డ మనగు రవికుమార్, జిల్లా కార్యదర్శి కరాటం సాయి, పోలవరం మండల అధ్యక్షుడు గుణపర్తి చిన్ని, కొయ్యలగూడెం మండల ప్రెసిడెంట్ తోట రవి,ఐటీ వింగ్ కోఆర్డినేటర్ ఏవి, మొగళ్ళహరిబాబు, మార్ యాదవ్,బడేటి రాధాకృష్ణయ్య (చంటి), మద్దిపాటి వెంకటరాజు, పత్సమట్ల ధర్మరాజు, డా. కామినేని శ్రీనివాస్, సొంగా రోషన్ కుమార్, పితాని సత్యనారాయణ, ఏలూరు రేంజి ఐజి జి.వి.జి. అశోక్ కుమార్, జిల్లా కలెక్టర్. వెట్రిసెల్వి, ఎస్పీ ప్రతాప్ శివకిశోర్, జిల్లా జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ., ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్, శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరీ,ఎస్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు విజయ్ నాయక్,ఏపీ ఏఎస్ సిపిసి చైర్మన్ పీతల సుజాత, ఏపి కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు, ప్రాజెక్ట్ ఇంజనీరింగ్సిబ్బందినాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంకప్‌లో పవర్‌లిఫ్టింగ్ క్రీడాకారులకు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి

### జిల్లా జనరల్ సెక్రటరీ జి.వి.రామిరెడ్డి



**ఎటపాక,జనవరి 07 ప్రజాజ్యోతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పవర్‌లిఫ్టింగ్ క్రీడాకారులు సీఎంకప్‌లో పాల్గొనా లంటే తప్పనిసరిగా ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని జిల్లా పవర్‌లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ జి.వి.రామిరెడ్డి తెలిపారు.ఈ మేరకు ఆయన ఒక ప్రకటనలో మీడియాకు వివరాలు వెల్లడించారు.సీఎంకప్ రెండవ విడత ఎడిషన్‌కు సంబంధించిన రిజిస్ట్రేషన్లు ప్రారంభమైన నేపథ్యంలో,జిల్లాలోని అర్హత కలిగిన క్రీడాకారులు ఎక్కువ సంఖ్యలో నమోదు చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.జిల్లాకు గర్వకారణంగా ఎక్కువ పతకాలు సాధించేలా క్రీడాకారులు శ్రమించాలని సూచించారు.ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ కోసం satg.telangana. gov.in/cmcup/signupవెబ్‌సైట్‌ను ఉపయోగించాలన్నారు.మరిన్ని వివరాల కోసం జిల్లా పవర్‌లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ జి.వి.రామిరెడ్డిని 99665 88688 పోన్ నంబర్‌లో సంప్రదించవచ్చని తెలిపారు.

## బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ & రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఆరోగ్య అవగాహన శిబిరం లో పాల్గొన్న ఎమ్మెల్యే బీవీ



**ఎమ్మిగనూరుజనవరి 07(ప్రజా జ్యోతి):** పట్టణంలోని శిల్పా ఎస్టేట్ కాలనీలో ఉన్న ఏరియా హాస్పిటల్‌లో ఎమ్మెల్యే డా. బి.వి. జయ నాగేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో, బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ ఒ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ నిర్వహించిన స్క్రీనింగ్ మరియు ఆరోగ్య అవగాహన శిబిరంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.ఈ వైద్య శిబిరం ద్వారా ఎమ్మిగనూరు మండలం మరియు పట్టణానికి చెందిన మొత్తం 200 మందికి పైగా వైద్య పరీక్షలు నిర్వహించగా, అందులో 8 మందికి క్యాన్సర్ పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. వారికి అవసరమైన తదుపరి వైద్యం కోసం మార్గనిర్దేశం చేయబడింది.ఈ వైద్య శిబిరం రేపు గోనెగండ్ల మరియు నందవరం మండలాలకు చెందిన ప్రజల కోసం కూడా కొనసాగించబడనుంది.ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అని, ఇలాంటి వైద్య శిబిరాల ద్వారా ముందస్తు గుర్తింపు ద్వారా ప్రాణాలు కాపాడవచ్చని ఎమ్మెల్యే ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మేనేజర్ శ్రీ లక్ష్మణ్, డా. రేణుక, డా. మాన్విత, డా. జ్యోతి, డా. హరీష్, డా. అబ్దుల్, డా. సౌమ్య తదితర వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది, ఏఎంసీ చైర్మన్, పార్టీ నాయకులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## ఎంపీ చిన్ని తో కలిసి కొండపల్లి రైల్వేస్టేషన్ ఎమ్మెల్యే వసంత పరిశీలన...!!!



**జి.కొండూరు:(జనవరి 07,ప్రజా జ్యోతి బ్యూరో బి.నాగేశ్వరరావు జి.కొండూరు):** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత విజయవాడ ఎంపీ చిన్ని తో కలిసి ఎస్టీ ఏరియాలో రైల్వే ట్రాక్ కింద ఉన్న డ్రైనేజీని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ.... కొండపల్లి రైల్వేస్టేషన్ అభివృద్ధికి, ఆధునికీకరణకు, ప్లాట్ఫారం ఎత్తు పెంచడం, ఇతరత్రా సౌకర్యాలు, మౌలిక వసతుల కల్పనకు ఇప్పటికే రైల్వేశాఖకు తగు ప్రతిపాదనలు పంపించినట్లు వెల్లడించారు. అమృత్ భారత్ 2.0 పథకంలో భాగంగా ఎంపీ రూ.10 కోట్ల మంజూరుకు విజ్ఞప్తి చేశారన్నారు.అలాగే కొండపల్లి ఎస్టీ కాలనీ వద్ద రైల్వే ట్రాక్ కింద ఉన్న డ్రైనేజీలో ప్రతి ఏడాది వర్షాకాలం నీళ్లు సక్రమంగా పారుదల కాక అక్కడి ప్రజలందరూ చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. కొండపల్లి రైల్వే స్టేషన్ పరిధిలో ఉన్న సమస్యలతో పాటు, ఈ రైల్వే ట్రాక్ ఏరియాలో కొండపల్లి మున్సిపాలిటీ ప్రజలు పడుతున్న ఇబ్బందులపై రైల్వే శాఖ ఉన్నతాధికారులు సమగ్ర నివేదిక ఇవ్వాలని కోరిన మేరకు, ఇక్కడి సమస్యలను రైల్వే అధికారులకు స్వయంగా చూపించి, వివరించినట్లు స్పష్టం చేశారు.కొండపల్లి వాసుల కల అయిన నూతన రైల్వే స్టేషన్ నిర్మాణం త్వరలోనే సాకారం అవుతుందని ఆశిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), మైలవరం నియోజకవర్గ బీజేపీ ఇంచార్జి నూతులపాటి బాలకోటేశ్వరరావు (బాల), ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ హయంలో వేగంగా కొనసాగుతున్న నిర్మాణం

### గుడిబండలో విద్యా వసతుల పునరుద్ధరణ



**గుడిబండ, ( ప్రజా జ్యోతి) జనవరి 7 :** గుడిబండ మండల కేంద్రంలో నిర్మా ణం లో ఉన్న ఎం.జె.పి. ఏ.పీ. బి.సి. వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలి కల జూనియర్ కాలేజీ పనులను రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి బుధవారం ప్రత్యక్షంగా సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయంలో అర్థాంతరంగా నిలిచిపోయిన ఈ నిర్మాణ పనులు, ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మళ్లీ పూర్తి స్థాయిలో కొనసాగుతున్నాయని ధీమా వ్యక్తం చేశారు. విద్యార్థినులకు అవసరమైన వసతులు త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.

# బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ & రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఆరోగ్య అవగాహన శిబిరం లో పాల్గొన్న ఎమ్మెల్యే బీవీ

**ఎమ్మిగనూరుజనవరి 07(ప్రజా జ్యోతి):** పట్టణంలోని శిల్పా ఎస్టేట్ కాలనీలో ఉన్న ఏరియా హాస్పిటల్‌లో ఎమ్మెల్యే డా. బి.వి. జయ నాగేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో, బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ డ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ నిర్వహించిన స్క్రీనింగ్ మరియు ఆరోగ్య అవగాహన శిబిరంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.ఈ వైద్య శిబిరం ద్వారా ఎమ్మిగనూరు మండలం మరియు పట్టణానికి చెందిన మొత్తం 200 మందికి పైగా వైద్య పరీక్షలు నిర్వహించగా, అందులో 8 మందికి క్యాన్సర్ పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. వారికి అవసరమైన తదుపరి వైద్యం కోసం మార్గనిర్దేశం చేయబడింది.ఈ వైద్య శిబిరం రేపు గోనెగండ్ల మరియు నందవరం మండలాలకు చెందిన ప్రజల కోసం కూడా కొనసాగించబడనుంది.ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అని, ఇలాంటి వైద్య శిబిరాల ద్వారా ముందస్తు గుర్తింపు ద్వారా ప్రాణాలు కాపాడవచ్చని ఎమ్మెల్యే ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మేనేజర్ శ్రీ లక్ష్మణ్, డా. రేణుక, డా. మాన్విత, డా. జ్యోతి, డా. హరీష్, డా. అబ్దుల్, డా. సౌమ్య తదితర వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది, ఏఎంసీ చైర్మన్, పార్టీ నాయకులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



# సాంప్రదాయంగా సంక్రాంతిని జరుపుకోవాలి కోడి పందాలు, జూదం నిర్వహిస్తే కఠిన చర్యలు



ఎస్సై టి రామకృష్ణ





**తాళ్లపూడి ,జనవరి 7, ప్రజాజ్యోతి న్యూస్ :** సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామాల్లో కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తాళ్లపూడి ఎస్సై టి రామకృష్ణ హెచ్చరించారు. చట్ట వ్యతిరేకమైన కోడిపందాలు, గుండాట పేకాట,వంటివి కాకుండా ప్రతి ఒక్కరు కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంతమైన వాతావరణం లో సాంప్రదాయంగా సంక్రాంతిని జరుపుకోవాలనిపిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కోడిపందాలు, గుండాట, పేకాట, తదితర కేసుల్లో ఉన్న 70 మంది వ్యక్తులను తహసిల్దార్ వద్ద హాజరు పరిచి బైండోవర్ చేయడం జరిగింది అన్నారు, పాత కేసుల్లో నిండితులుగా ఉండి మరల గుండాట, పేకాట, కోడిపందాలు నిర్వహిస్తూ పట్టుబడితే వాళ్ల ఆస్తులు జప్తు చేసి రెండు లక్షల రూపాయలు వరకు రెవెన్యూకి జమ లేదా జైలు శిక్ష పడుతుందన్నారు. కోడిపందాలు నిర్వహిస్తున్నట్లు ప్రజల దృష్టికి వస్తే 112 నెంబర్ గాని తాళ్లపూడి పోలీస్ స్టేషన్ కు కు గాని ఫోన్ చేసి సమాచారం తెలియపరచవచ్చునని అన్నారు. పండుగ సమయంలో ఇల్లు విడిచి ఎవరైనా వేరే ప్రాంతాలకు వెళ్ళవలసి వస్తే తమ విలువైన వస్తువులను భద్రపరుచుకోవాలని అంతేకాకుండా పోలీస్ స్టేషన్ వద్ద సమాచారం ఇవ్వాలని ఇంటి వద్ద సీసీ మెరాలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. రాత్రి వేళల్లో ప్రత్యేక గస్తీ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. చైనీస్ మాంజా అమ్మినా లేదా వినియోగించిన కఠిన చర్యలు ఉంటాయన్నారు.మానవ ప్రాణాలకు, పక్షులు, జంతువులకు హాని కలిగించే నిషేధిత చైనా మాంజాను కలిగి ఉన్న అమ్ముతున్న దుకాణాలపై కేసులు నమోదు చేస్తామన్నారు. ప్రధానంగా గాలిపటాలు ఎగురవేసేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# బద్వేల్ పట్టణంలో సిపిఐ ఘనంగా గుజ్జుల ఈశ్వరయ్య గారి జన్మదిన వేడుకలు.

**గోపవరం జనవరి 7 (ప్రజా జ్యోతి న్యూస్) :** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర రథసారథి గుజ్జుల ఈశ్వరయ్య గారి జన్మదిన వేడుకలు,బద్వేల్ పట్టణ సమితి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ బద్వేల్ ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్. పట్టణ కార్యదర్శి బాలు మాట్లాడుతూ బద్వేల్ పట్టణంలోని సి ఆర్ నగర్ నందు ఈశ్వరయ్య గారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది చిన్నతనములోనే కమ్యూనిస్టు భావజాలాన్ని ఆలవర్చుకొని, విద్యార్థి యువజన సంఘాలలో జాతీయ కార్యదర్శిగా పనిచేసి, ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక కర్షక రైతాంగ పోరాటాలలో అగ్ర భాగాన నిలచి ,ఎన్నో కేసులు నిర్బంధాలు ఎదుర్కొని నేడు సిపిఐ రాష్ట్ర కార్యదర్శిగా కమ్యూనిస్టు పార్టీని రాష్ట్రంలో అగ్రభాగాన వైపు నడిపిస్తూ ఎంతోమంది విద్యార్థి యువకులను కమ్యూనిస్టు భావజాలం వైపు నడిపిస్తూ ఎందరినో కార్యకర్తలను పార్టీకి తయారుచేసి ప్రజల పక్షన పేద బడుగు బలహీన వర్గాల పక్షన నిలబడుతున్న గుజ్జుల ఈశ్వరయ్య గారు. ఎంతోమంది యువతీ యువకులకు నేటి తరం కార్యకర్తలకు నాయకులకు ఆదర్శంగా ఉంటూ విద్యార్థి దశ నుండి నేటి వరకు ఎలాంటి అవినీతి మచ్చలేని నాయకునిగా పేరు తెచ్చుకో వడం జరిగినది.ఈ రాష్ట్రానికి దిక్సూచిగా నిలిచి అను నిత్యం పేదలు బడుగు బలహీన వర్గాల సంక్షేమమే తన ఆశయం అంటూ ముందుకు సాగుతున్న కామ్రేడ్ గుజ్జుల ఈశ్వరయ్య గారు కరోనా లాంటి మహమ్మారి ప్రపంచాన్ని ఉనికిస్సున్న నేపథ్యంలో ప్రాణాలు సైతం ఫణంగా పెట్టి లక్షల మందికి అండగా నిలచిన, నేను సైతం అంటూ ఎంతోమందిని ప్రేరేపించి రెండు స్వాంట్లు వేయించుకున్న రెండు సార్లు కరోనాలకు గురైన ప్రాణాలు సైతం లెక్కచేయకుండా అన్ని వర్గాల ప్రజలకు సేవలు అందించిన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర రథసారథి గుజ్జుల ఈశ్వరయ్య గారికి బద్వేలు పట్టణ ప్రజలు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఘనంగా తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో బద్వేలు పట్టణ సిపిఐ ఏరియా కార్యదర్శి మస్తాన్. పట్టణ కార్యదర్శి బాలు. ఓబు పతి వెంకటసుబ్బయ్య .పట్టణ ప్రజలు పాల్గొన్నారు..



# జమ్మలబండలో భక్తిశ్రద్ధలతో ఇరుముడి కార్యక్రమం

డా. శ్రీనివాస్ మూర్తి, శ్రీనాథ్ మూర్తి, సాయిసందీప్ పాల్గొన్న ఆధ్యాత్మిక వేడుక



**గుడిబండ, (ప్రజా జ్యోతి) జనవరి 7:** గుడిబండ: మండల పరిధిలోని జమ్మలబండ గ్రామ పంచాయతీలో బుధవారం నాడు పవిత్ర శబరిమల యాత్రలో భాగంగా ఇరుముడి కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర టీడీపీ పార్టీ కార్యదర్శి డాక్టర్ డి. శ్రీనివాస్ మూర్తి, మండల ప్రధాన కార్యదర్శి డి .శ్రీనాథ్, టెక్నికల్ అసిస్టెంట్ సాయిసందీప్ కుమార్ హాజరయ్యారు.ఈ సందర్భంగా గ్రామస్థులు, అయ్యప్ప మాలధారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఇరుముడి కట్టిన స్వాములకు పూలమాలలు వేసి, శుభాకాంక్షలు తెలియజేశారు. స్వాములు సురక్షితంగా వెళ్లి, స్వామివారి కృపతో క్షేమంగా తిరిగి రావాలని నేతలు ఆకాంక్షించారు.కార్యక్రమం అనంతరం భక్తులు "హరిహర శంకర, అయ్యప్ప శరణం" అంటూ నినాదాలతో గ్రామాన్ని మార్మోగించారు. గ్రామస్థుల సహకారంతో ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# పెద్దమ్మ తల్లి దేవర మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు గుంతకల్ మండల ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి, గుమ్మనూరు శ్రీనివాసులు



**గుంతకల్లు జనవరి 7 (ప్రజా జ్యోతి):** మండలంలోని ములకలపెంట గ్రామ నాయకులు, ప్రజల ఆహ్వానం మేరకు గ్రామంలో వెలిసిన శ్రీ పెద్దమ్మ తల్లి దేవర మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు వారి సోదరులు గుమ్మనూరు శ్రీనివాసులు, గుమ్మనూరు నారాయణ స్వామి పాల్గొన్నారు. సందర్భంగా గ్రామ నాయకులు ఎమ్మెల్యే ని వారి సోదరులను డప్పు వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. అనంత రం ఎమ్మెల్యే నాయకుల ఆతిథ్యన్ని స్వీకరించి, కృతజ్ఞ తలు తెలుపుతూ అభినందించారు.అబ్రకార్యక్రమంలో మండల కన్వీనర్ రామన్న చౌదరి,గ్రామ మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ ప్రసన్న పార్వతీ భోగేశ్వర స్వామి మరియు లక్ష్మ చెన్నకేశవ స్వామి దేవస్థానం నందు మాలాధారణ భక్తులకు. అన్నదానం



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు :** అనంతపురం జిల్లా పామిడి పట్టణం పామిడి లో భోగేశ్వర స్వామి టెంపుల్ లో శివ స్వాములకు రోజుకు 300 మాలాధార భక్తులకి పైగా అన్నదాన కార్యక్రమం జరుగుతున్నది మండల దీక్ష. వరకు అనగా శివరాత్రి వరకు అన్నదాన కార్యక్రమం జరుగుతున్నది. కోరిన కోరికలు తీర్చే భోగేశ్వర స్వామి. ఎంతో ప్రసిద్ధిగాంచిన క్షత్రంగా. అందరు శివస్వాములు పిలువబడినది. ఆ స్వామి టెంపుల్ లో వినాయకుడు. నవగ్రహాలు. పార్వతి అమ్మవారు. సాక్షత్తు . లక్ష్మ చెన్నకేశవ స్వామి. ఆంజనేయ స్వామి వారు. కొలువై ఉన్న పుణ్యక్షత్రం.

# కుంటముక్కల గ్రామంలోని గురుకుల పాఠశాలను ఎమ్మెల్యే వసంత పరిశీలన...!!!



**జి.కొండూరు:(జనవరి 07,ప్రజా జ్యోతి బ్యూరో బి.నాగేశ్వరరావు జి.కొండూరు):** మైలవరం శాసన సభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ బుధవారం జి.కొండూరు మండలం కుంటముక్కల గ్రామంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం బాలికల పాఠశాలను ఏపీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్ సొసైటీ సెక్రటరీ ప్రసన్న వెంకటేష్ తో కలిసిపరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ....పేద బాలికలు చదువుకునే ఈ గురుకుల పాఠశాలలో సరైన మౌలిక వసతులు లేవన్నారు. ఇటీవల ఆకస్మిక తనిఖీలలో ఈ విషయం గుర్తించినట్లు పేర్కొన్నారు.ఇక్కడి బాలికలు ఎంతో ప్రతిభను ప్రదర్శిస్తూ పట్టుదలతో బాగా చదువుకుంటున్నారని వారికి మెరుగైన సౌకర్యాలు, సరైన వసతులు కల్పిస్తే వారు మరింత ప్రతిభావంతంగా రాణించే అవకాశం ఉందన్నారు. అందుకే ఈ పాఠశాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు వెల్లడించారు.అలాగే ఈ గురుకుల పాఠశాల అభివృద్ధికి రూ.4 కోట్లతో చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. డార్మిటరీ, టాయిలెట్స్ సౌకర్యం చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఇంకా విద్యార్థినులకు ఇప్పటికే క్రీడా సామగ్రిని అందజేశామన్నారు. మైదానం కూడా చదును చేసి పిల్లలు ఆడుకోవడానికి అనువుగా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ నిర్మాణానికి భూమి పూజ ఎమ్మెల్యే డా. బి.వి. జయ నాగేశ్వర రెడ్డి చేశారు.



**ఎమ్మిగనూరు జనవరి 07(ప్రజా జ్యోతి):** ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం ప్రాంగణంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ నిర్మాణానికి ఎమ్మెల్యే డా. బి.వి. జయ నాగేశ్వర రెడ్డి భూమి పూజ నిర్వహించారు.ఈ ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ద్వారా ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు, ఉచిత ఆరోగ్య పరీక్షలు, నిరోధక వైద్యం, మాతాశిశు సంరక్షణతో పాటు నాణ్యమైన వైద్య సదుపాయాలు మరింత సులభంగా అందుబాటులోకి రానున్నాయని ఎమ్మెల్యే గారు తెలిపారు.ప్రజల ఆరోగ్యం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని, గ్రామీణ మరియు పట్టణ ప్రజలకు సమీపంలోనే మెరుగైన వైద్యం అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు, మార్కెట్ యార్డ్ చైర్మన్ కురవ మల్లయ్య, పట్టణ అధ్యక్షులుమాచాని మహేష్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ప్రపంచ తెలుగు మహాసభలలో పాడనా తెలుగు పాటకు ప్రశంస



**పొందూరు ,(ప్రజాజ్యోతి న్యూస్ :**పొందూరు మండలంలోని గోకర్ణపల్లి గ్రామానికి చెందిన ఉపాధ్యాయులు సంపతిరావు ఫణిరాజు మాస్టర్ ప్రపంచ తెలుగు మహాసభలలో "పాడనా తెలుగు పాట ,డా .ఎస్.పి బాలు వేదికపై పలు సినీ గేయాలను ఆలపించి మహాసభలకు విచ్చేసిన ఆహూతులను అలరించారు. ఈ కార్యక్రమాన్ని మహాసభల అధ్యక్షులు డాక్టర్ గజల్ శ్రీనివాస్ ,ముఖ్య సమన్వయకర్త పి.రామచంద్ర రాజు, పాడనా తెలుగు పాట ముఖ్య సమన్వయకర్త సి.హెచ్ అమ్ము పండు నిర్వహించారు. ఫణిరాజు మాస్టర్ ప్రతిభను ప్రశంసిస్తూ ప్రశంసా పత్రంతో పాటు స్వర్ణ పతకాన్ని బహుకరించి సన్మానిం చారు.ఉపాధ్యాయుడు ఫణిరాజును గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్థులు అభినందించారు.

# పైప్ లైన్ డామేజ్ పట్టించుకోని పంచాయతీ అధికారులు.

హైవే రోడ్డు పనుల సందర్భంగా తవ్విన డ్రైనేజీ కారణంగా తాగునీటి పైప్‌లైన్ దెబ్బతింది

పంచాయతీ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని గ్రామస్తులు ఆవేదన.

బిజెపి మండల అధ్యక్షలు గుడ్ల రాంబాబు




**జనవరి..7..జీలుగుమిల్లి ( ప్రజాజ్యోతి ) :** ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం తాటియాకులగూడెం గ్రామంలో హైవే రోడ్డు పనుల సందర్భంగా తవ్విన డ్రైనేజీ కారణంగా తాగునీటి పైప్‌లైన్ దెబ్బతింది.దీంతో పైప్‌లైన్ నుంచి నీరు నిరంతరంగా లీక్ అవుతూ పూర్తిగా వృథ అవుతున్న పరిస్థితి నెలకొంది.ఈ సమస్యను బిజెపి మండల అధ్యక్షలు గుడ్ల రాంబాబు గత రెండు నెలలుగా పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నా ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని వాపోతున్నారు.పంచాయతీ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.నీటి కొరత ఉన్న సమయంలో ఈ విధంగా నీరు వృథ కావడం బాధాకరమని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పైప్‌లైన్ డ్యామేజ్ వల్ల గ్రామంలో తాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడే ప్రమాదం ఉందని చెబుతున్నారు.పిల్లలు, వృద్ధులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.సంబంధిత శాఖ అధికారులు వెంటనే స్పందించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.క్షత్రస్థాయిలో పరిశీలన చేసి పైప్‌లైన్ మరమ్మతులు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# శ్రీ దేవమ్మ దేవర జాతరకు హాజరైన కంబదూరు టిడిపి నాయకులు.



**కంబదూరు జనవరి:7 (ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,:** కళ్యాణ దుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు, మేనల్లుడు కళ్యాణ దుర్గం తెలుగుదేశం పార్టీ యువ నాయకులు ధర్మ తేజ, ఆహ్వానం మేరకు ఉరవకొండ నియోజకవర్గం రాట్ల గ్రామంలో శ్రీ దేవమ్మ దేవర జాతరకు హాజరై కళ్యాణదుర్గం నియోజకవర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబును కలిసిన కంబదూరు టిడిపి నాయకులు మాజీ ఉపసర్పంచ్ షఫీ, మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడు కార్పెంటర్ మెహబూబ్, మండలడీలర్ల సంఘం అధ్యక్షుడు రఫీ, నారాయణస్వామి, బుడెన్ సాబ్, వెల్డర్ ఫయాజ్, కంబదూరు మండలం నుంచి టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పారశాలకు పదివేల రూపాయలు విరాళంగా అందజేసిన పూర్వ విద్యార్థి



**రుద్రవరం ప్రజా జ్యోతి న్యూస్ జనవరి 07 :** రుద్రవరం మండలం ఆలమూరు జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థి ఉప్పు శివ ఆట పరికరాల కొనుగోలు నిమిత్తం బుధవారం రూ.10,000/- విరాళంగా అందజేసినట్లు ప్రధానోపాధ్యాయులు సలావుద్దీన్ తెలిపారు. క్రీడల అభివృద్ధి కోసం ఆలమూరు గ్రామ ప్రజలు, పూర్వ విద్యార్థులు అందిస్తున్న సహకారం, చేయూతను హెచ్ఎం అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ విలువైన విరాళం పాఠశాల క్రీడల అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని పేర్కొంటూ, పాఠశాల తరపున శ్రీ ఉప్పు శివ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# తప్పుడు తీర్పు ఇచ్చిన టిడిపి నాయకుడిపై కేసు

**కుక్కునూరు,ప్రజా జ్యోతి జనవరి 7:** కుక్కునూరు మండలంలోని వింజరం గ్రామంలో చిమడబోయిన మంగమ్మ ఆమె తల్లిదండ్రుల మధ్య గొర్రెల పెంపకం వివాదం కొనసాగుతున్న నేపథ్యంలో అదే గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు కరేటి అప్పారావు అత్యుత్సాహం ప్రదర్శించి మహిళను దుర్భసలాడి అసభ్య పదజాలంతో తనను దూషించాడని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేస్తుంది.తన తల్లిదండ్రులకు ఇద్దరు కుమార్తెలమని ఇద్దరకు సమానంగా గొర్రెలను పంచిపెట్టినట్లు ఆమె తెలిపింది.గొర్రెల పెంపకంలో జీవనం సాగిస్తూ ఉండగా అదే గొర్రెలను మళ్ళీ తన తల్లిగారికి అప్పగించడంతో,ఇన్ని రోజులు గొర్రెల కాపలా చేసినందుకు కనీసం కొంతైనా ఇవ్వాలని బాధితురాలు తెలపడంతో ఇందులో జోక్యం చేసుకున్న టిడిపి నాయకుడు కరేటి అప్పారావు అనే వ్యక్తి తనను అసభ్య పదజాలంతో దూషించి,మా ఇంటికి ఎవరు రాకూడదని,పొలం పనులకు పిలవ వద్దని సతీష్ అనే వ్యక్తితో ఇంటింటికి తిరిగి చెప్పించాడని బాధితురాలు తెలిపింది.ఇట్టి విషయంలో భాదితురాలు స్టేషన్ లో ఫిర్యాదు చేసింది.ఈ విషయంపై కుక్కునూరు ఎస్సై రాజారెడ్డిని వివరణ కోరగా,అప్పారావు,సతీష్ అను ఇద్దరి వ్యక్తుల పై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.

# రైల్వేలో సిటిఎస్ కార్మికులను తొలగిస్తే సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతాం

సిటిఎస్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి:సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్ గోపీనాథ్



**గుంతకల్లు జనవరి 7 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు రైల్వేస్టేషన్ నందు దాదాపుగా 18 సంవత్స రాలు నుండి నేటి వరకు సిటిఎస్ విభాగంలో పనిచేస్తు న్న 90 మంది కార్మికులు ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా, కరోనా సమయంలో కూడా రైలు భోగిలను మరియు గూడ్స్ రైళ్లను శుభ్రం చేయడంలో కీలకపాత్ర పోషించినటువంటి సిటిఎస్ కార్మికులను గణేష్ ప్రసాద్ సింగ్ కంపెనీ వారు కార్మికులను తొలగిస్తామని బెదిరిస్తే కార్మికులకు సిపిఐ అండగా ఉంటు సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళనలో చేపడతామని గణేష్ ప్రసాద్ సింగ్ కంపెనీ వారిని సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్. గోపీనాథ్ హెచ్చరించారు. గోపీనాథ్ మాట్లాడుతూ గుంతకల్లు నడిబొడ్డునఅబశ్రీశ్రీ ప్రధానమైనటు వంటి దక్షణ మధ్య రైల్వే ప్రజలకు సౌకర్యా వంతంగా ఉన్నటువంటి గుంతకల్లు రైల్వే జంక్షన్ లో నిరుద్యోగ యువకులు ఉద్యోగాలు రాక దాదాపు గా 18 సంవత్సరాలగా గుంతకల్లు రైల్వే స్టేషన్లు నమ్ముకొని సిటిఎస్ విభాగంలో 90 మంది కాంట్రాక్ట్ కార్మికులు పనిచేస్తూ వారి కుటుంబాలను పోషించు కుంటూ జీవిస్తున్నటువంటి నేపథ్యంలో ఆరు నెలల క్రితం కొత్తగా టెండర్ దగ్గించు కున్నటువంటి గణేష్ ప్రసాద్ సింగ్ కంపెనీ దాదాపుగా టెండర్ వ్యాల్యూ కంటే 17 నుంచి 20శాతం o(దాదాపుగా రెండు కోట్లు) టెండర్ దక్కించు కున్న మూడు నెలలుగా కార్మి కులకు జీతాలు చెల్లించకపోగా వారికి పిఎఫ్,ఈఎస్ఐ గాని కట్టకపోవడం చాలా సిగ్గచేట ని, రైల్వే ఎస్ ఆర్. డి ఈ ఎస్ ఎం అధికారి... మరియు లేబర్ ఆఫీసర్లు కార్మికులను పట్టించు కోని వారికి పిఎఫ్, ఈఎస్ఐ కట్టేలా కంపెనీ వారిని చూడా లని, అదేవిధంగా ఉద్యోగ భద్రత, కల్పించాలి, సుప్రీంకో ర్టు ఆదేశాల మేరకు ప్రతి కార్మికుడికి సమాన పనికి సమాన వేతం 26 వేల రూపా యలు ఇవ్వాలి, వివిధ డిపార్ట్మెంట్లో హౌస్ కీపింగ్ చేస్తున్నటువంటి కాంట్రాక్ట్ కార్మికులకు బోనసులు ఇవ్వాలి. అదేవిధంగా పని ఒత్తిడి తగ్గించాలని పత్రికా ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున సిపిఐ పార్టీ ఆధ్వర్యం లో ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని సిపిఐ పట్టణ కార్యదర్శి గోపీనాథ్ పత్రికల ద్వారా హెచ్చరించారు.

# శ్రీ శ్రీ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో అంగరంగ వైభవంగా సంక్రాంతి సంబరాలు...!!!

విద్యార్థిని..విద్యార్థులు సంప్రదాయ దుస్తులతో అలంకరణ...!!!

కోడిపందాలతో సందడి...!!!

రంగురంగుల ముగ్గులతో.. శ్రీ శ్రీ అంతా పండగ వాతావరణం...!!!



**జి.కొండూరు:(జనవరి 07,ప్రజా జ్యోతి బ్యూరో బి.నాగేశ్వరరావు జి.కొండూరు):** మండల కేంద్రమైన జి.కొండూరులో టమాట మార్కెట్ సెంటర్ నందు నెలకొని శ్రీ శ్రీ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నందు సంక్రాంతి పండగ సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నే శ్రీ శ్రీ స్కూల్ అంత రంగురంగుల హరివిల్లులతో,ముగ్గులతో,గొబ్బెమ్మలతో, భోగిమంటలతో, కోడిపందాలతో పండగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ వేములకొండ లక్ష్మి తిరుపతమ్మ పాల్గొని, విద్యార్థుల తల్లిదండ్రులు వేసిన ముగ్గులను తిలకించి వారికి ప్రథమ,ద్వితీయ,తృతీయ బహుమతులను అందజేశారు.ఈ సందర్భంగా శ్రీ శ్రీ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ కొల్లు కిరణ్ కుమార్ మాట్లాడుతూ... దేశానికి వెన్నెముఖ రైతు అయినా పండగ కాబట్టి రైతు బిడ్డలైన మనమందరం ఈ పండుగను ఆనందోత్సహలతో జరుపుకోవాలని ఆక్షంచారు.మన సంస్కృతి, సంప్రదాయాలను పిల్లల్లో పెంపొందించాలనే ఉద్దేశ్యంతో ప్రతి పండుగను స్కూల్? లో నిర్వహిస్తూ, వారిలో అవగాహన పెంచుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో... స్కూల్ కరస్పాం డెంట్ రమ్య, ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

# యువతకు ఉపాధి దిశగా అడుగులు

- నైపుణ్యంతోనే ఉద్యోగ అవకాశాలు
- టిడిపి మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్
- ఆడపిల్ల సేవా సొసైటీ ఆధ్వర్యంలో విజయవంతమైన 45 రోజుల ఉచిత శిక్షణా కార్యక్రమం
- శిక్షణ పొందిన వారిలో ఉద్యోగం సాధించిన 16 మంది యువతీ ,యువకులు
- ఆడపిల్ల సేవా సొసైటీ ఫౌండర్ మడ్డి లావణ్య



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** యువత నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని ,నైపుణ్యం తోనే ఉద్యోగ అవకాశాలు సాధ్యపడతాయని టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్ తెలిపారు. పొందూరు మండల కేంద్రంలో గతంలో ఆడపిల్ల సేవా సొసైటీ ఫౌండర్ మడ్డి లావణ్య ఆధ్వర్యంలో యువతీ ,యువకులకు 45 రోజుల పాటు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో శిక్షణ పొందిన వారిని వివిధ చోట్ల జరిగిన ఏపీ స్కిల్ డెవలప్మెంట్ ద్వారా నిర్వహించిన జాబ్ మేళా కు పంపించగా,అందులో 16 మంది ఉద్యోగాన్ని సాధించారు. ఈ మేరకు బుధవారం నాడు ఉద్యోగం సాధించిన వారిని అభినందిస్తూ శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లు అందజేసే కార్యక్రమాన్ని బుధవారం నాడు స్థానిక సిస్టమ్ డిగ్రీ కళాశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో యువత కేవలం విద్య తోనే కాకుండా నైపుణ్యాలతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. యువత తమలోని ప్రతిభను గుర్తించి , అవసరమైన నైపుణ్యాలను పెంపొందించుకుంటెనే ఉపాధి అవకాశాలు విస్తృతంగా లభిస్తాయన్నారు. ఈ సందర్భంగా మడ్డి లావణ్య మాట్లాడు తూ శిక్షణా కార్యక్రమాల ద్వారా ఆత్మ విశ్వాసం పెరిగి , ఉద్యో గ సాధనకు సరైన దారి ఏర్పడుతుందన్నారు. ముఖ్యంగా గ్రామీణ యువతకు ఇటువంటి అవకాశాలు ఎంతో ఉపయో గపడతాయని , భవిష్యత్ లో మరెన్నో శిక్షణా కార్యక్రమాలు ఆడపిల్ల సేవా సొసైటీ తరుపున నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు బాడాన శేషగిరి, దందా మురలే ,కాలేపు శ్రీనివాస రావు ,కాలేజీ కరస్పాండెంట్ మొదలవలసమోహన్‌రావు,అనకాపల్లివాణి,యువకులుపాల్గొన్నారు

# అంతర్జాతీయ స్థాయిలో రాణించాలి

- మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ రామలింగారెడ్డి

**ఆళ్లగడ్డ ప్రజా జ్యోతి న్యూస్ జనవరి 7 :** ఆళ్లగడ్డ వివిధ రంగాలలో కళళా లో భారతదేశంలోనే ఒక ఉన్నతమైన స్థానాన్ని సంపాదించుకున్నది. క్రీడారంగంలో లోటు పాట్లు కనిపించేది ఆర్ ఆర్ అకాడమీ స్థాపించిన తర్వాత క్రికెట్ హ్యాండ్ బాల్ ఫుట్బాల్ ,రెజ్లింగ్ క్రీడలలో జిల్లా, రాష్ట్ర,జాతీయ ఆటలలో ఆళ్లగడ్డ నుండి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. దీనికి ప్రధాన కారణం కోచ్ డిపి సుబ్బరాయుడు గతంలో డి పి సుబ్బరాయుడు 1996 నుండి 2003 సంవత్సరం వరకు అథ్లెటిక్స్, ఖో ఖో, క్రికెట్,హ్యాండ్ బాల్, ఆళ్లగడ్డ నుండి రాష్ట్రస్థాయి సబ్ - జూనియర్,, జూనియర్, సీనియర్, స్కూల్ గేమ్స్ క్రీడా పోటీలలో దాదాపుగా 15 సార్లు రాష్ట్ర స్థాయి పోటీలలో 2 సార్లు జాతీయ స్థాయి పోటీలలో ఆడడం జరిగినది, సరైనటువంటి శిక్షణ సరైనటువంటి గురువులు లేనందువలన ఉన్నత స్థాయిని అందుకోలేకపోయాడు.



దాని నుండి గుణపాఠం నేర్చుకున్న కోచ్ సుబ్బరాయుడు తనలాంటి క్రీడాకారులకు ముందుకు తీసుకువెళ్లాలని సంకల్పంతో ( స్పోర్ట్స్ అథరిటీ ఆఫ్ ఇండియా) బాంబే లో శిక్షణ పొంది క్రీడాకారులకు శిక్షణ ఇవ్వాలనుకున్నాడు తన కుమారుడు డి ఎస్ ఎన్ విశ్వనాథ్ ( బోల్ట్) ను 1 వ తరగతి నుండి క్రీడలలో మెలకువలు నేర్పించాడు. 2023 నుండి2026 ఇప్పటివరకు 6 సార్లు రాష్ట్ర స్థాయి పోటీలలో మూడు సార్లు జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనే విధంగా డి ఎస్ ఎన్ విశ్వనాథ్ ను తీర్చిదిద్దాడు ప్రస్తుతము జనవరి 11,12,13,14 తేదీలలో ఢిల్లీలో జరిగే ఎటువంటి 47 వ జూనియర్ నేషనల్ గేమ్స్ లో ఆడబోతున్నాడు . తన కొడుకుతో పాటు సమానంగా ఆళ్లగడ్డలో ఎంతోమంది క్రీడాకారులను శిక్షణ ఇస్తూ రాష్ట్రస్థాయి జాతీయ స్థాయి పోటీలలో కూడా పథకాలు సాధించారు,, నిరంతర సాధనతో ఇంకా ఆళ్లగడ్డ నుండి అంతర్జాతీయ స్థాయి పోటీలలో ఆళ్లగడ్డ క్రీడాకారులు పాల్గొనాలని క్రీడాకారులకు తన నుండి సహాయ సహకారాలు అందిస్తామని మున్సిపల్ కమిషనర్ డాక్టర్ రామలింగారెడ్డి తెలియజేయడం జరిగింది.

# గుండాల తండా గ్రామంలో సిసి రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

**గుంతకల్లు జనవరి 7 (ప్రజా జ్యోతి):** మండలంలోని గుండాల తాండ గ్రామంలో కోటి 32 లక్షల రూపాయలతో నిర్మాణం పూర్తి చేసుకున్న సిసి రోడ్డు ప్రారంభించి, శిలాఫల కాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు గుంతకల్లు మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామి,గుమ్మనూరు శ్రీనివాసులు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాండ గ్రామంలో ఎస్టీలుగా జన్మించ డం ఒక వరం లాంటిది.ఈ కాలంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వా లు అమలు చేసే ఏ పథకంలో నైనా అందరికంటే ముందుగా ఎస్టీలకు ప్రాధాన్యత ఇస్తున్నా రని అందులో భాగంగా మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గుండాల తండా గ్రామానికి కోటి 32 లక్షల రూపాయలతో సీసీ రోడ్లను నిర్మించారు. మరో మూడు కోట్ల రూపాయల అభివృద్ధి పనులు జరగవలసి ఉన్నాయి.అలాగే సూర్య పథకం ద్వారా ఎస్టీలకు అధిక సబ్సిడీ రాయితీ ప్రభుత్వం కల్పిస్తుంది. గ్రామాల్లోని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని కరెంటు బిల్లుల భారం నుండి ఆర్థికంగా లబ్ధి పొందవచ్చు. మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం సూపర్ సిక్స్ సూపర్ హిట్ పథకాలను దిగ్విజయం గా అమలు చేస్తున్నారు, వృద్ధులకు వితంతువులకు 4000 రూపాయలు, వికలాం గులకు 6000, మంచానికి పరిమితమైన వారికి 15000 పింఛన్ రూపంలో అందిస్తున్నా రు.దీపం టు పథకం కింద సంవత్సరానికి మూడు ఉచిత సిలిండర్లు మరియు మహిళల కు రాష్ట్రంలో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించారు. రైతులకు పెట్టుబడి సహాయం గా సంవత్సరానికి 20,000 ఇస్తామన్న మాట ప్రకారం ఇప్పటికే రెండు విడుదల 14 వేల రూపాయలు అందించడం జరిగింది.మూడో విడత వచ్చే ఫిబ్రవరి నాటికి రైతుల ఖాతా లోకి నేరుగ జమవుతాయి. మన పిల్లల భవిష్యత్తు కోసం 6000 మందికి కానిస్టేబుల్ ఉద్యోగాలు, 16,000 మందికి టీచర్ పోస్టులు అందించింది మన మంచి ప్రభుత్వం. నిరుద్యోగులను ఉద్యోగ కల్ప నలో భాగంగా ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ అహర్ని శలు శ్రమించి పెట్టుబడులు కంపెనీలు తీసుకువస్తున్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గ్రామ అభివృద్ధిలో భాగంగా మినీ గోకులం షెడ్లు, సిసి రోడ్లు, సీసీ డ్రైనేజీలు ప్రతి పల్లెకు కేటాయించి సర్పంచుల పదవికి గౌరవం తీసుకొస్తు న్నారు. ఇలాంటి మంచి ప్రభుత్వం మంచి ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు మళ్లీ మళ్లీ అధికారంఅబశ్రీశ్రీలోకి రావాలని మీ అందరి సహకారం ఉండాలని మనస్ఫూర్తిగా మన మంచి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని మిమ్మల్ని కోరుకుంటున్నాను అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రామన్న చౌదరి,డి ఎల్ డి ఓ విజయ లక్ష్మ, సర్పంచ్, ఫీల్డ్ అసిస్టెంట్ ప్రకాష్ నాయక్, గ్రామ నాయకులు పాల్గొన్నారు.



# 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించిన జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు.

**జనవరి 7 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):** బుధవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లు గురించి సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ పరిసరాలను అత్యంత పరిశుభ్రంగా ఉంచాలన్నారు. పెరేడ్ గ్రౌండ్స్ భద్రత కు ప్రాధాన్యమిచ్చి పోలీస్ శాఖ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షమ కార్యక్రమాలను తెలిపే శకటాలను అందంగా , విజ్ఞానదాయకంగా తయారుచేసి ప్రదర్శించాలన్నారు. అలాగే వేడుకలకు హాజరయ్యే ప్రముఖులకు అల్పాహారం, ఇతర అవసరాలను గుర్తించి అందించాలన్నారు. పోలీస్, సాయుధ దళాలు, ఎన్ సి సి సంయుక్తంగా కృషి చేసి కవాతు ప్రదర్శనలివ్వాలని కోరారు. అదేవిధంగా విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ అధికారులకు సూచించారు. సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకునే విధంగా నిర్వహించేందు కు విద్యార్థులకు తగిన తర్ఫీదునివ్వాలన్నారు. ఉద్యోగులకు అందించే మెరిట్ సర్టిఫిట్లకు తగు ప్రతిపాదనలను నిర్ణీత సమయంలోగా పంపాల న్నా రు. ఈ సమావే శంలో డిఆర్ ఓ విజయ్ కుమార్,జడ్పీ సీఈ వో శ్రీధర్ రెడ్డి, డిఇవో ఆర్. బాలాజీ రావు, డి ఆర్ డి ఏ, డ్వామా, ఐసిడిఎస్ పీడీలు నాగరాజ కుమారి, గంగా భ వాని,హేనాసుజన్,డిసిఓ గుర ప్ప, జిల్లా హార్టికల్చర్ అధి కారి సుబ్బారెడ్డి, ఐ అండ్ పిఆ ర్ డి డి వేణుగోపాల్ రెడ్డి, పశు సం వర్ధక శాఖ అధికారి రమేష్ నాయక్,సమగ్రశిక్షఎపిసి వెంక టసుబ్బయ్య,నెల్లూరుఆర్డీవో అ నూషతదితరులు పాల్గొన్నారు.



# సూర్యలంకను అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా అడుగులు

## 97 కోట్లతో అభివృద్ధి పనులు ఉ సెప్టెంబర్ లోపు పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్

**బాపట్ల జనవరి 7 ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి :** సూర్యలంక బీచ్‌ను ప్రపంచ స్థాయి పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో చేపట్టిన పనులు వేగవంతం కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ స్పష్టం చేశారు. బుధవారం సూర్యలంక బీచ్‌లో కొనసాగుతున్న అభివృద్ధి పనులను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు.స్వదేశీ దర్శన్ 2.0 పథకం కింద రూ.97 కోట్ల వ్యయంతో ఆంధ్ర ప్రదేశ్ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన పనుల పురోగతిపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. అనుభూతి కేంద్రాలు (ఎక్స్‌పీరియన్స్ సెంటర్స్) ప్రారంభం కాకపోవడానికి గల కారణాలను అడిగి తెలుసుకుని, డిజైన్ పూర్తి, పనుల ప్రారంభంపై స్పష్టమైన టైమ్‌లైన్ ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.బీచ్ అభివృద్ధి కోసం కేటాయిం చిన స్థలాలను మ్యాప్‌ల ద్వారా పరిశీలించిన కలెక్టర్, ఆటం కాలు తొలగించినప్పటికీ పనుల్లో జాప్యం జరుగుతున్న అం శంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. నిర్మాణాలు ఒకదాని వెంట ఒకటి సాగాలని, నాణ్యతలో ఎక్కడా రాజీ పడవద్దని కాంట్రా క్టర్లకు సూచించారు.హరిత రి సార్ట్ ప్రాంగణంలో నిర్మాణం లో ఉన్న పర్యాటక సమాచార కేంద్రం, పరిపాలన భవన పనులను పరిశీలించిన కలెక టర్, సెప్టెంబర్ నెలాఖరులోపు అన్ని పనులు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. పనుల పురోగ తిపై వారం వారం నివేదికలు సమర్పించాలని పర్యాటక శా ఖ అధికారులను ఆదేశించా రు. బీచ్ వద్ద రోజువారీ పర్య వేక్షణ కోసం విఆర్ఓ, విలేజ్ అసిస్టెంట్లను నియమించాలని బాపట్ల ఆర్డీఓకు సూచించారు.ఫిష్ ఆంధ్ర షాపుల తొలగిం పులపై షాపుదారుల సమస్యలను కలెక్టర్ పరిశీలించి, నిర్వా హకులకు అన్యాయం జరగకుండా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. అలాగే ఓడరేవు ప్రాంతంలోని గిరిజన కాలనీని సందర్శించి వారి జీవన పరిస్థితులు, ఉపాధి అంశా లను తెలుసుకున్నారు. పర్యాటక అభివృద్ధితో ఈ ప్రాంతంలో అందరికీ ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన తెలిపారు.ఓడరేవు పరిసరాల్లోని 20 గిరిజన కుటుంబాలకు ప్రత్యామ్నాయ నివాసంగా ఆదర్శనగర్ జగనన్న లేఅవుట్‌లో కేటాయించిన స్థలాన్ని మ్యాప్ ద్వారా పరిశీలించి, సంబంధిత అధికారులతో వివరాలు చర్చించారు.ఈ పరిశీలనలో జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, ఆర్డీఓ పి. గ్లోరియా, తహసిల్దార్ సలీమా, టూరిజం కార్పొరేషన్ అధికారులు, ఎంపీడీవో, సర్వేయర్ తదితరులు పాల్గొన్నారు.








# ఘనంగా డిప్యూటీ కలెక్టర్ వాకా శ్రీనివాసులు రెడ్డి గారి జన్మదినోత్సవం

**గుంతకల్లు జనవరి 7 (ప్రజా జ్యోతి):** పట్టణంలో బుధవారం ఆంధ్ర ప్రదేశ్ అసెంబ్లీ నందు డిప్యూటీ కలెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న వాకా శ్రీనివాసు లు రెడ్డి జన్మ దినోత్సవం సందర్భంగా గుంతకల్ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ నందు రోగులకు పండ్లు.బ్రెడ్లు, యాచకులకు పలుచోట్ల ఫుడ్ ప్యాకెట్లు జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి హరి ప్రసాద్ యాదవ్, డాక్టర్ ప్రభాకర్, సుధాకర్, నీలకంఠ,శంకర్, పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి హరి ప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ 2023 సంవత్సరం నవంబర్ నెల లో గుంతకల్ ఆర్డీవో గా బాధ్యత లు తీసుకున్న వాకా శ్రీనివాస రెడ్డి 2024 సంవత్సరం అక్టోబర్ నెల లో ఆయన డిప్యూటీ కలెక్టర్ గా పదోన్నతి పొంది బదిలీ వెళ్లడం జరిగింద ని ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో డిప్యూటీ కలెక్టర్ గా విధులు నిర్వహిస్తున్నారని గతంలో గుంతకల్లు ఆర్డీవో గా 11 నెలలు ఆయన నిర్వహిం చిన విధులు అమోఘమని 2024 సార్వత్రిక ఎన్నికలు సజావుగా సాఫీగా ప్రశాంతంగా జరగడానికి కీలక పాత్ర పోషించారని.అలాగే అంతర్జా తీయ ప్రమాణాలకు అనుగు ణంగా అన్ని రకాల సౌకర్యాల లో గుంతకల్లు ఆర్డీవో కార్యాల యం కలిగి ఉండడం వల్ల రాష్ట్రంలోనే మొట్టమొదటి ఐఎస్ఓ గుర్తింపు పొందడం లో ఆయన పాత్ర మరవరా నిదని. అలాగే జిల్లాలోనే అత్య ధికంగా గుంతకల్ రెవిన్యూ డివిజన్ పరిధిలో 601 ఇండ యన్ రెడ్ క్రాస్ సభ్యత్వాలు నమోదు కృషి చేశారని నీతి నిజాయితీ గలిగిన అధికారిగా అనేకమం ది ఉన్నత అధికా రులు అనధికారులు చేతుల మీదుగా ప్రశంసల పొందిన ఆయన నేటి సమాజానికి ఆదర్శమని పేర్కొన్నారు.



# నేడు టిడిపి కార్యాలయంలో ప్రజా దర్బార్



**జనవరి 7 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** స్థానిక నెహ్రూ రోడ్డు లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి తెలిపారు. గురువారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు తమ క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు నియోజకవర్గ ప్రజల నుండి వినతులను నేరుగా స్వీకరిస్తారని, కావున ప్రజలు తమ సమస్యలను, విజ్ఞప్తులను ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డికి నేరుగా తెలపడానికి ఇది ఒక మంచి అవకాశం అని వివరించారు. ప్రొద్దుటూరు నియోజకవర్గ ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కాగా ప్రజా దర్బార్ నందు ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డిని స్వయంగా కలవడానికి వచ్చే ప్రజలు వారి ఆధార్ కార్డును మరియు రేషన్ కార్డును తీసుకొని రావాలని సూచించారు.

# ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు



**గుంతకల్లు జనవరి 7 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని 11వార్డు 10 వ సచివాలయం దగ్గర విద్యుత్ లో వోల్టేజ్ సమస్య ఉందని 11వ వార్డు టిడిపి ఇంచార్జ్ పరశురాం సమస్యను ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు వారి సోదరులు గుంతకల్లు టిడిపి మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణ స్వామి తెలియజే యడంతో వారుఅబశ్రీశ్రీ సానుకూలం గా స్పందించి సమస్యను విద్యు త్ అధికారులతో మాట్లాడి విద్యుత్ ట్రాన్స్ఫా ర్మ ర్ ఏర్పాటు చేయాలని సూచించడంతో విద్యుత్ అధికారులు బుధవారం 11వ వార్డులో 10వ సచివాలయం వద్ద విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వార్డు ప్రజలు, వార్డు ఇన్చార్జి పరశురాం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కు వారి సోదరులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారి ఏ డి ఈ నాగేంద్ర,లైన్ ఇంచార్జ్ రాందాస్, వార్డు ఇంచార్జ్ పరశురాం, టిడిపి కార్యకర్తలు, బూత్ కన్వీనర్ హేమంత్ పాల్గొనడం జరిగింది.

# సీఎం చంద్రబాబుకు ఘన స్వాగతం పలికిన కొవ్వాసు జగదీశ్వరీ.

## ఎస్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు విజయ్ నాయక్..





**జనవరి..7(ప్రజాజ్యోతి / పోలవరం ప్రతినిధి) :** ఏలూరు జిల్లా పోలవరం ప్రాజెక్టు సందర్శనకు బుధవారం విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను ప్రాజక్ట్ హెలిప్యాడ్ వద్ద రాష్ట్ర స్పోర్ట్స్ అథరిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరీ, ఎస్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు విజయ్ నాయక్ మర్యాదపూర్వకంగా కలిసి ఘన స్వాగతం పలికా రు..రాష్ట్రంలో ఉన్న క్రీడాకారులకు , క్రీడల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అందిస్తు న్న సహకారానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరీ కృతజ్ఞతలు తెలిపారు.


# ఆచంట ఏఎంసి ఎక్స్ అఫీషియో మెంబర్గా శ్రీనివాసరావు


## ఎమ్మెల్యే పితాని సత్యనారాయణకు ప్రత్యేక కృతజ్ఞతలు

## బీసీలు, తూర్పుకాపుల పక్షపాతి, అభివృద్ధి ప్రదాత పితాని

## తూర్పుకాపులకు గుర్తింపునిచ్చిన ఎమ్మెల్యే పితాని సత్యనారాయణకు ఆశాంతం రుణపడి ఉంటాం


## నామినేటెడ్ పదవుల నియామకం పై సమన్యాయం చూపిన ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ





**పోడూరు, ( ప్రజా జ్యోతి ), జనవరి- 7 :** ఆచంట ఏఎంసీ ఎక్స్ అఫీషియల్ మెంబర్గా ఊడి గా శ్రీనివాసరావు గురువారం ప్రమాణ స్వీకారం చేయను న్నా రు. ఈ సందర్భంగా ఊడిగ శ్రీని వాసరావు మాట్లాడుతూ మాజీ మంత్రి, టిడిపి రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యుడు, ఏపీ శాసనసభ హక్కుల పరిరక్షణ కమిటీ చైర్మ న్, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ తూర్పు కాపులంతా కడవరకు రుణపడి ఉంటామని స్పష్టం చేశారు. ఆయన టిడిపికి వెన్నెముక అయిన బీసీలకు అధిక ప్రాధాన్యత కల్పించి బీసీల పక్షపాతిగా, సంక్షమానికి అభివృద్ధికి కృషిచేసి అభివృద్ధి ప్రదాతగా పేరుందరన్నారు. కవిటం చరిత్రలో సొసైటీ అధ్యక్షులుగా బీసీలకు పదవులు ఇచ్చిందే లేదని ఈ ప్రభుత్వం ఏ నియోజకవర్గ ప్రజాప్రతినిధి చేయని సాహసాన్ని ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ చేయడం అభినందనీయమన్నారు. మరో ముందడుగు వేసి ఆచంట నియోజకవర్గం లోని రెండు వేలకు పైబడి లేని తూర్పు కాపులకు ఏం సి పాలకవర్గంలో ఎక్స్ అఫీషియో మెంబర్గా చోటు కల్పించడం, తూర్పు కాపులకు గుర్తింపు ఇచ్చినందుకు తూర్పు కాపులంతా రుణపడి ఉంటామని, ఆయన పదవులు కల్పించడంలో శుభ పరిణామం ప్రశంసించారు. ఆయన అనేకమైన ఉన్నత పదవులు అధిరోహించి ఆయురారోగ్యాలతో నియోజకవర్గ అభివృద్ధి స్ఫూర్తి ప్రదాతగా నిలిచిపోతారన్నారు.

## జనసముద్రం క్యాలెండర్ ను ఆవిష్కరించిన యస్ ఐ శోభ మార్కెట్ చైర్మన్ షఫీ నాయక్



**లక్కిరెడ్డిపల్లి ,జనవరి 7 ప్రజా జ్యోతి :** లక్కిరెడ్డిపల్లి మండల పరిధిలో ఉన్నటువంటి పోలీస్ స్టేషన్ నందు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శోభ, లక్కిరెడ్డిపల్లె వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్ యమ్ డి షఫీ నాయక్ జన సముద్రం నూతన క్యాలెండర్ను ఆవిష్కరించారు ఎస్ఐ శోభ మాట్లాడుతూ పత్రికల అనేటటువంటివి ప్రజలకు, అధికారులకు వ్యవస్థలకు, మధ్య వారదులుగాను ప్రజలను చైతన్యపరిచే వ్యవస్థలుగా పనిచేస్తాయని తెలిపారు ప్రజలకు ఉపయోగకరమైనటువంటి, భద్రతా నియమాల గురించి, నేరాలు, శిక్షణ గురించి కూడా పత్రికలో తెలియజేయాలని సూచించారు ఈ కార్యక్రమంలోటీడీపీ రాష్ట్ర ముదిరాజ్ అధికార కమిటీ సభ్యుడు లక్కిరెడ్డిపల్లె చౌక దుకాణ సంఘం అధ్యక్షుడు మండల రామాంజనేయులు, కావలి ఆంజనేయులు, తెలుగు యువత అధ్యక్షుడు కొలిమి పకీరయ్య, జనసముద్రం రిపోర్టర్ గంట వెంకట కృష్ణ, సంజీవరాజు, రామ్మోహన్ రాజు, మహమ్మద్, రిజ్వాన్, తదితరులు పాల్గొన్నారు


## అన్నమయ్య జిల్లా సెక్టోరియల్ ఎస్ ఎస్ ఏ నియామక విధానం పై విచారణ జరిపించాలి ఏఐఎస్ఎ

ఏ పి సిమేడం గారికి వినతి పత్రం అందజేసిన ఏఐఎస్ఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల లవకుమార్



**అన్నమయ్య జిల్లా జనవరి 7 ప్రజా జ్యోతి :** అన్నమయ్య జిల్లా జి సి డి ఓ (జి సి డి ఓ) గా బాధ్యతలు నిర్వహిస్తున్న శ్రీమతి సుమతి (60) గారు (ఎస్ జి టి)గాపనిచేస్తూ ఉన్నారు. 55 సంవత్సరాల వరకు ఎలిజిబుల్ ఉంటే 60 సంవత్సరాలు ఉన్న సుమతి గారినీ రూల్స్ విరుద్ధం గా డీఈవో సుబ్రహ్మణ్యం గారు రూల్స్ ను తుంగలో తొక్కి ఇక్కడ ఉన్న కలెక్టర్ గారిని కూడా తప్పు దోవ పట్టించిన ఘనత అన్నమయ్య డీఈవో సుబ్రహ్మణ్యం గారిది అన్నారు. ప్రభుత్వ నిబంధనలను అతిక్రమిస్తూ, పిఎస్ జి అసాదుల్లా భాషా ఎస్ ఏ (గూ) జెడ్పి జిహెచ్ ఉర్దూ కంద్రిగ, గుర్రం కొండ మండలం ఏ ఏ యం ఓ ఉర్దూ బదిలీ,ఒక ఎఫ్ ఎస్ టి సి నుండి మరొక ఎఫ్ ఎస్ టి సి కి బదిలీ చేయడం విరుద్ధం అన్నారు. అంతే కాకుండా డిప్యూటేషన్ పద్ధతిలో ఆర్డర్ లు ఇచ్చారన్నారు. యండిఎం విభాగం లో భార్యాభర్తలు అన్యాయం గా నియమింప బడ్డారు. జిల్లా కలెక్టర్, రాష్ట్రస్థాయి అధికారులను తప్పుదారి పట్టిస్తూ నియామకం నిర్వహించడం జరిగింది. వారి నియామకం నిర్వహించినప్పటి నుండి విద్యార్థి సంఘం గా అనేకసార్లు జిల్లా కలెక్టర్ గారి దృష్టికి తీసుకు వెళ్ళి మాట్లాడడం జరిగిందన్నారు. అప్పుడు ఏపీసీగా ఉన్న సుబ్రహ్మణ్యం గారు విచారణ చేయకుండా రిపోర్ట్స్ ను కూడా తారుమారు చేయడం జరిగిందన్నారు. ఆర్జెడి కార్యాలయం వారికి కూడా కంప్లైంట్ ఇవ్వడం జరిగింది. వారికి కూడా తప్పుడు సమాచారం ఇస్తూ వచ్చారన్నారు. కావున ప్రస్తుత ఏపీసి గారు అయిన తమరు గారు స్పందించి నిజానిజాల పైన విచారణ చేసి వారి నియామకాలని రద్దు చేయాలని ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ గా కోరుతున్నాము.

## ఎంపీపీగా వనిపెంట హాయిమావతి ప్రమాణస్వీకారం కార్యక్రమంలో పాల్గొన్న మట్ల లక్ష్మయ్య...!



**ఉదయగిరి జనవరి 7 (ప్రజా జ్యోతి న్యూస్) :** వింజమూరు మండలం ఎంపీపీగా ఏకగ్రీవంగా ఎన్నికైన వనికంట హైమావతి ప్రమాణస్వీకారం మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో బుధవారం అటహాసంగా జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ కు భారీ ఎత్తున బాణాసంచాలు కాలుస్తూ పూలను వెదజలుతూ బ్యాండ్ మేళంతో స్వాగతం పలికారు అనంతరం ఎంపీపీ హైమావతి ఆమె భర్త వనిపెంట సుబ్బారెడ్డి ఎంపీటీసీ సభ్యులు మరియు కుటుంబ సభ్యులు పుష్పగుచ్ఛం అందజేసి ఆయనకు ఘన స్వాగతం పలికారు అనంతరం ఎంపీడీవో శ్రీనివాసులు రెడ్డి ఎంపీపీ హైమావతి చేత ప్రమాణ స్వీకారం చేయించారు అనంతరం ఎంపీపీ స్థానంలో వనిపెంట హైమావతి ఆశీనులై ఎమ్మెల్యే కాకలు సురేష్ ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన మట్ల లక్ష్మయ్య ఎంపీపీ వనిపెంట హాయ్మావతికి శుభాకాంక్షలు చెప్పి శాలువా కప్పి పుష్పగుచ్ఛలతో ఆమెను ఘనంగా సన్మానించారు.

# వాడవాడల రెడ్ క్రాస్ సేవల వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించిన జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల



**జనవరి 7 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి శ్రీ పొట్టి శ్రీ రాములు జిల్లా శాఖ నందు తేదీ 07-01-2026 న రెడ్ క్రాస్ వ్యవస్థాపకులు శ్రీ జీన్ హెన్రి డ్యూనాంట్ గారి విగ్రహ ఆవిష్కరణ నెల్లూరు జిల్లా కలెక్టర్ మరియు ప్రెసిడెంట్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి శ్రీ హిమాన్షు శుక్లా ఐఎఎస్ గారిచే ప్రారంబించబడినది. ఈ సందర్భంగా విగ్రహ దాత అయినటువంటి శ్రీ కలికి శ్రీహరి రెడ్డి కోఆర్డినేటర్ రెడ్ క్రాస్ క్యాన్సర్ హాస్పిటల్ వారిని కలెక్టర్ గారు ప్రత్యేకంగా ప్రశంసించారు. అనంతరం రెడ్ క్రాస్ రక్త నిధి కేంద్రం లో జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవ కార్యక్రమ వేడుకలు (డా. జీ+ జోలీ గారి జన్మదినం) ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా కలెక్టర్ మరియు ప్రెసిడెంట్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి శ్రీ హిమాన్షు శుక్లా ఐఎఎస్ గారు విచ్చేసి అత్యధిక సార్లు రక్త దానం చేయించిన రక్త ప్రేపరకులకు 135 మందికి (మోటివేటర్స్) జ్ఞాపికలు మరియు ప్రశంసా పత్రాలను అందచేయడం జరిగింది.ముందుగా కలెక్టర్ శ్రీ హిమాన్షు శుక్లా IAS గారు, చైర్మన్ శ్రీ వాకాటి విజయ కుమార్ రెడ్డి, వైస్ ఛైర్మన్ శ్రీ చమర్తి జనార్ధన్ రాజు, కోశాధికారి శ్రీ సురేష్ కుమార్ జైన్ రాష్ట్ర మేనేజింగ్ కమిటీ సభ్యులు శ్రీ డి. రవి ప్రకాష్ రక్త నిధి కో ఆర్డినేటర్ మరియు మేనజింగ్ కమిటీ మెంబర్ శ్రీ బయ్యా ప్రసాద్ మేనేజింగ్ కమిటీ సభ్యులు శ్రీ కలికి శ్రీహరి రెడ్డి, శ్రీ యడవలి సురేష్, శ్రీ గుణపాటి ప్రసాద్ రెడ్డి, శ్రీ యాలమూరి రంగయ్య నాయుడు మరియు శ్రీ దాసరి రాజేంద్ర ప్రసాద్ తో కలిసి జీన్ హెన్రి డ్యూనాంట్ మరియు డాక్టర్ డా. జీ+ జోలీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నెల్లూరు రెడ్ క్రాస్ నిర్వహిస్తున్న క్యాన్సర్ హాస్పిటల్, తలసేమియా, రక్తనిధి మరియు వివిధ రకాల ప్రాజెక్టుల ద్వారా చేస్తున్న సేవలను గురించి తెలుసుకుని రెడ్ క్రాస్ ఛైర్మన్ ను అభినందించారు. అనంతరం ఛైర్మన్ శ్రీ వాకటి విజయ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రక్త నిధికి రాష్ట్ర స్థాయిలో ఒక విశిష్ట స్థానం వుందని, నెల్లూరు జిల్లాలో ఎటువంటి విపత్తులు ఎదురైన మేము వున్నామని ధైర్యాన్ని కలిగించి వారికి ఆపన్న హస్తమును అందిస్తున్నారని ఇంతమంది రక్త ప్రేరపకులకు (మోటివేటర్స్) రెడ్ క్రాస్ లో చూడడం ఆనందాన్ని కలిగిస్తుందని తెలియచేసారు. అనంతరం శ్రీ బయ్యా ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే నెల్లూరు రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ కి గుర్తింపు రావడం చాలా ఆనందంగా ఉంది అని మరియు రాష్ట్రములో రక్త నిల్వలు కొరత వలన ఇంకా అనేక మందికి రక్తము అవసరం ఉన్నందున యువత రక్త దానం చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలకు మరింతగా మెరుగైన సేవలు చేసేందుకు జిల్లా వ్యాప్తంగా వాడ వాడల రెడ్ క్రాస్ సేవలు (రక్త గ్రూప్ నిర్ధారణ పరీక్షలు) అనే కార్యక్రమమును ఉచితంగా రెడ్ క్రాస్ ద్వారా పరీక్షలు చేస్తామని కలెక్టర్ గారి సమక్షంలో తెలియచేసారు. వాడవాడల రెడ్ క్రాస్ సేవల వాహనాన్ని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా జెండా ఊపి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ మాజీ ఛైర్మన్ డా. ఎ. వి. సుబ్రమణ్యం, శ్రీ యండి. జూబేర్ మాజీ కన్వీనర్ క్యాన్సర్ హాస్పిటల్, రెడ్ క్రాస్ సెక్రటరీ శ్రీ పి. మస్తానయ్య మరియు జీవితకాల సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## విలేకరులమధ్య వైషమ్యాలను సృష్టించకండి

-బిఎస్పీఅధ్యక్షులు, సీనియర్ జర్నలిస్ట్ బ్రహ్మయ్య

**పోరుమామిళ్ల,(ప్రజా జ్యోతి ప్రతినిధి) జనవరి 07:** గ్రామీణ స్థాయి నుండి మండల స్థాయి వరకు చిన్న చిన్న సమస్యలను సైతం ప్రజల దృష్టికి, అధికారుల దృష్టికి తీసుకువస్తూ నిత్యం ప్రజల్లో వుండే చిన్న పత్రికలను,పిడిఎఫ్ పత్రికలను, యుట్యూబ్ వార్త చానల్ విలేకరుల మనోభావాలను దెబ్బతీస్తున్నారు. వార్తల సమాచారన్ని ప్రజలకు చేరావేయాలన్న విషయాన్ని ప్రక్కన పెట్టి, ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా మెలగాల్సిన విషయాన్ని మరచి నా ఛానల్ ఇంత పెద్దది, అంత పెద్దది, వాడు పిడిఎఫ్, వీడు యూట్యూబ్ ఛానల్, వాడికి అక్రిడేషన్ లేదు, అని కుంచితపు స్వభావాన్ని ప్రదర్శిం చుకుంటూస్వార్థ ప్రయోజనాలు అందుకుంటూ, కొనుక్కొన్న అక్రిడేషన్లు చూపించుకుంటూ తోటి విలేఖరుల మనోభావాలు దెబ్బతీస్తూ మనుగడ కోసం విచ్చల విడిగా ప్రవర్తిస్తున్న స్వార్థపూరిత జర్నలిస్టుల వైఖరికి వ్యతిరేకంగా బద్వేల్ నియోజకవర్గ బహుజన సమాజ్ పార్టీ (బిఎస్పి) అధ్యక్షుడు, సీనియర్ జర్నలిస్ట్ చందులూరి బ్రహ్మయ్య ధర్నాకు పిలుపు నిచ్చారు. చిన్న పత్రికలు, పిడిఎఫ్ పత్రికలు, యూట్యూబ్ చానళ్ళ విలేఖరులు కదలివచ్చి మద్దతు తెలిపి ఈనెల 11న పోరుమామిళ్ల పట్టణం లోని గాంధీ బొమ్మ నుండి అంబేద్కర్ సర్కిల్ వరకూ నిర్వహించే ర్యాలీలో పాల్గొనాలని, అంబేద్కర్ సర్కిల్ వద్ద జరిగే ధర్నాకు మద్దతు పలకాలని సీనియర్ జర్నలిస్ట్ బ్రహ్మయ్య పిలుపునిచ్చారు. కొందరు విలేకరులు పోరుమామిళ్ల ప్రెస్ ను రెండు వర్గాలుగా చీల్చి వివక్షతను, విద్వేషాన్ని రెచ్చగొడుతున్న వైనాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాజకీయ వార్తలు, సమావేశాలు, ప్రభుత్వ కార్యక్రమాలు, ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు నిత్యం ప్రజలకు చేరవేస్తున్న చిన్న పత్రిక లు,యూట్యూబ్, పిడిఎఫ్ లను అణచిపెట్టాలని చూస్తున్నారని ఇది దుర్మార్గపు ఆలోచన అని అన్నారు. ఎంతో పెద్ద సమస్యను కేవలం ట్రోలింగ్ తో సరిపెట్టుకొనే పెద్ద ఛానెల్ల విలేకరులు కేవలం అక్రిడేషన్ ను అడ్డుపెట్టుకొని మనుగడ సాగించడం సిగ్గుచేటు అన్నారు. మీ ప్రతిభతో విద్వేషాలతో రెచ్చగొట్టడం, విలేకరుల మధ్య చిచ్చు పెట్టడం కాదు ఎప్పటి కప్పుడు ప్రజలకు సమాచారాన్ని చేరవేసి సమాజానికి ఉపయోగకరంగా వుండాలని హితవు పలికారు బ్రహ్మయ్య.

# ఔటర్ రింగ్ రోడ్ ఏర్పాటుకు తగు చర్యలు తీసుకోవాలని

**లేబురు-బిట్-2 నుండి ప్రారంభమై రాజుపాలెం జంక్షన్ వరకు సుమారు 83.64 కి.మీ. మేర నిర్మించ తలపట్టిన ఔటర్ రింగ్ రోడ్ నిర్మాణంలో నేషనల్ హై వేస్(జాతీయ రహ దారులు), ట్రాఫిక్ పోలిస్, రోడ్లు భవనాలు, ఇరిగేషన్ మరియు సంబంధిత శాఖలు సమన్వయంతో కూలకుషంగా చర్చించుకొని ఔటర్ రింగ్ రోడ్ ఏర్పాటుకు తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా సూచించారు.**



**జనవరి 7 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):** స్థానిక కలెక్టరేట్ ప్రాంగణములోని తిక్కన భవనములో ఔటర్ రింగ్ రోడ్ ఏర్పాటుపై తగు సూచనలు, సలహాలు కై ప్రాధమిక తొలి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ హిమాన్షు శుక్లా మాట్లాడుతూ నాలుగు నియోజిక వర్గాలులో కోవూరు నియోజిక వర్గములో 41.44 కి,మీం సర్వేపల్లి నియోజిక వర్గములో 20.94 కి.మీ., నెల్లూరు రూరల్ నియోజిక వర్గములో 19.64 కి.మీ., మరియు ఆత్మకూరు నియోజికవర్గములో 1.02 కి.మీ వెరసి 83.64 కి.మీ మేర సుమారు 1930 కోట్ల రూపాయలతో ప్రతిపాదించడం జరిగిందని అన్నారు. రాబోయే రోజులు, భవిష్యత్ ను దృష్టిలో ఉంచుకొని ట్రాఫిక్ నియంత్రణ, వంటి అంశములపై సంబంధిత శాఖల వారు ఒకరి కొకరు చర్చించి తుది నివేదిక రూపొందించాలన్నారు. అదే విధముగా 2023 సంవత్సరములో ప్రతిపాదన ఉన్నదని నాటికి నేటికి మార్పులు ఉంటాయని, వాటిని క్షత్ర స్థాయిలో పరిశీలించి సంబందిత వారితో చర్చించాలన్నారు. నియోజకవర్గ శాసన సభ్యులు, ప్రజా ప్రతినిధులతో వివరము గా చర్చించాలన్నారు. సమగ్ర నివేదిక అనంతరం అవసరమైన నిదులకై ప్రభుత్వాలకు నివేదించి తగు చర్యలు తీసు కోవడం జరుగుతుందన్నారు. నెల్లూరు అర్బన్ డవలప్ మెంట్ అధారిటి చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ ఔటర్ రింగ్ రోడ్ ఏర్పాటులో పార్లమెంట్, రాజ్య సభ, శాసన సభ్యుల సహకారంతో ఏర్పాటుకు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుం దన్నారు. ఇది ఒక మంచి పరిణామమని తెలిపారు. సేకాన్ (SECON) సంస్థ మరొక సారి క్షత్రస్థాయిలో పరిశీలించి నివేక రూపొందించాలన్నారు. సేకాన్ (SECON) సంస్థ వారునియోజక వర్గ శాసన సభ్యులు, మండల రెవిన్యూ అధి కారులతో సమీక్షంచుకోవాలని సూచించారు. ఓ.ఆర్.ఆర్ నిడి వి తగ్గించే విధంగా చూడాలని అన్నారు. కోవూరు నియో జిక వర్గ శాసన సభ్యులు శ్రీమతి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ ఓ.ఆర్.ఆర్ ఏర్పాటులో సుమారు 50 శాతం మేర అనగా 41.44 కి.మీ. మేర కోవూరు నియోజక వర్గం లోని అయిదు మండలాల ద్వారా పోతున్నదన్నారు. ఇప్పటి వరకు ఓ.ఆర్. ఆర్ ఏర్పాటు పై ఎటువంటి సమచారం లేదన్నారు. మరలా క్షత్ర స్థాయిలో పరిశీలన జరిగిన తదుపరి నివేదిక ఉండా లన్నారు. ఇండ్లు, భూములు ఇచ్చిన వారికి చెల్లించే పరిహారం విషయములో సరైన విధంగా చర్యలు తీసుకోవాలి సూచిం చారు.నగర ఇంచార్జ్ మేయర్ రూప్ కుమార్ మాట్లాడుతూ భూములు ఇచ్చిన వారికి, ఇల్లు కోల్పోయిన వారికి ప్రతిపాదిత నష్ట పరిహారం విషయమై మరొక సారి సంబంధిత రెవిన్యూ శాఖ వారితో సమగ్రంగా చర్చించి నిర్ణయించాలన్నారు. తప్పని సరిగా మరొక సారి క్షత్ర స్థయిలో రీ- సర్వే నిర్వహిం చాలన్నారు. ఓ.ఆర్.ఆర్ ఏర్పాటుకు అవసరమయ్యే సుమారు 2,000 కోట్ల రూపాయల విషయములో ఒకనిర్ణయానికి రావల్నారు. ఈ కార్యక్రమ ములో నుడా వైస్ చైర్మన్ మరియు జాయింట్ కలెక్టర్ మొగిలి.వెంకటేశ్వర్లు, రెవిన్యూ డివిజినల్ అధికారి అనూషా, నేషనల్ హై వే అథరిటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ యం.కే.చౌదరి, డి.పి.ఓ వసుమతి, డి.యఫ్.ఓ, ట్రాఫిక్ సిఐలు, మరియు రాష్ట్ర నాయకులు గిరిధర్ రెడ్డి, మండల రెవిన్యూ అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సేకాన్ (రాజుజూచీ) సంస్థ ప్రతినిధి శరత్ పి.పి.టి ద్వారా ప్రాజెక్ట్ వివరాలను సమావేశానికి వివరించారు.

## మాదన్నగారిపల్లె మరియు కోనాపురం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం

ప్రతి రైతు బాధ్యతగా పంట నమోదు చేయించుకోవాలి అని తెలిపిన ఎడి ఏ రామ మోహన్ రెడ్డి

ప్రతి రైతు ఈ పంట యాప్ ను ఉపయోగించుకొని పంట నమోదులో తమ సాగు వివరాలను పరిశీలించుకోవాలి

- మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి



**జనవరి 7 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** ముద్దనూరు మండలంలోని మాదన్నగారిపల్లె మరియు కోణాపురం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమములో ఎడి ఏ రామ మోహన్ రెడ్డి పాల్గొన్నట్లు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎడి ఏ రామ మోహన్ రెడ్డి మాట్లాడుతూ రబీలో సాగు చేసిన అన్ని పంటలను తప్పనిసరిగా పంట నమోదుచేసుకోవాలి అని కోరారు. అలాగే ప్రతి రైతు ఏపీ ఎయిమ్స్ యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలని తెలిపారు. గ్రామంలో సాగు చేసిన పంటల గురించి అడిగి తెలుసుకున్నారు. తదుపరి మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ రైతులకు వ్యవసాయ శాఖ ద్వార అమలు చేసే పథకాల గురించి వివరించారు. పంట నమోదు చేయించుకోవడం బాధ్యత గా భావించాలి అన్నారు. ప్రతి పథకం లబ్ది పొందాలి అంటే పంట నమోదు ప్రామాణికం అన్నారు. రైతు సోదరులు పంట నమోదు చేయడానికి వచ్చినపుడు ఒక సందేశం వస్తుంది అన్నారు. పంట నమోదు చేసే సమయంలో ఒక సందేశం తమ మొబైల్ కు వస్తుంది అన్నారు. పంట నమోదు ధ్రువీకరణ అనంతరం కూడా ఒక సందేశం వస్తుంది అన్నారు. రైతులు ఎప్పటికప్పుడు ఈ పంట యా ప్ లో తమ పంట సాగు వివరాలు సక్రమంగా ఉన్నాయా లేదా అని పరిశీలించుకోవచ్చును అన్నారు. ఏవైనా తప్పులు ఉంటే సరిదిద్దుకోవచ్చును అన్నారు. తదుపరి గ్రామంలో సాగు చేసిన పెసర పంటను పరిశీలించి తగు సూచనలు అందించారు .కొనాపురం గ్రామంలో గ్రామ సభ నిర్వహించి రబీ లో సాగు చేసిన పంట ల వివరాలు అడిగి తెలుసుకున్నారు .పంట నమోదు చేయించుకోవాలి అని సూచించారు. తరువాత గ్రామంలో సాగు చేసిన కంది పంటను పరిశీలించి రైతులకు తగు సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ విహెచ్ ఏ ప్రశాంత్ కుమార్,ధరణి,ఆత్మ బిటియం రవి కుమార్ రెడ్డి మరియు ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# అంబరాన్నంటిన దేవమ్మ దేవి జాతర.

**200 ఏళ్ల నాటి జాతరలో వెల్లివిరిసిన జన సునామి.**

**జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే అమిలినేని,వారి మిత్రులు,పార్టీ నాయకులు.**

**దేవినేని కుటుంబం ఇచ్చిన విందుకు భారీగా తరలివచ్చిన ప్రజలు,టీడీపీ నాయకులు.**

**విందుకు తరలివచ్చిన ఉమ్మడి జిల్లా ఎంపీలు అంబికా,బీకే,జిల్లా నాయకులు.**

**కనీవిని ఎరుగని రీతిలో జాతర విందు భోజనం.**

**ఎక్కడా ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేసిన దేవినేని సోదరులు.**





**కళ్యాణదుర్గం : జనవరి 7,(ప్రజా జ్యోతి),డివిజన్ ఇంఛార్జి శివశంకర్.:** అనంతపురం జిల్లా ఉరవకొండ మండలం ర్రాట్ల గ్రామంలో దాదాపు రెండోందల ఏళ్ల తరువాత జరుగుతున్న శ్రీశ్రీశ్రీ దేవమ్మ దేవి దేవర జాతర భక్తిలో మునిగిపోయిన ర్రాట్ల గ్రామం.చరిత్ర పుటల్లో నిలిచిపోయేలా,ఆధ్యాత్మిక భక్తిభావం ఉట్టిపడేలా అనంతపురం జిల్లా ఉరవకొండ మండలం ర్రాట్ల గ్రామం పులకించిపోయింది.దాదాపు రెండు వందల ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత జరుగుతున్న శ్రీశ్రీశ్రీ దేవమ్మ దేవి దేవర జాతర మహోత్సవం అత్యంత వైభవంగా సాగింది.ఈ చారిత్రాత్మక వేడుకకు నియోజకవర్గ ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారితో పాటు ఉమ్మడి జిల్లా ఎంపీలు,భారీ సంఖ్యలో టీడీపీ మరియు కూటమి నాయకులు హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు.రాజకీయ హేమాహేమీల సమక్షంలో ఆధ్యాత్మిక వేడుక జరిగింది.ఈ జాతర మహోత్సవంలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు, వారి మిత్రులు ముత్తినేని రాజగోపాల్ గారు,దేవినేని వెంకటేష్ గారు,మహీధర్ గారు పాల్గొన్నారు.వీరితో పాటు అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మనారాయణ గారు, హిందూపురం పార్లమెంట్ సభ్యులు బీకే పార్థసారిధి గారు విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు,కూటమి నాయకులతో ర్రాట్ల గ్రామం జనసంద్రమైంది.దేవినేని సోదరుల ఆత్మీయ ఆతిథ్యం కనీవినీ ఎరుగని విందుతో నిండిపోయింది.?జాతరలో ప్రధాన ఆకర్షణగా నిలిచింది.దేవినేని కుటుంబం ఏర్పాటు చేసిన భారీ విందు కార్యక్రమం.దేవినేని సోదరులు దేవినేని నవీన్,దేవినేని ధర్మతేజ,దేవినేని అవినాష్ గారు స్వయంగా దగ్గరుండి, వచ్చిన ప్రతి ఒక్కరినీ పేరుపేరునా పలకరిస్తూ ఆత్మీయంగా భోజనాలు వడ్డించారు.అబ్బుర పరిచిన దేవినేని సోదరుల విందు భోజనం.వేలాదిగా తరలివచ్చిన ప్రజలకు,నాయకులకు ఎక్కడా చిన్న ఇబ్బంది కూడా కలగకుండా దేవినేని సోదరులు చేసిన ఏర్పాట్లు అందరినీ అబ్బుర పరిచాయి.కనువిందు చేసిన విందు భోజనం పల్లెటూరిలో ఇంత భారీ ఎత్తున,క్రమపద్ధతిలో విందు నిర్వహించడంపై వచ్చిన అతిథులు ప్రశంసల వర్షం కురిపించారు.చర్చనీయాంశంగా మారిన జాతర వైభవం.? రెండు శతాబ్దాల తర్వాత జరుగుతున్న జాతర కావడంతో భక్తుల్లో ఉత్సాహం ఉరకలెత్తింది.ఆధ్యాత్మికతతో పాటు సామాజిక ఐక్యతను చాటిచెప్పేలా దేవినేని కుటుంబం చేసిన కృషి నియోజకవర్గవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.ఒకవైపు అమ్మవారి దర్శనం,మరోవైపు ఆత్మీయ విందుతో భక్తులు పరవశించిపోయారు.హాజరైన ప్రముఖులు,?ఈ కార్యక్రమం లోమహోత్సవానికి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు,వారి మిత్రులు ముత్తినేని రాజగోపాల్ గారు, దేవినేని వెంకటేష్ గారు, మహీధర్ గారు, అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మనారాయణ గారు, హిందూపురం పార్లమెంట్ సభ్యులు బీకే పార్ధసారిది గారు, టీడీపీ జిల్లా మహిళా అధ్యక్షరాలు స్వరూప, మాజీ జిల్లా అధ్యక్షులు, కార్మిక శాఖ చైర్మన్ వెంకట శివుడు యాదవ్, మాజీ గ్రంథలయ చైర్మన్ గౌస్ మొహిద్దీన్, మాజీ జడ్పీ చైర్మన్ కుమారుడు ఉమర్ ముక్తియార్,టీడీపీ జిల్లా మహిళా అధ్యక్షరాలు స్వరూప గారు,కార్మిక శాఖ చైర్మన్ వెంకట శివుడు యాదవ్ గారు,మాజీ గ్రంథలయ చైర్మన్ గౌస్ మొహిద్దీన్ గారు,ఉమర్ ముక్తియార్ గారితో పాటు కళ్యాణదుర్గం నియోజకవర్గం నుంచి భారీగా కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## చీరాలలో కార్డెన్ అండ్ సెర్చ్: మత్తు ముఠాలపై పోలీసుల ఉక్కుపాదం



**బాపట్ల జనవరి 07 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** బాపట్ల జిల్లాలో చట్టవ్యతిరేక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయాలనే ఉద్దేశంతో జిల్లా పోలీస్ యంత్రాంగం ఉక్కుపాదం మోపుతోంది. జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు చీరాల పట్టణంలో నిర్వహించిన కార్డెన్ అండ్ సెర్చ్‌లో అక్రమ కార్యకలాపాలు వెలుగులోకి వచ్చాయి. సరైన పత్రాలు లేని వాహనాలు సీజ్ చేయడంతో పాటు, నాటు సారా తయారీకి ఉపయోగిస్తున్న బెల్లం ఊటను ధ్వంసం చేశారు.బుధవారం వేకువజాము 5 గంటల నుంచి ఉదయం 9 గంటల వరకు చీరాల 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రామ్‌నగర్ న్యూ కాలనీ, మొగిలి రంగయ్య కాలనీ, ఆదినారాయణపురం ప్రాంతాల్లో విస్తృత తనిఖీలు నిర్వహించారు. చీరాల డీఎస్పీ ఎం.డి. మోయిన్ ఆధ్వర్యంలో సుమారు 150 మంది పోలీస్ అధికారులు, సిబ్బంది ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నారు.తనిఖీల్లో భాగంగా సరైన ధ్రువపత్రాలు లేని 14 ద్విచక్ర వాహనాలు, 2 ఆటోలును సీజ్ చేశారు. భూమిలో గుంతలు తీసి దాచిన సుమారు 100 లీటర్ల బెల్లం ఊటను గుర్తించి ధ్వంసం చేశారు. నాటు సారా, మత్తు పదార్థాల వల్ల కలిగే సామాజిక నష్టాలపై పోలీసులు స్థానికులకు అవగాహన కల్పించి, వాటి నిర్మూలనకు సహకరించాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ మాట్లాడుతూ నేర కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గంజాయి, మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయాలకు ఎవరైనా పాల్పడితే ఉపేక్షంచబోమన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు.

## పలు కుటుంబాలకు మాజీ స్పీకర్ తమ్మినేని పరామర్శ





**పొందూరు ,ప్రజాజ్యోతి న్యూస్ :** పొందూరు మండలంలో పలు కుటుంబాలను మాజీ స్పీకర్ ,పార్లమెంటరీ సమన్వయ కర్త,వైసిపి రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు తమ్మినేని సీతారాం పరామర్శించారు. గోరింట గ్రామంలో కూన నర్సింగ అచ్యుతరావు ఇటీవల గుండె సంభందించిన వ్యాధి కి శాస్త్ర చికిత్స చేయించుకున్నారు. ఈ మేరకు ఆయన్ని తమ్మినేని పరామర్శించారు. అదే గ్రామంలోచౌదరి లక్షణరావు ఇటీవల గుండె సంబంధిత వ్యాధి తో, చింతాడ సరోజినమ్మ అగ్ని ప్రమాదంలో మృతి చెందారు. కింతలి గ్రామానికి చెందిన పైడి వెంకట రామారావు ఇటీవల మృతి చెందారు . ఈ విషయం తెలిసిన తమ్మినేని ఆయా కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.జి. సిగడం మండలం పెంట గ్రామంలో అలుగోలు సురేష్ కుటుంబానికి మేనల్లుడు సింహాద్రి శరత్ చంద్ర తల్లి సీతరత్నం ఇద్దరు ఓకేసారి ఇటీవల మృతి చెందగా తమ్మినేని పరామర్శించి ,మృతికి గల కారణాలను అడిగి తీసుకున్నారు. కుటుంబాలకు ధైర్యం చెప్పి తన ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు పప్పల రమేష్ ,మాజీ ఏఎంసీ చైర్మన్ బాడాన సునీల్ , మండల బూత్ కమిటీ కన్వీనర్ బాడాన వెంకట కృష్ణారావు, రాష్ట్ర వాలంటీర్ విభాగం జాయింట్ సెక్రటరీ పైడి రాణా ప్రతాప్,పెనుబర్తి సర్పంచ్ తమ్మినేని మురళీకృష్ణ , తాడివలస మాజీ సర్పంచ్ తమ్మినేని వాసు ,తుంగపేట మాజీ సర్పంచ్ బొడ్డేపల్లి ప్రసాద్ ,కొంచాడ సర్పంచ్ అనురాధ ,వైఎస్ఆర్ పార్టీ నాయకులు కూన రాజారావు, గోపాలం, ఫకీరు ,గురుగుబెల్లి లక్ష్మణరావు, తదితర వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:**సంక్రాంతి పండుగ నేపథ్యంలో పొందూరు మేజర్ పంచాయతీ ఆవరణంలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులను చేపట్టారు. ఈ మేరకు మండలం లక్ష్మంపేట వద్ద గల కల్వర్టు ను పారిశుద్ధ్య సిబ్బంది శుభ్రపరిచారు. వీటితోపాటు మండల కేంద్రంలో స్థానిక పోలీస్ స్టేషన్ రోడ్డు డాక్టర్ సునీల్ కుమార్ ఆసుపత్రి వరకు పారిశుద్ధ్య పనులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో డి.ఎం అండ్ హెచ్. ఓ,అడిషనల్ మలేరియా ఆఫీసర్ శ్రీనివాస్ ,సబ్ యూనిట్ ఆఫీసర్ సురేష్ , డిప్యూటీ ఎంపిడిఓ పొందూరు సింహాచలం,పంచాయతీ ఈ. ఓ పొన్నాడ జగదీష్ , తాడివలస వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పోస్టల్ ఖాతాదారులను చైతన్య పరచండి..

### పోస్టల్ పోస్టల్ ఇన్స్పెక్టర్ రామనాథ్



**చాగలమర్రి రూరల్ జనవరి 7(ప్రజాజ్యోతి) :** పోస్టల్ ఖాతాదారులకు పోస్టల్ ప్రయోజనాలు ఖాతాదారులకు వివరించి చైతన్య పరచాలని ఆళ్లగడ్డ తాలూకా పోస్టల్ ఇన్‌స్పెక్టర్ రామనాథ్ అన్నారు. బుధవారం చాగలమర్రిలోని బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్ లో పోస్ట్ మాస్టర్ రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో పోస్టల్ సిబ్బంది సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పోస్టల్ ఇన్‌స్పెక్టర్ రామనాథ్ మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరంలో పోస్టల్ సిబ్బంది చేయవలసిన నిర్దిష్ట ప్రణాళికను వివరించారు. 10 సంవత్సరాల ఆడపిల్లలకు సుకన్య సమృద్ధి యోజన ఖాతాను ప్రారంభించేందుకు తల్లిదండ్రులకు తెలియజేయాలన్నారు. పొదుపు చేయడం వలన ప్రయోజనాలను వివరించాలన్నారు. తపాల జీవిత బీమా అందరికీ తెలిసే విధంగా చైతన్యం చేయాలన్నారు. 19 నుండి 55 సంవత్సరాల లోపు గ్రాడ్యుయేట్లకు, ఉద్యోగులకు, వివిధ ఖాతాదారులకు తపాల జీవిత బీమా ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయక్, భాస్కరరావు, పెద్దరాజు, 10 గ్రామాల బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లు, పోస్ట్ మ్యాన్ లు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో అన్నప్రాసన..




**చాగలమర్రి, జనవరి 7(ప్రజాజ్యోతి):** ఆళ్లగడ్డ ప్రాజెక్ట్ సమగ్ర శిష్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సి బి ఈ, ఈవెంట్ కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు బుధవారం మండలంలోని చాగలమర్రి 3,7 ,17 అంగన్వాడి కేంద్రాలతో పాటు బ్రాహ్మణ పల్లె, కదిరిపురం తండా, కదిరిపురం, చక్రవర్తుల పల్లె, ఓజీ తాండ, శెట్టి వీడు, చిన్న వంగలి, తిప్పనపల్లె, అంగన్వాడి కేంద్రాలలో కూడా అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టీచర్లు మాట్లాడుతూ సంఘస్ఫూర్తిని పెంపొందించడం, సామాజిక సంబంధాలను పెంచడం కోసం కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాలలో అంగన్వాడి టీచర్లు, అంగన్వాడి సహాయ కార్యకర్తలు, చిన్నారుల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:**ఏపీ ట్రాన్స్కో టవర్స్ నిర్మాణం కొరకు ,ఇతర మరమ్మత్తులు కారణంగా పొందూరు మండలం లోలుగు సబ్ స్టేషన్ పరిధిలో నేడు గురువారం నాడు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని మండల విద్యుత్ శాఖ ఏ.ఈ సుధీర్ తెలిపారు. ఈ మేరకు సబ్ స్టేషన్ పరిధిలో భగవాన్ దాసు పేట , కేశవదాసుపురం గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందన్నారు. ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 6 గంగల వరకు విద్యుత్ సరఫరా కు అంతరాయం ఏర్పడుతుందని ఆయా గ్రామాల వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి తమకు సహకరించాలని కోరారు.

## రేగు పండ్ల కోసం వెళ్లి బావిలో పడ్డ బాలుడు



**శిరివెళ్ళ జనవరి 07 ప్రజా జ్యోతి న్యూస్:** సిరివెళ్ల మండల పరిధిలోని గోవిందపల్లె గ్రామంలో తీవ్ర విషాదం నెలకొన్నది. మంగళవారం సాయంత్రం నుండి రఘురాం అను బాలుడు కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళన చెంది బంధువుల వద్ద మిత్రుల వద్ద గ్రామంలో ఆచూకీ కోసం అన్వేషించారు. బుధవారం గ్రామ సమీపంలోని బావిలో శవమై కనిపించడంతో మృతి చెందిన కుటుంబ సభ్యులు బోరుణ విలపించారు.రేగుపండ్ల కోసం వెళ్లి కాలుజారి బావిలో పడి టి. రఘురాం వయసు 8 సంవత్సరాలు మృతిచెందినట్లు ఎస్సై పీరయ్య యాదవ్ తెలిపారు. బాలుడి తండ్రి మల్లికార్జున ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పంచరామా నిమిత్తం మృతదేహాన్ని నంద్యాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కార్యక్రమం





**చాగలమర్రి జనవరి 7 (ప్రజా జ్యోతి)** :నంద్యాల జిల్లా చాగలమర్రి టోల్‌ప్లాజా వద్ద బుధవారం 37వ జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. హెల్మెట్, రిఫ్లెక్టివ్ జాకెట్లు ధరించడం ద్వారా ప్రయాణికులు తమను తాము ఎలా రక్షించుకోవాలో అధికారులు వివరించారు. అనంతరం 50 మందికి ప్రథమ చికిత్సపై శిక్షణ ఇచ్చారు. రోడ్డు ప్రమాదాల సమయంలో రక్తస్రావం నియంత్రణ, ఎముకలు పగిలినప్పుడు తీసుకోవాల్సిన ముందు జాగ్రత్తలు, పాము కాటు కేసుల్లో తక్షణ చర్యలు, ప్రమాద గ్రస్థులకు సీపీఆర్ ఇవ్వడం వంటి అంశాలను కూడా వివరించారు. యాత్రికులు, డ్రైవర్లు ప్రాథమిక భద్రతా నియమాలు పాటిస్తే ప్రాణనష్టం గణనీయంగా తగ్గుతుందని నిర్వాహకులు సూచించారు. ఈ కార్యక్రమంలోటోల్‌ప్లాజా సిబ్బంది ఈ భద్రతా శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు

## మీ భూమి మీ హక్కు పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ : తాసిల్దార్ విజయశ్రీ



**శిరివెళ్ళ జనవరి 07 ప్రజా జ్యోతి న్యూస్ :** మీ భూమి– మీ హక్కు రాజముద్రతో కూడిన పట్టాదారు పాసు పుస్తకములు పంపిణీ కార్యక్రమంలో భాగంగా బుధవారం నాడు సి రివెళ్ల మండల పరిధిలోని గంగవరం గ్రామంలో పాసుపుస్తకముల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి తహశీల్దార్ విజయశ్రీ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం మీ భూమి మీ హక్కు రాజముద్ర తో కూడిన పట్టాదారు పాసు పుస్తకా లను పంపిణీ చేస్తున్నామనీ తెలిపారు. అనంతరం రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నీటి సంఘం చైర్మన్ గ్రామ మాజీ సర్పంచ్ చెన్నా రెడ్డి గారి జనార్దన్ రెడ్డి, తెలుగు గంగ జిల్లా చైర్మన్ చెన్నారెడ్డి గారి సంజీవ్ కుమార్ రెడ్డి, ఎంపీటీసీ శివ లచ్చుమ్మ మరియు అశోక్ రెడ్డి గ్రామ వీఆర్వో, పంచాయతీ సెక్రటరీ చంద్రశేఖర్ రెడ్డి మరియు గ్రామ పెద్దలు,గ్రామ రైతులు తదితరులు హాజరయ్యారు.

## ములకలపెంట పెద్దమ్మ అవ్వను దర్శించుకున్న వైకాపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాదిలింగేశ్వర బాబు ( చిన్న బాబు)



**గుంతకల్లు జనవరి 7 (ప్రజా జ్యోతి):** మండలంలోని ములకలపెంట గ్రామం నందు పెద్దమ్మ అవ్వ ఊరి దేవరకు ములకలపెంట గ్రామ ప్రజలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు శ్రేయోభిలాషులు అభిమానుల అవ్వహనం మేరకు పెద్దమ్మ అవ్వ దేవర కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్మన్ రామలింగప్ప, మాజీ ఎమ్మెల్యే గాది లింగప్ప కుమారుడు,వైస్సార్సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్. గాదిలింగేశ్వర బాబు ( చిన్న బాబు), ఏ డి సి సి మాజీ చైర్మన్ పామిడి వీర,వైస్సార్సీపీ సీనియర్ నాయకులు చాముండి, వైస్సార్సీపీ వింగ్ మున్సిపల్ జిల్లా అధ్యక్షులు సుంకప్ప, మండల సీనియర్ నాయకులు మోహన్,వార్డ్ కౌన్సిలర్లు,పట్టణ వైఎస్ఆర్సిపి నాయకులు,సర్పంచులు, ఎంపీటీసీ లు, జడ్పిటిసి లు, వైస్సార్సీపీ ముఖ్య నాయకు లు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విష ద్రావం నీరు తాగి 11 గొర్రెలు మృతి.

### నష్టం వాటిల్లడంతో కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న రైతు.

### ఇద్దరు రైతుల గొర్రెలు మృత్యువాత.



**కంబదూరు జనవరి :7( ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్, :** కంబదూరు మం డలంలోని రాళ్ల అనంతపురం గ్రామానికి చెందిన రైతు బోయ పెద్దన్న ,రామాం జి,బోయ తిప్పన్నకి వీరి ఇద్దరికీ చెందిన పదకొండు గొర్రెలు మృత్యువు వాత పడ్డా యి.వివరాల్లోకి వెళ్తే బుధవారం రోజున పెద్దన్న గారి రామంజి,బోయ తిప్పన్న ఈ ఇద్దరు రైతులు గొర్రెలు కాస్తూ మధ్యాహ్న సమ యాన వాటికి నీరు తాపడంతో,ముందుగానే నీటిలో విషం కలిసిన నీరు గొర్రెలు త్రాగడంతో ఒకే సారి సుమారు పదకొండు,పన్నెండు గొర్రెలు ఒక్కసారిగా మృత్యువాత కు గురయ్యాయి.వీరిలో రామంజి అనే రైతువి తొమ్మిది గొర్రెలు, తిప్పన్న అనే రైతుకి చెందిన గొర్రెలు 2 కావున వారు ఆవేదనను వ్యక్తం చేస్తూ,ఈ విషయమై సంబంధింత అధికారులు స్పందించి,ప్రభుత్వానికి నివేదికను అందించి నష్టపరిహారంగా సేవలు అందేలా తగు చర్యలు తీసుకోవాలని బాధిత గొర్రెల కాపర్లు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.మరియు మాపై దయఉంచి ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుకుంటున్నారు.ఎమ్మెల్యే అమిలి నేని సురేంద్ర బాబు రైతులను ఆదుకోవాలని ఈ కష్టాల్లో వారికి అండగా ఉండాలని స్థానికులు కోరుతున్నారు.

## ట్రాఫిక్ ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన సుధాకర్ రెడ్డి



**రాయచోటి జనవరి 07 ప్రజా జ్యోతి :** రాయచోటి పట్టణ ట్రాఫిక్ ఎస్సైగా సుధాకర్ రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయచోటి పట్టణంలో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యలను దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక చర్య లు చేపడుతున్నట్లు తెలిపారు.ముఖ్యంగా తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాహనదారులు వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా వాహన రికార్డులు కలిగి ఉండాలని సూచించారు. అలాగే వాహనాలను ఎక్కడపడితే అక్కడ పార్కింగ్ చేసి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించవద్దని వాహనదారులకు విజ్ఞప్తి చేశారు.ట్రాఫిక్ నియంత్రణకు ప్రజల సహకారం అవసరమని ఆయన పేర్కొన్నారు.

# బెస్తరపల్లిలో గ్రామంలో జీకే జన జాతర.

### సామాన్య బీసీ నేత,అసామాన్య సంకల్పం.

### బడుగు బలహీన వర్గాల నేత కృష్ణ మూర్తి విందు,ప్రజలకు కనివిందు.

### పల్లె ముఖ చిత్రాన్ని మార్చేసేలా జీకే విందు ఏర్పాట్లు.

### విందుకు భారీగా తరలి వచ్చిన ప్రజలు,వైసీపీ శ్రేణులు.

### మారుమూల పల్లెలో నగర స్థాయి సోయగం.

### పల్లె సీమలో హైటెక్ తరహా ఏర్పాట్ల పై ఫిదా అయినా జనం.

**కళ్యాణదుర్గం ప్రతినిధి మంజునాథ్ : జనవరి 7,(ప్రజా జ్యోతి).** కుందుర్పి మండలం బెస్తరపల్లి గ్రామంలో శ్రీ సవారమ్మ జాతర సందర్భంగా బడుగు బలహీన వర్గాల నేత జీకే కృష్ణ మూర్తి ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో జన జాతర కనువిందు చేసింది.జీకే కృష్ణమూర్తి గారు ప్రజలు,వైసీపీ శ్రేణుల కోసం ఏర్పాటు చేసిన విందు ప్రజలకు కనువిందుగా కన్పించింది .ఉదయం 8.30 నుండి ప్రారంభమైన విందు కార్యక్రమం సాయంత్రం వరకు కొనసాగింది.విందు ప్రాంగణం మొత్తం జనంతో నిండిపో యింది.గతంలో ఎన్నడూ లేని విధంగా పల్లె ప్రాంతాల్లో నగర సొయాగం ఉట్టిపడేలా విందు ఏర్పాట్ల పై వచ్చిన ప్రజలు, వైసీపీ శ్రేణులు ఫిదా అయ్యా రు.ఒక సామాన్య కుటుం బంలో పుట్టిన జీకే కృష్ణ మూర్తి గారు అసమాన్య సంకల్పం చేశారు.కళ్యాణదుర్గం నియోజ కవర్గం చరిత్రలోనే ఒక మైల ురాయిగా నిలిచేలా పల్లె సీమలో ఈ విందు ఇవ్వడం నియోజకవర్గం వ్యాప్తంగా చర్చనీయంశంగా మారిం ది.ఒక బీసీ నేత ఈ స్థాయిలో విందు ఇవ్వడంపై ఎక్కడ చూసినా ఇదే చర్చ కొనసాగి ంది.కళ్యాణదుర్గం నియోజకవర్గం వ్యాప్తంగా ప్రజలు,వైసీపీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి రావడంతో,రాజకియంగా ప్రజల్లో ఒక అంశగా చర్చకు దారితీసింది.



# వైస్సార్సీపీ లో చేరిన టీడీపీ మైనారిటీ నాయకులు

### పార్టీ కండువా చేసి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి



**గుంతకల్లు జనవరి 7 (ప్రజా జ్యోతి):** బుధవారం మాజీ ఎమ్మెల్యే వై వెంకటరామిరెడ్డి క్యాంప్ కార్యాలయంలో గుంతకల్లు నియోజకవర్గం సమన్వయకర్త,మాజీ ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి సమక్షంలో వైస్సార్సీపీ పట్టణ కార్యదర్శి ఖరీం ఖాన్ ఆధ్వర్యంలో టీడీపీ నుండి 20 కుటుంబాలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరటం జరిగింది.ఈ సందర్భం గా టీడీపీ నుండి వైస్సార్సీపీ లో చేరిన నాయకులకు వెంకటరామిరెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానిం చారు. వైకాపాలో చేరిన నాయకులు మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం అధికారంలో కి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న ముస్లిం మైనారిటీ లకు ఎన్నికలలో ఇచ్చిన హామీ లను తుంగలో తోకి ముస్లిం మైనారిటీలను మోసం చేశారని. వైయస్.జగన్మోహన్ రెడ్డి 2019 నుండి 2024 వరకు ముస్లిం మైనార్టీలకు పెద్దపీట వేసి రాష్ట్రంలో అనేక సంక్షమ పథకాలు అందించడం జరిగిందని,చంద్రబాబు నాయుడు ఎన్నికల అప్పుడు ప్రజలకు అనేక హామీలు ఇచ్చి రెండు సంవత్సరాలు అవుతు న్న రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం లేదని, పథకాలు ఇవ్వడం లేదని అయినప్పటికీ రెండు లక్షల 70 వేల కోట్ల రూపాయలు అప్పు చేశాడని తెలిపారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోనే ముస్లిం మైనార్టీలకు గుర్తింపు లభిస్తుందని, గుంతకల్లు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు వై.వెంకట్రామిరెడ్డి ఎమ్మెల్యే అయినప్పుడు గుంతకల్లు పట్టణంలో గుంతకల్లు నియోజకవర్గం లో ముస్లిం మైనార్టీల కోసం కబరస్థాన్ కోసం రెండు ఎకరాలు భూమి ని కేటాయించిన ఘనత వై.వెంకటరామి రెడ్డి కి దక్కుతుందని,కబరస్థాన్ మరమ్మతులు చేయించి నిధులు కేటాయించారని, అదేవిధంగా గుంతకల్లు నియోజవర్గంలో ఎవరు చేయలేనంత అభివృద్ధి చేసి చూపించారని వారు చేసినటు వంటి అభివృద్ధి పనులకు ఆకర్షితులమై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరామని మాకు ఈరోజు చాలా సంతో షంగా ఉందని తెలిపారు. రాబోవు రోజుల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి చేసుకుంటామని గుంతకల్లు నియోజకవర్గం సమన్వయకర్త మాజీ శాసనసభ్యులు వై. వెంకట్రామిరెడ్డి ని మరల ఎమ్మెల్యేగా గెలుపొందే దానికోసం అహర్నిశలు కృషి చేస్తామని చెప్పారు.పార్టీలో చేరిన వారు హెచ్ ఆర్ ఐ ఎఫ్ ఉస్మాన్,మొహమ్మద్ హుసేన్, సలీమ్, మోదీన్, షబ్బీర్, అబ్దుల్, మోల అలీ, నూర్, లతీఫ్, మొహమ్మద్ అలీ, మొహబూబ్ బాషా, మొహ మ్మొద్ తదితరులు చేరారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ పట్టణ అధ్యక్షులు ఎం డి ఆర్.ఖాలీల్, మైనారిటీ విభాగం నియోజకవర్గం అధ్యక్షులు చంద్ బాషా, పట్టణ అధ్యక్షులు ఎం ఎం. రెహమాన్,యువజన విభాగం నియోజకవర్గం అధ్యక్షులు అబ్దుల్ బాసిత్,పార్టీ సీనియర్ నాయకులు నూర్ నిజామి, ఆర్డిజి బాషా, డ్యామ్ వలి, షాబుదిన్,జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

# పోడు భూమి సాగుదారులకు హక్కు పత్రాలు ఇవ్వాలి

### సాగుదారుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

### ఆదివాసి గిరిజన సంఘం డిమాండ్

### చింతూరులో ఐటిడిఏ పిఓకి వినతి పత్రం అందజేత




**చింతూరు,జనవరి 07 (ప్రజాజ్యోతి):** చింతూరు డివిజన్ లోని ఎటపాక మండలం లక్ష్మపురం పంచాయతీ పరిధిలో ఆదివాసి గిరిజనులు సాగు చేస్తున్న పోడు భూములపై తలెత్తిన సమస్యలను వెంటనే పరిష్కరించి సాగుదారులకు హక్కు పత్రాలు (పట్టాలు) మంజూరు చేయాలని కోరుతూ ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో చింతూరు ఐటిడిఏ కార్యాలయం ఎదుట బుధవారం ఆందోళన నిర్వహించారు.దీనిలో భాగంగా సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఐటిడిఏ ఏవో అందజేశారు.బుధవారం నిర్వహించిన ఈ ఆందోళనలో ఎట పాక మండలం లక్ష్మపురం పంచాయతీ పరిధిలోని పట్టుచీర కన్నాపురం, బురుగువై, లక్ష్మపురం గ్రామాలకు చెందిన గిరిజన రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గామాలలో పోడు భూముల సర్వే చేపట్టిన సమయంలో తెలంగాణ రాష్ట్ర భద్రాచలం అటవీ డివిజన్ అధికారులు ఈ భూభాగం మొత్తం తెలంగాణ రాష్ట్ర కొత్తపల్లి రేంజ్ పరిధిలోకి వస్తుందని పేర్కొంటూ సర్వేలను నిలిపివేయాలని అడ్డుకున్నారని వారు తెలిపారు.రాష్ట్ర విభజన సమయంలో అటవీ ప్రాంతాలను స్పష్టమైన గ్రామ సరిహద్దులు నిర్ణయించకుండా అవ్యవస్థితంగా విభజించడంతోనే ఈ సమస్యలు ఉత్పన్నమ య్యాయని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీస్కుళ్లి తక్షణమే పరిష్కరిం చాలని,పోడు భూములపై ఆధారపడి జీవనం సాగిస్తున్న సాగు దారులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.ఆదివాసి గిరిజన సంఘం జిల్లా నాయకులు సీసం సురేష్ మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పోడు సాగుద ారుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ అటవీ హక్కుల చట్టాన్ని నీరుగార్చుతున్నాయని విమర్శించారు.అనేక సంవత్సరాలుగా సాగు చేస్తూ హక్కు పత్రాల కోసం దరఖాస్తులు చేసుకున్న ఆదివాసి రైతులకు ఇప్పటికీ న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర విభజన సమయంలో ఆంధ్రప్రదేశ్ పరిధిలోని గ్రామాల భూములు తెలంగాణ రాష్ట్రానికి ఎలా కేటాయించబడ్డాయో సమీక్ష చేసి, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని, స్థానిక ఆదివాసి రైతాంగానికి తక్షణమే న్యాయం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సవలం రాము, తుర్రం వెంకట్రావు, తెల్లం ధర్మయ్య, సవలం రమేష్, మడక ముత్తయ్య, ఇరప చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా నాయకుడికి అపూర్వ స్వాగతం.

## మాజీ ఎంపీ రంగయ్యకు బ్రహ్మరథం పట్టిన బెస్తరపల్లి గ్రామస్థులు,వైసీపీ శ్రేణులు

### బెస్తరపల్లి గ్రామంలో సవారమ్మ ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు.

**కళ్యాణదుర్గం : జనవరి 7,(ప్రజా జ్యోతి),డివిజన్ ఇంఛార్జి శివశంకర్.:** కుందిర్పి మండల పరిధిలోని బెస్తరపల్లి గ్రామంలో మాజీ ఎంపీ,కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య గారి పర్యటన సాగింది.గ్రామంలో జరిగిన సవారమ్మా జాతర కార్యక్రమంలో పాల్గొనడానికి విచ్చేసిన ఆయనకు గ్రామస్తులు,పార్టీ శ్రేణులు అపూర్వ రీతిలో బ్రహ్మరథం పట్టారు.జన సందోహం మధ్య గ్రామంలోకి అడుగుపెట్టిన తలారి రంగయ్య గారు,ముందుగా సవారమ్మ దేవాలయంలో బుధవారం రోజున సవారమ్మా అమ్మవారికి పలురకాల పుష్పాలు,వేపాకు,నిమ్మకాయల హారంతో అలంకరణ చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహి ంచారు.వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ, అసెంబ్లీ నియోజకవర్గం,సమన్వయాకర్త,తలారి రంగయ్య గారి వెంట,అధిక సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు,తరలివచ్చి అమ్మవారికి భక్తి శ్రద్ధలతో పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.మాజీ ఎంపీతలారి రంగయ్యకు గ్రామ ప్రజలు, పార్టీ నాయుకులు కార్యకర్తలు, బ్రహ్మరథం పట్టి,బెస్తరపల్లి గ్రామం పుర వీదుల గుండా



నాయకులు కార్యకర్తల, ఆహ్వానం మేరకు,వారి తేనేటి విందుకు,హాజరైనారు.తరువాత వైసీపీ పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం నింపేలా అనంతరం,పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనను భుజాలపై మోసుకుంటూ,డప్పు చప్పుళ్లు,బాణసంచా కాల్చుతూ గ్రామం ప్రధాన వీధులలో ఘనంగా ఊరేగించారు.ఈ ఘన స్వాగతం తలారి రంగయ్య గారి ప్రజాదరణకు నిదర్శనంగా నిలిచింది.పార్టీ శ్రేణులలో కొత్త ఉత్సాహాన్ని,పార్టీ పై నమ్మకాన్ని ఆత్మవిశ్వాసాన్ని నింపింది.ప్రజల ఆప్యాయతలను పొందుతూ తలారి రంగయ్య ముందుకు సాగారు.ఈ ఘన స్వాగతం తలారి రంగయ్య గారి ప్రజాదరణకు నిదర్శనంగా నిలిచింది.పార్టీ శ్రేణులలో ఈ సంఘటన కొత్త ఉత్సాహాన్ని,ఆత్మవిశ్వాసాన్ని నింపింది.ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యదర్శి,మరియు గుంతకల్లు అనంతపురం,అర్బన్,(అబ్జార్వర్)పరిశీలకుడు,బోయ.తిప్పేస్వామి,మండల కన్వీనర్,హనుమంతరాయుడు,మాజీ మార్కెట్ యార్డ్,చేర్మెన్,మరియు,కంబదూర్,(అబ్జార్వర) దొడగట్ట నారాయణ,ఎంపీపీ కమల నాగరాజు,వైస్ ఎంపీపీ,బీమ్ రెడ్డి,శ్రీ లక్ష్మ,అజయ్ బాబు,మాజీ సింగల్ విండో అధ్యక్షులు, మరియు,సెట్టూరు మండలం(అబ్జార్వర్ )పరిశీలకుడు,వన్నూర్ రెడ్డి, స్థానిక సర్పంచ్,హనుమంతరాయుడు,ఎంపీటీసీ సభ్యులు ,ఓనాథ్,తాలూకా,మేధావి విభాగం అధ్యక్షులు, బాబు,గ్రామ కన్వీనర్,లెలిన్ బాబు,వివిధ మండలల మండల కన్వీనర్లు,వివిధ గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీ సభ్యులు,రాష్ట్ర,జిల్లా,తాలూకా,మండల స్థాయి వివిధ అనుబంధ సంఘాల నాయుకులు,మాజీ ప్రజాప్రతినిధులు,పార్టీ సీనియర్ నాయుకులు,కార్యకర్తలు, అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

## బాపట్లలో వైసీపీ బలోపేతానికి కీలక భేటీ



**బాపట్ల జనవరి 07 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి):** బాపట్ల జిల్లా వైసీపీ కేంద్ర కార్యాలయంలో జిల్లా పార్టీ ఆధ్వర్యంలో బుధవారం విస్తృత స్థాయి పార్టీ సమావేశం ఘనంగా జరిగింది. పార్టీ బలోపేతమే లక్ష్యంగా నిర్వహించిన ఈ సమావేశానికి జిల్లా వైసీపీ అధ్యక్షుడు, మాజీ మంత్రి మెరుగు నాగార్జున అధ్యక్షత వహించారు.పార్టీ నూతనంగా నియమితులైన జిల్లా టాస్క్‌ఫోర్స్ అబ్జర్వర్ బత్తుల బ్రహ్మారెడ్డి, సెంట్రల్ పార్టీ పొలిటికల్ కోఆర్డినేటర్ కందుల రవీందర్‌రెడ్డి ముఖ్య వక్తలుగా పాల్గొని పార్టీ భవిష్యత్ కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. డిప్యూటీ స్పీకర్, పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సభ్యులు కోన రఘుపతి సమావేశాన్ని సమన్వయం చేశారు.ఈ సందర్భంగా చీరాల వైసీపీ ఇన్‌చార్జ్ కరణం వెంకటేష్, వేమూరు ఇన్‌చార్జ్ వరికూటీ అశోక్‌బాబు, రేపల్లె ఇన్‌చార్జ్ ఈ ఊరి గణేష్‌బాబు, పర్చూరు ఇన్‌చార్జ్ గాదే మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు టీజెర్ సుధాకరబాబు, రాష్ట్ర పార్టీ కార్యదర్శి చేజర్ల నారాయణరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు కోకి రాఘవరెడ్డి సహా పలువురు ముఖ్య నాయకులు హాజరయ్యారు.సమావేశంలో పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయడం, ప్రభుత్వ పాలనా వైఫల్యాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లడం, రానున్న రోజుల్లో చేపట్టాల్సిన ఉద్యమాలు, కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించారు. అన్ని నియోజకవర్గాల్లో పార్టీ నిర్మాణాన్ని మరింత పటిష్టం చేయాల్సిన అవసరంపై నాయకులు ఏకాభిప్రాయానికి వచ్చారు.వేమూరు నియోజకవర్గంలో పార్టీ నిర్మాణాన్ని ఎలా బలంగా ముందుకు తీసుకెళ్లామన్న అంశాలను వరికూటీ అశోక్‌బాబు వివరించారు. జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు హాజరై సమావేశాన్ని విజయవంతం చేశారు.

# గాడు అప్పలనాయుడు కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి నారా లోకేష్

### - పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా

**భీమునిపట్నం, ప్రజాజ్యోతి న్యూస్:**ఇటీవల అనారోగ్యం తో మృతి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు , ఆంధ్రప్రదేశ్ నాగవంశ సంక్షమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గాడు అప్పలనాయుడు కుటుంబాన్ని ఐటీ , విద్యా శాఖల మంత్రి నారా లోకేష్ బుధవారం నాడు పరామర్శించారు. గాడు అప్పలనాయుడు మరణ వార్త తెలియడంతో విశాఖపట్నం జిల్లా భీమునిపట్నం లోని వారి నివాసానికి మంత్రి వెళ్ళి అప్పలనాయుడు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ముందుగా అతని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గాడు అప్పలనాయుడు సతీమణి , జీవీఎంసీ రెండవ కార్పొరేటర్,డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అయినటువంటి గాడు చిన్న కుమారి లక్ష్మ తో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి



తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఒక మంచి సీనియర్ నాయకుడిని కోల్పోయిందన్నారు. అప్పలనాయుడు తెలుగుదేశం పార్టీ బలోపేతానికి విశేషంగా కృషి చేశారని గుర్తు చేశారు. భవిష్యత్ లో కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని భరోసా కల్పించారు .పరామర్శించిన వారిలో భీమిలి ఎమ్మెల్యే ఘంటా శ్రీనివాస రావు , రాజాం ఎమ్మెల్యే కొండ్రు మురళీ ,మాజీ జెడ్పీ చైర్మన్ చౌదరి బాబ్జీ ,విశాఖ. సౌత్ జోన్ ఎమ్మెల్యే వంశీ కృష్ణ ,విశాఖ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు , మాజీ మంత్రి అవంతి శ్రీనివాస్ రావు , పెందుర్తి ఎమ్మెల్యే బండారి సత్యన్నారాయణ మూర్తి , ఆంధ్రప్రదేశ్ నాగవంశ సంక్షమ సంఘం కార్యదర్శి ముగ్గ రామారావు ,తూర్పు కాపు మాజీ చైర్మెన్ ,టిడిపి నాయకులు కొల్ల అప్పలనాయుడు ,కోపరేటివ్ బ్యాంకు చైర్మెన్ చెలికాన మహేష్ బాబు ,శ్రీకాకుళం జిల్లా టి. ఎన్.టి.యు.సి జిల్లా అధ్యక్షులు గాడు నారాయణ రావు, కూటమి నాయకులు , కార్యకర్తలు ఉన్నారు.

## రబి పంటలు...పంట నమోదు చేసుకోండి

### మాచన పల్లె గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో - ఏవో అమర్నాథ్ రెడ్డి



**దువ్వూరు, జనవరి 07 ( ప్రజా జ్యోతి )** దువ్వూరు మండల పరిధిలోని మాచనపల్లె గ్రామంలో బుధవారం మండల వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి పొలం పోలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతులు రబీ పంట కాలంలో సాగుచేసిన మినుము,జొన్న,మొక్కజొన్న,సెనగ, నువ్వు,వేరు శనగ మరియు ఇతర పంటలు మీ గ్రామంలో ఉన్న రైతు సేవా కేంద్ర పరిధిలోని వ్యవసాయ సహాయకులకు పొలం సంబంధించిన వన్ బి,ఆధార్ కార్డు,ఫోన్ నెంబరు ఇచ్చి ఏ పంటలు సాగు చేసారో తెలియజేసి పంట నమోదు చేసుకోవాల్సిందిగా తెలియజేశారు.అలాగే శనగ పంటను పరిశీలించి పూత దశలో ఉన్న శనగ పంటకు 13: 0:45 పోషకాన్ని ఎకరాకు కేజీ మోతాదు, పిచికారి చేయాలని తెలియజేశారు ఖరీఫ్లో సాగు చేసిన వరి పంటను ప్రభుత్వ మద్దతుతో కొనుగోలు చేస్తుందని,క్వింటా 2,389 రూపాయలతో సేకరిస్తున్నారని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు రబిలో సాగుచేసిన వేరుశనగ పంటకు సబ్సిడీ పైన జిప్సం అందజేస్తున్నామని.50 కేజీల బస్తా 180 రూపాయలని 35 నుంచి 50 రోజుల పంటకు ఎకరాకు 200 కేజీలు వెయ్యాలని తద్వారా వేరుశనగ కాయలో నూనె శాతం మరియు నాణ్యత పెరుగుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది గ్రామ వ్యవసాయ సహాయకురాలు ఫరీదా మరియు రైతులు పాల్గొన్నారు.'

# 30 ఏళ్ల క్రితం... వణికించిన బ్లోఅవుట్

### 8 జనవరి 1995..సాయంత్రం 6:50కి ఎగసిపడిన మంటలు

**కాకినాడ :** కోనసీమ అంటే ప్రకృతి అందాలు..పండుగలు..రకరకాల వంటకాలు మాత్రమే అనుకునే రోజుల్లో జరిగిన అగ్ని ప్రమాదం దేశాన్నే వణికించింది. ాఔఉఅ గ్యాస్ లీక్ వల్ల ఏర్పడిన పాశర్లపూడి బ్లో ఔట్ కోనసీమ పేరును దేశ వ్యాప్తంగా గుర్తుండిపోయేలా చేసింది. మరో భోపాల్ దుర్ఘటనలా మారుతుందా అనే విశ్లేషణలు, భయాలు వెలువడేలా చేసిన పాశర్లపూడి బ్లో ఔట్ ఘటన కు 30 ఏళ్ళు పూర్తయ్యాయి. ప్రస్తుతం కోనసీమ జిల్లాలో మలికిపురం మండలంలోని ఇరుసమండ గ్రామం వద్ద జరిగిన ాఔఉఅ గ్యాస్ లీక్ గురించి అందరూ భయపడుతున్నారు. కానీ దీన్ని మించిన అత్యంత ప్రమాదం 30 ఏళ్ల క్రితమే జరిగింది. అమలాపురానికి 12 కిలోమీటర్ల దూరంలో ఉన్న పాశర్లపూడి అనే గ్రామంలో ాఔఉఅ గ్యాస్ డ్రిల్లింగ్ పనులు జరుపుతున్నప్పుడు ఒక్కసారిగా లీకేజ్ ఏర్పడి భారీ అగ్ని ప్రమాదం జరిగింది. అందరూ సంక్రాంతి పండుగకు రెడీ అవుతున్న సమయంలో 8 జనవరి 1995 సాయంత్రం 6:50కి ఒక్కసారిగా మంటలు ఎగసిపడ్డాయి. 19వ నెంబర్ బావి వద్ద జరిగిన బ్లో ఔట్‌తో మొదలైన అగ్ని జ్వాలలు ఏకంగా 65రోజులపాటు కొనసాగి మార్చి 15 నాటికి అదుపులోకి వచ్చాయి. అన్ని రోజులపాటు అగ్ని జ్వాలలు అలా ఎగసిపడుతుండడంతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాత్రమే కాకుండా దేశం అంతా భయపడింది. ప్రభుత్వం వెంటనే అలెర్ట్ అయి చుట్టుపక్కల ఉన్న 7 గ్రామాల ప్రజలను ఖాళీ చేయించింది. ఏదో రెండు మూడు రోజుల్లో మళ్ళీ సొంత ఊరికి వచ్చేస్తామనుకున్న ప్రజలు ఏకంగా రెండు నెలల పాటు తమ ఊళ్లకు దూరంగా ఉండిపోవాల్సి వచ్చింది. అదృష్టవశాత్తు ఆ ప్రమాదంలో ప్రాణ నష్టం జరగలేదు కానీ ప్రమాదం సంభవించిన రిగ్ నెంబర్ 19 మొత్తం నాశనం అయిపోయింది. ఆ రోజుల్లోనే దాని విలువ 9.2 కోట్లు. అది కాకుండా చుట్టుప్రక్కల ఉన్న సామాగ్రి మొత్తం కాలిపోయింది. వాటి విలువ మరో 7కోట్లు.ఎంత ట్రై చేసినా మంటలు అదుపులోకి రాకపోవడంతో అమెరికాలోని హ్యూస్టన్‌కు చెందిన నీల్ ఆడమ్స్ ఫైర్ ఫైటర్స్ సంస్థ ఇంజనీర్లను రప్పించారు. కానీ వారు చేసిన మొదటి ప్రయత్నాలు ఫలించలేదు. తరువాత మంటలను అదుపు చేయడానికి వారు మరో పథకం వేసినా అది మరింత ప్రమాదమంటూ దానికి ాఔఉఅ అనుమతి ఇవ్వలేదు. చివరకు ఇంటర్‌నేషనల్ వెల్ కంట్రోల్ సంస్థ ఇంజనీర్లు రంగంలోకి దిగి 15 మార్చ్ 1995న మంటలను అదుపులోనికి తీసుకుని రాగలిగారు. ఇది ప్రపంచంలోనే రెండో అతిపెద్ద బ్లో ఔట్‌గా చరిత్రకెక్కింది. ఏకంగా 200మీటర్ల ఎత్తుకు మంటలు ఎగసిపడ్డాయి.అప్పట్లో బ్లో ఔట్ కారణంగా ఎగడిపడుతున్న మంటలు చాలా కిలోమీటర్ల దూరానికి కనపడేవి. వాటిని చూడడానికి ఎక్కడెక్కడి నుంచో ప్రజలు కోనసీమ వచ్చేవారు. ప్రస్తుతం అంతా ఒకే అన్నట్టు కనపడుతున్నా 30 ఏళ్ల తర్వాత కూడా బ్లో ఔట్ అన్న మాట వినగానే భయంతో ఉలిక్కిపడుతుంటారు పాశర్లపూడి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు. తాజాగా మలికిపురం బ్లో ఔట్ ప్రమాదంతో ఆనాటి భయంకర పరిస్థితుల గురించి మరోసారి గుర్తు చేసుకుంటున్నారు అప్పటి తరం వారు.

## బెస్తర్లపల్లి సవరమ్మ జాతరలో పాల్గొన్న సమన్వయకర్త తలారి రంగయ్య..



**కొందుర్పి రిపోర్టర్ హేమంత్ జనవరి 8(ప్రజా జ్యోతి) :** కుందుర్పి మండలం బేస్తరాపల్లి గ్రామంలో సవరమ్మ జాతరలో కళ్యాణదుర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తలారి రంగయ్య భారీ జన సందోహం నడుమన స్వాగతం పలికిన వైయస్సార్ కాంగ్రెస్ లిపార్టీ నాయకులు " వైయస్సార్ పార్టీ ముద్దుబిడ్డ జీకే కృష్ణమూర్తి" కార్యకర్తలు ఊరి ప్రజలు చూస్తున్న లిగ్రామస్తులులిఅంబరాన్ని తాకేలా కొనసాగిన సంబరాలు 100 సంవత్సరాల తర్వాత జరిగిన సవరమాదేవి సంబరాలు కనీ విని ఎరుగని రీతిలో కొనసాగిన "సవారమ్మ దేవి" సంబరాలు

## మాదిగ దళ పోరాట సమితి (యండి పిఎస్) ఆధ్వర్యంలో మాదిగల భూ సమస్య పరిష్కారం..

### యండి పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు పెద్దపల్లి శేఖర్ గారి ఆదేశాల మేరకు మాదిగల భూ సమస్యను మండల ఎస్సై గారికి దృష్టికి తీసుకువెళ్లిన మాదిగ దళ పోరాట సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి సి.వి రమణ..



భూ సమస్యపై ఇరువర్గాలతో చర్చించి సమస్యను పరిష్కరించిన మండల ఎస్సై రవికుమార్

యండి పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఒ వ్యవస్థాపకులు పెద్దపల్లి శేఖర్ అన్న గారి ఆదేశాల మేరకు సంబేపల్లి మండలం దిగురాజువారి పల్లి దళిత వాడలో కొమ్మలపూరి వెంకటేష్ మరియు కుమ్మలపూరి నరసింహులుకు సంబంధించిన గత కొంతకాలంగా ఉన్న భూమి యొక్క దారి సమస్యను యండి పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిదీ సివి రమణ సంబేపల్లి మండల ఎస్సై రవికుమార్ గారి దృష్టికి తీస్కుళ్లగా వెనువెంటనే స్పందించిన ఆయన ఫీల్డ్ పైకి వెళ్లి వారి ఇరువురికి ఉన్నటువంటి భూమి యొక్క దారి సమస్యను ఇద్దరినీ ఒప్పించి సమస్యను పరిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో యండి పిఎస్ అన్నమయ్య జిల్లా కార్యదర్శి రామరాజు, విజయ్ కుమార్ మరియు యండి పిఎస్ నాయకులు పాల్గొనడం జరిగింది.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Villae, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI Registration No. APTEL/26/A0119,